నవతెలంగాణ
జాతీయ
వైద్యుల దినోత్సవం
డాక్టర్స్ డే
20
ప్రత్యేక అనుబంధం | సోమవారం | 01 జూలై | 2024 | రంగారెడ్డి - వికారాబాద్



మానవత దృక్పథంతో వైద్యం



- మెరుగైన వైద్య సేవలు అందిస్తాం
- సీజన్ వ్యాధుల నివారణలో ప్రత్యేక చర్యలు
- వైద్యులందరికీ డాక్టర్స్ డే శుభకాంక్షలు
- రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర్‌రావు

వైద్య వృత్తి సేవా దృక్పథంతో కూడినది. ఒక రోగి ప్రాణాన్ని కాపాడితే.. ఓ ప్రాణానికి జీవం పోశామన్న సంతృప్తిని కల్పిస్తుంది. వైద్య వృత్తి. వైద్య రంగంలో వ్యాపారులు చేరి ప్రస్తుతం కమర్షియల్‌గా మారుస్తున్నారు. డాక్టర్స్‌లో చైతన్యం రావాలి. మానవాత దృక్పథంతో వైద్యం చేయాలని రంగారెడ్డి జిల్లా వైద్యాధికారిని డాక్టర్ వెంకటేశ్వర్లు డాక్టర్స్ డే సందర్భంగా నవతెలంగాణతో ప్రత్యేకంగా ముచ్చటించారు. మిగతా వివరాలు ఆయన మాటల్లోనే తెలుసుకుందాం.

మిగతా 4లో...


నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

తెల్లకోటుకు వందనం

డాక్టర్లే ప్రాణదాతలు

వైద్య వృత్తి ఓ అద్భుతం

- సెలవు లేని సేవకుడు
- సైన్స్‌కు ఆరాధ్యుడు
- విజ్ఞాన సృష్టికర్త
- ప్రాణాలను పణంగా పెట్టి ప్రజలకు ప్రాణం పోసే వృత్తి
- నేడు వైద్య పితామహుడు 'బిసి రాయ్' జయంతి
- ఎంతో మందికి ఆదర్శంగా నిలిచిన వ్యక్తి
- జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా ప్రత్యేక కథనం



సైన్స్ ఆవిష్కకర్త. విజ్ఞాన సృష్టికర్త. ప్రాణ ప్రదాత. నిరంతర సేవా సంస్కర్త. సెలవు లేని సేవకుడు. ప్రజా సేవలో శ్రామికుడు. ప్రజల ఆరాధ్యుడు. అతడే తెల్లకోటు వీరుడు వైద్యుడు. సేవే వృత్తిగా తన ప్రాణాలను సైతం [illegible] కండ్ల ముందు కనబడే దేవుడు. వైద్య వృత్తిలో అద్భుతాలు సృష్టించే ఘనుడు. 24గంటలు ప్రజా సేవలో నిమగ్నమౌవుతూ ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న వైద్యులకు వందనం. నేడు వైద్య పితామహుడు 'బిసి రాయ్' జయంతి సందర్భంగా జాతీయ డాక్టర్స్ డే జరుపుకుంటున్నాం. డాక్టర్లందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు. డాక్టర్స్ డే సందర్భంగా ప్రత్యేక కథనం.

మిగతా 4లో...

నవతెలంగాణ- రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి



ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-యాచారం

మండల పరిధిలోని మల్కీజ్‌గూడలో ఉన్న శ్రీలక్ష్మి గార్డెన్‌లో ఆదివారం పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. మేడిపల్లి నక్కర్త జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2008-09 సంవత్సరంలో చదువుకున్న పూ ర్వ విద్యార్థులు ఒకే వేదికపై సందడి చేశారు. 15 ఏండ్ల తర్వాత వారంతా ఒకే వేదికపై కనిపించడంతో వారి సం తోషానికి అవధులు లేకుండాపోయాయి. పూర్వవిద్యార్థు లు విద్యాబుద్ధులు చెప్పిన గురువులను పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. వారి కుటుంబాల ను ఒకరినొకరు అడిగి తెలుసుకున్నారు. వారు చదువుకు న్న చిన్ననాటి మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఎవరికీ ఆపద వచ్చిన అందరం ఐక్యతతో అండగా నిలబడు తామని వారు స్పష్టం చేశారు. చదువుకున్న రోజు ల్లో గురువులందించిన సేవలు మరువలేనివని వారు కొని యాడారు. పూర్వ విద్యార్థులంతా ఒకరికొకరు ఆలింగ నం చేసుకొని ఆప్యాయతను చాటుకున్నారు. కార్యక్రమం లో ఉపాధ్యాయులు గోవర్ధన్, రమాదేవి, కొండయ్య, అరు ణశ్రీ, జయమ్మ రాజు, పూర్వవిద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మైలార్దేవ్‌పల్లిలో లారీ బీభత్సం

నవతెలంగాణ-రాజేంద్రనగర్

రోడ్డుపై వెళ్తున్న లారీ ఒక్కసారిగా ఇంట్లోకి దూసుకొచ్చిన ఘటన లో రెండు వాహనాలు ధ్వంసమైన సంఘటన ఆదివారం మైలార్దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపి న వివరాల ప్రకారం..ఎల్బీనగర్ నుంచి కాటేదాన్ వెళుతున్న ఒక లారీ అతివేగంతో మైలార్దేవ్‌పల్లి వద్ద బ్రేకులు ఫెయిల్ అవ్వడంతో రోడ్డు పక్క న ఉన్న ఇంట్లోకి దూసుకొని వెళ్ళింది. దీంతో ఇంట్లోని గోడలు కూలి పక్క నే ఉన్న కారు, ఆటోపై పడ్డాయి. ఈ ఘటనలో ఆటోలో ఉన్న వారికి స్వ ల్ప గాయాలు అయ్యాయి వెంటనే స్థానికులు వారిని సమీపంలోని ఆస్ప త్రికి తరలించారు. దీంతో ఆ రహదారి మీద భారీగా ట్రాఫిక్ జామ్ అ యింది. స్థానికులు ఇచ్చిన సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. లారీ బ్రేకులు ఫెయిల్ అవ్వడమే ఈ ఘటన కారణమని పోలీసులు స్పష్టం చేశారు.



శ్రీ చెక్రా మిల్క్ ప్రోడక్స్ బ్రాండ్ అంబాసీడర్‌గా సినీ నటుడు సత్యదేవ్



నవతెలంగాణ-మియాపూర్

శ్రీ చక్రా మిల్క్ ప్రోడక్ట్స్ తమ ప్రయాణం మొదలు పెట్టి 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హైదరాబాద్‌లోని మియాపూర్ నరేన్ ప్యాలెస్‌లో వార్షికోత్సవ వేడుకలు నిర్వాహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథి కొత్త లోగోను ఆవిష్కరించారు. శ్రీ గొట్టిపాటి రవి కుమార్ ఇంధన శాఖ మంత్రి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక ఆహ్వానిత అతిథి పోస్టర్ ఆవిష్కరణ టీడీ జనార్ధన్ పొలిటికల్ సెక్రటరీ, పొలిట్ బ్యూరో సభ్యుడు, తెలుగుదేశం పార్టీ ప్రత్యేక ఆహ్వానితులు ఫ్లైయర్‌ని ఆవిష్కరించారు. మూరకొండ జగన్మోహన్ రావు మేండి, విజేత సూపర్ మార్కెట్స్, తెలంగాణ యాడ్ ఫిల్మ్ లాంచ్ టాలీవుడ్ రౌడీ బాయ్ విజయ దేవరకొండ, సత్యదేవ్‌లి భారతీయ చలనచిత్ర నటుడు (శ్రీచక్ర బ్రాండ్ అంబాసిడర్) శ్రీ చక్ర మిల్క్ ఎండి శ్రీ రామంజనేయులు పలువురు శ్రీ చక్ర ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శ్రీచక్రా మిల్క్ ప్రొడక్ట్స్ ఎల్ఎల్‌పీ తొలిసారిగా 2014లో పశ్చిమగోదావారి జిల్లా, నల్లజర్ల మండలంలోని అవపాడు గ్రామంలో మొదలై పాడి రైతుల సహకారం అలాగే వినియోగదారుల ప్రోద్బలంతో తర్వాతి కాలంలో రాయలసీమ, అనంతపురం జిల్లాలోని గజరాంపల్లి గ్రామంలో అలాగే తెలంగాణలోని రంగారెడ్డి జిల్లాలోని అంతారంగ్రామంలో అతిపెద్ద ఫ్యాక్టరీలతో వినియోగదారులు, పాడి రైతులకు మరింత దగ్గరగా వ్యాపారాన్ని తెలిపారు. నాణ్యతే లక్ష్యంగా ఖచ్చితమైన భద్రతాప్రమాణాలే ధ్యేయంగా ఆధునిక పరికరాలతో 18 పాల శీతలీకరణకేంద్రాలు, అంతర్జాతీయ ప్రమాణాల టెట్రాప్యాక్కింగ్ మిషినరీతో నేడు తమ పాలు, పాల ఉత్పత్తులతో 25 వేలకు పైగా కుటుంబాలకు, వెయ్యికి పైగా రెస్టారెంట్లకు, అనేక ప్రభుత్వ, ప్రయివేటు విద్యాసంస్థలకు రోజువారీ ఆహారంలో భాగమై వారి ఆనందానికి, ఆరోగ్యానికి కారణమై నిలిచింది. 10 ఏండ్ల ప్రస్థానంలో రూ.200 కోట్లకు పైగా వార్షిక టర్నోవర్, లక్షమందికి పైగా ఉపాధి, ఉద్యోగాలను కలిపించి వారి సహకారంతో శ్రీచక్ర మిల్క్ ప్రొడక్ట్స్ దినదినాభివృద్ధి చెంది 2 తెలుగు రాష్ట్రాలలోనూ నాణ్యమైన పాలు, పాల ఉత్పత్తులతో తమదైన స్థానాన్ని సంపాదించారు.

మానవతా దృక్పథంతో వైద్యం



వైద్య వృత్తి సేవా దృక్పథంతో కూడినది. ఒక రోగి ప్రాణాన్ని కాపాడితే.. ఓ ప్రాణానికి జీవం పోశామన్న సంతృప్తిని కల్పిస్తుంది. వైద్య వృత్తి. వైద్య రంగంలో వ్యాపారులు చేరి ప్రస్తుతం కమర్షియల్‌గా మారుస్తున్నారు. డాక్టర్స్‌లో చైతన్యం రావాలి. మానవాత దృక్పథంతో వైద్యం చేయాలని రంగారెడ్డి జిల్లా వైద్యాధికారిని డాక్టర్ వెంకటేశ్వర్లు డాక్టర్స్ డే సందర్భంగా నవతెలంగాణతో ప్రత్యేకంగా ముచ్చటించారు. మిగతా వివరాలు ఆయన మాటల్లోనే తెలుసుకుందాం.

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

వైద్య వృత్తిలో మార్పులు రావాలి

ప్రస్తుతం వైద్య వృత్తి వ్యాపారంగా మారింది. మనుషుల ప్రాణాలు డబ్బుల చుట్టు తిరుగుతున్న పరిస్థితి ఉంది. పెషేంట్ ఓరియెంటేడ్ వైద్యం జరకుండ.. కమీషన్ ఓరియెంటేడ్ వైద్యం జరుగుతుంది. ఇది వైద్య రంగానికి పెను ప్రమాదం. కొత్తగా డాక్టర్ వృత్తిలోకి అడుగు పెట్టే వారు పెషేంట్ ఓరియెంటేడ్‌గా వైద్యం వృత్తి చేయాలి. వైద్య రంగం ఒకప్పుడు దండపెట్టే పరిస్థితి నుంచి దండించే స్థితికి దిగజారుతుంది. వైద్యాన్ని వ్యాపార కోణం నుంచి మానవాత దృక్పథంతో చూస్తేనే వైద్య రంగంలో డాక్టర్స్‌కు గౌరవం ఉంటుంది. దీని కోసం డాక్టర్ అందరు కృషి చేయాలి. డాక్టర్ వృత్తిలో ఉన్న వారు వ్యాపారుల చేతిలో మగ్గిపోయి.. డాక్టర్స్ వృత్తిని అప్రతిష్టపాలు చేయకుండా కాపాడాల్సిన బాధ్యత డాక్టర్స్‌పై ఉంది.

సీజనల్ వ్యాధులపై ప్రత్యేక సర్వే

ప్రస్తుతం వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా.. నివారణ చర్యలు చేపడుతున్నాం. ప్రస్తుతం సీజన్లు వ్యాధులపై సర్వే చేపడుతూ ఆశావర్కర్లు, వైద్య బృందం ఇంటింటికీ తిరిగి అవగాహన కల్పిస్తున్నారు. డయేరియా వ్యాధి, మలేరియ వ్యాధులను నివారించేందుకు రోగులను ట్రేజ్ చేసిన మెరుగైన వైద్యం అందించి వ్యాధి విస్తరించకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. చిన్న పిల్లల్లో 0-5 ఏండ్ల పిల్లలో అతిసార వ్యాధి లక్షణాల గుర్తించి వారికి వైద్యం అందిస్తున్నాం.

ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్యం

ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు జిల్లాలో వైద్యశాఖ ప్రత్యేక చొరవ తీసుకుంటుంది. పీహెచ్‌సీ సెంటర్లల్లో మెరుగైన సేవలతో ప్రసవాలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. సిజేరియన్ తగ్గించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకని ఆశావర్కర్లు, ఏఎన్ఎమ్‌లతో గర్భిణులకు అవాహన కల్పిస్తూ.. సిజేరియన్ తగ్గించేందుకు కృషి చేస్తున్నాం.

సీజనల్ వ్యాధులకు సంబంధించి మందులు అందుబాటులో ఉన్నాయి.

జిల్లాలో 33 పీహెచ్‌సీ కేంద్రాలు, 11 కమ్యూనిటి హెల్త్ సెంటర్లు, రెండు ఏరియా ఆస్పత్రులు ఉన్నాయి. ప్రతీ వైద్య కేంద్రంలో సీజనల్ వ్యాధులకు సంబంధించిన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయి. మందులు కూడా సరిపడ ఉన్నాయి. సీజనల్ వ్యాధి లక్షణాలు ఉన్న రోగులు అందుబాటులో ఉన్న ప్రభుత్వ ఆస్పత్రిలో మెరుగైన వైద్యం చేయించుకోవచ్చు.. వైద్యుల కొరత కొంత ఉన్నప్పటికీ ఉన్న స్టాఫ్‌తో ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నాం.

వైద్య వృత్తి సేవాభావంతో చూడాలి

మానవ సేవే.. మాధవ సేవ అన్నది.. డాక్టర్ వృత్తికే సాధ్యం.. కానీ ప్రస్తుతం మానవత్వాన్ని మరిచి... వైద్యాన్ని ఆర్థిక అంశాలతో ముడిపెట్టడంతో వైద్య వృత్తిపై ప్రజలకు నమ్మకం కోల్పోయే ప్రమాదం ఉంది. డాక్టర్స్ తమ వృత్తి గౌరవాన్ని కాపాడుకోవాలి. వైద్య రంగంలో కార్పొరేట్ శక్తులు చొరబడటంతో.. వైద్యం వృత్తి కలుషితమవుతుంది. కార్పొరేట్ వైద్య వృత్తి నుంచి డాక్టర్ అప్రమత్తంగా ఉండాలి. డాక్టర్స్‌పై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని, విశ్వాసాన్ని వమ్ముచేయకుండా మెరుగైన వైద్య సేవాలు అందించి.. ఎంతో మంది ప్రాణాలకు జీవం పోయాలని కోరుతున్నా. డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్స్ అందరికీ శుభకాంక్షలు.

'తెల్లకోటుకు' వందనం



- డాక్టర్లే ప్రాణదాతలు
- వైద్య వృత్తి ఓ అద్భుతం
- సెలవు లేని సేవకుడు
- సైన్స్‌కు ఆరాధ్యుడు
- నేడు వైద్య పితామహుడు 'బిసి రాయ్' జయంతి
- జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా ప్రత్యేక కథనం

నవతెలంగాణ- రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

మానవ సేవే మాధవ సేవ అనే నానుడి వైద్యుల నుంచి పుట్టిందని గర్వంగా చెప్పవచ్చు. ప్రజలు కనిపించని భగవంతునికి కంటే ఆరోగ్యం బాగుచేసిన వైద్యుడినే భగవంతునితో సమానంగా ఆరాధిస్తారు. అలాంటి దర్శానికతకు నిలువెత్తు నిదర్శం బిసి రాయ్. అందుకే ఆయన చరిత్రలో చిరస్మరణీయులుగా చిరస్థాయిగా నిలిచారు. అలాంటి గొప్ప మహానుభావుడి అడుగుజాడలలో నడిస్తే జీవితానికి, వైద్య రంగానికి సార్థకత వుంటుందని వైద్యులు చెబుతున్నారు. పవిత్రమైన వైద్య వృత్తిని చేపట్టిన నేటి, రేపటి వైద్యులు, వైద్యులను ఆరాధిస్తున్న ప్రజల కోసం డాక్టర్స్ డే ప్రాముఖ్యత గురించి నవతెలంగాణ ప్రత్యేక కథనం..

ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలనే మహోన్నతమైన సంకల్పం గల గొప్ప వ్యక్తి డాక్టర్ బిసి రాయ్. డాక్టరు బిదాన్ చంద్రరాయ్ వైద్య పరంగానేగాక రాజకీయంగాను ప్రతిభను కనపరిచిన మానవతావాదిగాను, ప్రజ్ఞాశాలిగా చెప్పవచ్చు. ఆయన జీవితంలో వైద్య, రాజకీయ రంగాల్లో ఎన్నో ఉన్నత పదవులను అధిరోహించారు. తన జీవితాన్ని వైద్యరంగానికి అంకితమిచ్చిన మహోన్నత వ్యక్తి బిసి రాయ్ జన్మదినం, వర్థంతి సందర్భంగా వైద్యుల దినోత్సవం జరుపుకుంటున్నాం. అలాంటి మహోన్నత వ్యక్తిని గుర్తు చేసుకోవడం సముచితంగా ఉంటుంది. వైద్య వృత్తిని పవిత్రంగా భావించిన డాక్టర్ బిసిరాయ్ జాతిపిత మహాత్మాగాంధీకి వ్యక్తిగత వైద్యునిగా పని చేశారు. ప్రజలకు వైద్యం అందించడాన్ని జీవితాశయంగా ఎంచుకున్నారు. బీహార్ రాష్ట్రంలోని బంకిపూర్‌లో ప్రకాష్‌చంద్రరాయ్, అగోరకామినీదేవి దంపతులకు రాయ్ 1882 జులై 1న జన్మించారు. ఆయన 1906లో ఎల్ఎంఎస్ ఉత్తీర్ణులయ్యారు. 1908లో ఎమ్‌డి పాసయ్యారు. 1911లో ఎఫ్ఆర్‌సిపి పరీక్ష, అదే సంవత్సరంలో ఎఫ్ఆర్‌సిఎస్ పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు. మాతృదేశానికి తిరిగొచ్చి గ్రామీణ ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందిస్తూ కలకత్తా యూనివర్శిటీ వైస్‌ఛాన్సలర్‌గా బాధ్యతలను నిర్వహించారు. 1922 నుంచి 1929 వరకు కలకత్తా మెడికల్ జర్నల్‌కు ఎడిటర్‌గా పనిచేశారు. 1929-30 సంవత్సరంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులుగా పనిచేశారు. 1931లో కల కత్తా కార్పొరేషన్‌కు మేయర్‌గా ఎన్నికయ్యారు. 1937-38లో ఐఎంఎ ప్రెసిడెంట్‌గా పని చేశారు. 1938లో బెంగాల్ ప్రొవిన్సియల్ కాంగ్రెస్ కమిటీకి అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. 1940లో మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు ప్రథమ అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. 1941 నుంచి 1945 వరకు కలకత్తా యూనివర్శిటీకి వైస్‌ఛాన్సలర్‌గా ఎన్నికయ్యారు. 1947లో ఉత్తరప్రదేశ్ గవర్నర్‌గా నియమితులయ్యారు. 1948 జనవరి 23న పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. 1962 జులై 1న డాక్టర్ బిదాన్ చంద్రరాయ్ మృతి చెందారు. ఆయన జీవిత గమనంలోని అనుక్షణం ప్రజా సేవకు ప్రాధాన్యతనిచ్చి మానవతావాదాన్ని చాటిన సేవా ప్రదాత డాక్టర్ బిసి రాయ్‌ని నేడు స్మరించుకుందాం. అయన అడుగు జాడల్లో ప్రతి వైద్యుడి నడిచి ప్రజాసేవలో పాత్ర వహించాలని కోరుకుందాం.

"వైద్యరంగ ఆణిముత్యం డాక్టర్ బీసీ రాయ్"

"వైద్యో నారాయణో హరి" అన్నారు మన పెద్దలు. వైద్యుడు అన్న మాటకు 'నయంచేసేవాడు' అని అర్థం. తల్లిదండ్రులు జన్మనిస్తే వైద్యుడు మనకి పునర్జన్మని ఇస్తాడు. అందుకే వైద్యుడు భగవంతుడుతో సమానం. కనిపెంచిన తల్లిదండ్రుల తర్వాత, విద్యాబుద్ధులు నేర్పే గురువు తర్వాత దేవుడుగా భావించేది వైద్యుడినే. తమ వృత్తి పట్ల అంకిత భావంతో, చిరునవ్వుతో వైద్యం అందించాలనే తపనతో ఉంటారు డాక్టర్లు. ప్రతి వృత్తికి ఒక టైం అంటూ ఉంటుంది. కానీ కొన్నింటికి అసలు టైమింగ్స్ ఉండవు. అలాంటిదే వైద్య వృత్తి. ఇలా 24/7 రోజులు పని చేయడంలో డాక్టర్లు ముందువరుసలో ఉంటారు. ఇలా ముందు వరుసలో ఉండే డాక్టర్లలో కూడా మొట్టమొదటి డాక్టర్‌గా డాక్టర్ బిదాన్ చంద్ర రాయ్ (డాక్టర్ బి.సి.రాయ్)ని చెప్పుకోవచ్చు. వీరు ప్రముఖ భారతీయ వైద్యులు. అద్వితీయ సేవలతో భారతీయ వైద్య రంగానికి విశిష్టమైన గుర్తింపు తీసుకువచ్చారు. వీరి పుట్టిన రోజు, చనిపోయిన రోజు ఒకే రోజు అయిన జులై 1వ తేదీని ప్రభుత్వం "జాతీయ వైద్యుల దినోత్సవం"గా ప్రకటించి వారి సేవలకు సముచితమైన గుర్తింపు గౌరవాన్ని ఇచ్చింది. వీరు వైద్యశాలే దేవాలయంగా, రోగులే దేవుడిగా భావించి అద్భుతమైన వైద్య సేవలను అందించి వైద్య రంగానికి వన్నె తెచ్చిన మానవత్వం మూర్తీభవించిన జాతిరత్నం డాక్టర్ బిదాన్ చంద్ర రాయ్.

డాక్టర్ బి.సి.రాయ్ 1882 జూలై ఒకటవ తేదీన బీహార్ రాష్ట్రం పాట్నా జిల్లా బద్దెపూడిలో జన్మించారు. హైస్కూల్ చదువు వరకు పాట్నా జిల్లాలో పూర్తిచేశారు. ఇంగ్లాండు వెళ్ళి ఎంబిబిఎస్, ఎమ్ఆర్సిపి, ఎఫ్ఆర్సిఎస్ లు అత్యధిక మార్కులతో విజయవంతంగా పూర్తిచేశారు. 1911లో వీరు తిరిగి స్వదేశానికి వచ్చి కలకత్తా మెడికల్ కాలేజీలో అధ్యాపకుడిగా జీవితం ప్రారంభించారు. వైద్యుడికి వైద్యం అందించగల శక్తిసామర్థ్యాలు, నేర్పరితనంతో పాటు ఎదుటి వారి సామాజిక స్థితిని కూడా అర్థం చేసుకోగల గొప్ప నేర్పరితనం ఉండాలని బలంగా నమ్మి ఈ సిద్ధాంతం తోనే వైద్య రంగానికి విశిష్ట సేవలను అందించి వైద్య రంగానికే వన్నె తెచ్చిన ఆణిముత్యం డాక్టర్ బీసీ.రాయ్

ఒక సామాన్య మధ్య తరగతి కుటుంబంలో జన్మించిన వీరు వైద్య రంగంలో సేవలు అందిస్తూనే 1928లో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సభ్యునిగా, 1937లో కలకత్తా నగరం మేయరుగా, 1943లో మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. ఎంసీఐ అధ్యక్షుడిగా వైద్య రంగంలో అనేక మార్పులు తీసుకువచ్చారు. అలాగే మేయరుగా స్థానిక పరిపాలనలో కీలక సంస్కరణలు తీసుకు వచ్చి ఆ నగరాన్ని రాష్ట్రంలోనే ప్రథమంగా నిలిపారు. నిబద్ధత, త్యాగ నిరతి అనే పదాలకు నిలువెత్తు నిదర్శనం. ఇంకా వీరు కలకత్తా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ గా విశిష్ట సేవలందించారు. ఇలా అంచలంచలుగా ఎదిగి 1948లో పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి రెండవ ముఖ్యమంత్రి అయ్యారు. ముఖ్యమంత్రిగా వీరు అనేక సంస్కరణలు చేపట్టి పేద, మధ్య తరగతి వర్గాల అభ్యున్నతికి కృషి చేసి ఆ పదవికే వన్నె తెచ్చారు. ఇలా ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే అనేక వైద్య సంస్థల ఏర్పాటులో కీలకపాత్ర పోషించారు. "జాదవపూర్ టీబీ ఆసుపత్రి చిత్తరంజన్ సేవాసదన్, కమల నెహ్రూ మెమోరియల్ హాస్పిటల్, విక్టోరియా ఇన్స్టిట్యూషన్, చిత్తరంజన్ క్యాన్సర్ హాస్పిటల్, చిత్తరంజన్ సేవాసదన్ ఫర్ ఉమెన్ అండ్ చిల్డ్రన్" లాంటి అనేక కీలక వైద్య విభాగాలన్నీ వీరి చేతుల మీదుగా నిర్మించబడ్డాయి. ఇంకా మహిళలకు సామాజిక సేవ, నర్సింగ్ శిక్షణ ఇప్పించడానికి ఆయన ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇలా అన్నీ తానై అన్నిటా తానై అన్ని రంగాల్లో మీరు అందిస్తున్న సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం 1961 ఫిబ్రవరి 4న భారతరత్న పురస్కారాన్నిచ్చి వీరి సేవలను వినువీధుల్లో ఎగుర వేసింది. వీరు 1962 ఫిబ్రవరి 1న మృతిచెందారు. వైద్య వృత్తిని పరమ పవిత్రంగా భావించి అద్భుతమైన సేవలను అందించిన డాక్టర్ బి.సి.రాయ్ ని డాక్టర్ల దగ్గర నుంచి ప్రతి ఒక్కరూ దేవుడిగా ఆరాధిస్తారు. వీరి సేవలను, ఆశయాల్ని ఆదర్శంగా తీసుకొని ఈతరం డాక్టర్లంతా కూడా వీరి బాటలోనే పయనిస్తు తమ లక్ష్యాన్ని మర్చిపోకుండా విశిష్టమైన సేవలందిస్తూ సమాజంలో వైద్యవృత్తికి గౌరవం, ప్రత్యేకమైన గుర్తింపుని తెస్తున్నారు. వీరి మీద ఉన్న గౌరవంతో అనేక సరికొత్త ప్రయోగాలు చేస్తున్నారు డాక్టర్లు. ఇలా వైద్యరంగం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో మరింత అభివృద్ధి చెందింది. మన శరీరంలోని ప్రధాన అవయవాలు కొన్నింటిని ఒక వ్యక్తి నుంచి మరో వ్యక్తికి మార్చి వైద్యరంగంలో అద్భుతాలు సృష్టిస్తూ ఎంతోమందికి పునర్జన్మనిస్తున్నారు ఈ తరం డాక్టర్లు.

ప్రపంచాన్ని అట్టుడికినట్టు ఉడికిస్తూ యావత్ ప్రపంచాన్ని అతలాకుతలం చేసిన కరోనా మహమ్మారిపై పోరాటం చేశారు..చేస్తున్నారు డాక్టర్లు. తమ ప్రాణాలను పణంగా పెట్టి మరీ కోట్లాదిమంది ప్రాణాలు కాపాడారు. తాము అనారోగ్యం పాలవుతామని తెలిసినా కూడా తమ ప్రాణాలను పణంగా పెట్టి వైద్యం అందిస్తూ కరోనా మహమ్మారితో యుద్ధం చేస్తూ ఎంతోమందికి పునర్జన్మనందించారు. పీపీఈ కిట్లతో వొళ్ళంతా ఉక్కిపోతున్నా, మాస్కుతో ఊపిరాడకున్నా, శానిటైజర్ వల్ల చేతులకు ఎలర్జీ సోకుతున్నా తమ వృత్తి పట్ల అంకితభావంతో రోగుల పట్ల ప్రేమ, జాలి, దయ, కరుణ రసాత్మక హృదయంతో రోగులకూ కనీవినీ ఎరుగని రీతిలో అద్భుతంగా సేవలనందిస్తూ కరోనా భూతానికి చెక్ పెడుతున్నారు. అందుకే నేను కనిపించే దైవం డాక్టర్ అంటాను. ఇంకా వీరు హెల్త్ చెకప్ లు రోగ నిర్ధారణ చికిత్స వంటి విషయాల మీద అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరిలో వైద్య వృత్తి పట్ల, వైద్యుని పట్ల నమ్మకం ఆసక్తి కలిగేలా చేస్తారు. ఇంకా "చికిత్స కంటే నివారణే మంచిదనే" కాన్సెప్టుతో ప్రజల్లో చక్కని అవగాహన కలిగిస్తున్నారు. ఆరోగ్య రక్షణకు సంబంధించిన విధి విధానాలను రూపొందించడంలో డాక్టర్ల పాత్ర అద్భుతం, అమోఘం. ఇలా పవిత్రమైన వైద్యవృత్తిని అంతే పవిత్రంగా నిర్వహిస్తూ పేదల ఆరోగ్యమే మహాభాగ్యంగా భావించే డాక్టర్లందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు.

- పింగళి భాగ్యలక్ష్మి, 9704725609

విద్యుద్ఘాతానికి గురై వ్యక్తి మృతి

శంషాబాద్ : విద్యుద్ఘాతానికి గురై వ్యక్తి మృతి చెందిన ఘటన శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం జరిగింది. స్టేషన్ హౌస్ ఆఫీ సర్ కె బాలరాజు వివరాల ప్రకారం శంషాబాద్ మండలం ఊట్‌పల్లి గ్రామ పరిధిలోని శంగేరి మఠం ఏరియాలో నివసిస్తున్న సభావత్ అశోక్ కుమార్ (28) ఎయిర్‌పోర్టులో సూపర్‌వైజర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. డ్యూటీ కోసమని మధ్యా హ్నం 12 గంటల సమయంలో అతను ఇంటి నుంచి బయలుదేరి ఎయి ర్‌పోర్టుకు చేరుకున్నాడు. అక్కడ రిలయన్స్ ఎదురుగా ఉన్న టైలర్ షాప్ రెండో అంతస్తు వద్ద కాజా అనే వ్యక్తికి చెందిన పనులు జరుగుతున్నాయి. అక్కడ వెళ్లిన అతనికి ఫ్లెక్సీ ఐరన్ రాడ్ కట్టాలని అతను సూచించడంతో ఆ పనిలో ఉండగా పక్కనే ఉన్న విద్యుత్ తీగల తగిలి విద్యు ద్ఘాతానికి గురై మరణించాడు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

యూఓహెచ్ పరిపాలన భవనం ఎదుట నిరసన

నవతెలంగాణ-శేరిలింగంపల్లి

ప్రజాస్వామ్య, శాంతియుత నిరసనల కోసం ఎస్ఎఫ్ఐ ఆఫీస్ బేరర్లుగా ఉన్న స్టూడెంట్ యూనియన్ ప్రెసిడెంట్ మరో నలుగురు విద్యార్థులను సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ ఎస్ఎఫ్ఐ యూనియన్ నిరసన తెలిపారు. విద్యార్థుల సస్పెండ్ విద్యార్థుల వాక్ స్వాతంత్ర్యం, అసమ్మతి హక్కుపై ప్రత్యక్ష దాడి అనీ, ఇది ప్రత్యేకంగా హెచ్‌సీయూ చేరుకోవడానికి తరాల పోరాటాలను అధిగమించిన అట్టడుగు విద్యార్థులను లక్ష్యంగా చేసుకుందన్నారు. ఇది వారి విద్యా భవిష్యత్తును ప్రమాదంలో పడేసింది. వారి ఫెలోషిప్‌లను కోల్పోయే ప్రమాదం ఉంది. విద్యార్థుల హక్కులపై ఈ అనుచిత దాడి తరువాత, విద్యార్థి సంఘం ఆరు రోజుల పాటు వెలివాడ (నార్త్ షాప్‌కామ్) వద్ద నిరసనకు దిగింది. యూఓహెచ్ అడ్మినిస్ట్రేషన్ స్టూడెంట్స్ యూనియన్, నిరసన విద్యార్థులతో సమావేశమైంది. ఐదుగురు విద్యార్థులపై సస్పెన్షన్‌ను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. అట్టడుగు వర్గాలకు చెందిన విద్యార్థి నాయకులు, వాటాదారులను పదేపదే లక్ష్యంగా చేసుకున్న ఆర్ఎస్ఎస్, సంఘ్-మద్దతు గల పరిపాలనకు వ్యతిరేకంగా హెచ్‌సీయూ ప్రగతిశీల విద్యార్థుల ఉద్యమం చారిత్రాత్మక విజయం ఇది. నిరంకుశ, బ్రాహ్మణ పరిపాలనకు వ్యతిరేకంగా స్టూడెంట్స్ యూనియన్ తన పోరాటంలో చలించలేదు. విద్యార్థుల హక్కుల కోసం తన పోరాటాన్ని ఎల్లప్పుడూ కొనసాగిస్తుంది. హైదరాబాద్ యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ ఐదుగురు విద్యార్థుల సస్పెన్షన్‌ను ఉపసంహరించుకోవాలని నిర్ణయించింది. దీనికి బదులుగా రూ.10 వేల జరిమానా విధించింది. మరో ఐదుగురు విద్యార్థులకు గతంలో విధించిన రూ.10 వేల జరిమానా మొత్తాన్ని ఇప్పుడు రూ.మిగిలిన విద్యార్థులకు రూ.5 వేల సస్పెన్షన్‌ను రద్దు చేయడాన్ని స్టూడెంట్స్ యూనియన్ మెచ్చుకున్నప్పటికీ, మొత్తం రూ.75 వేల అనేది ఆదాయ వనరు లేని విద్యార్థుల నుండి డిమాండ్ చేయడం దారుణమైన ఘటన అన్నారు. వాస్తవానికి, ఈ దేశంలో పరిపాలన లేదా రాజ్యాన్ని ప్రజాస్వామ్యబద్ధంగా నిరసించడం లేదా ప్రతిఘటించడం కోసం విధించిన జరిమానా ఎంతైనా పూర్తిగా ఆమోదయోగ్యం కాదు. ముఖ్యంగా ప్రజా ఆస్తులకు ఎలాంటి నష్టం జరగనప్పుడు. విద్యార్థులపై జరిమానా విధించే ఈ నిర్ణయాన్ని స్టూడెంట్స్ యూనియన్ ఖండిస్తోంది. విద్యార్థులపై ఇటువంటి శిక్షార్హమైన దాడులను తిరస్కరిస్తూ వారి హక్కుల కోసం నిరసన తెలియజేస్తోంది. ఈ పరిపాలనకు వ్యతిరేకంగా ఇతర ప్రజాస్వామిక రూపాల్లో తన పోరాటాన్ని కొనసాగిస్తుంది. ప్రస్తుతానికి, సస్పెన్షన్‌ల ఉపసంహరణతో వెలివాడలో సిట్ నిరశన విజయవంతంగా ముగిసిందనీ యూనియన్ సభ్యులు తెలిపారు.



వెన్నునొప్పి తగ్గదా..



నవతెలంగాణ- రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

వెన్నుకు నొప్పి కలిగితే.. మనిషి మనుగడకే ఆటంకం ఏర్పడుతుంది. అందుకే వెన్నును జాగ్రత్తగా చూసుకోవాలి. నొప్పి వంటి సమస్యలొస్తే వైద్యుని సంప్రదించాలి. ఆహార నియమాలు, నిల్చునే ప్రక్రియ, రోజువారీ వ్యాయామం వంటి అంశాలు ఆరోగ్యకరమైన వెన్నుముకకు దోహదపడతాయి. మారిన జీవన శైలితో పాటు వెన్ను నొప్పితో బాధపడే వారు సంఖ్య కూడా పెరుగుతోంది. అందుకే ఆ సమయంలో జాగ్రత్త అవసరం. వెన్నునొప్పి, ఇతర వెన్నెముక సమస్యలకు ప్రస్తుతం మంచి శస్త్ర చికిత్స పద్దతులు అందుబాటులో ఉన్నాయి. కొందరిలో కుంటుంబం లోనే సాధారణంగా వెన్నునొప్పులు ఎక్కువగా ఉంటాయి. యాంకిలో జింగ్ స్పాండిలైటిస్, న్యూరో పెట్రామాటిస్, స్కోలియోసిస్, మెదడులోగాని, వెన్నుపుసలలో గాని ఉంటే కొన్ని అసాధారణత (అనామలీ)ల వల్ల వెన్నునొప్పి వస్తుంది. ఈ తరహా సమస్యలు పుట్టుకతో వచ్చే లోపాల కారణం గానూ వస్తాయి. దగ్గరి బంధువులను పెండ్లి చేసుకోవడం అన్నది ఈ తరహా సమస్యలకు ఎక్కువగా దోహదపడుతుంది. పిల్లలు స్కూల్‌బ్యాగ్ మోస్తున్న సమయంలో వాళ్ల భుజాలు పై ఒత్తిడి పడుతుంది. దీని వల్ల కూడా వెన్నునొప్పి రావచ్చు. అయితే ఆ కారణంగానే పిల్లలకు వెన్నునొప్పి వస్తుందనే అవంశంపై ఇప్పటికీ ఒక స్పష్టత లేదు. వారి సామర్థ్యం కన్నా, ఎక్కు భారాన్ని మోసే సమయంలో ఒకటీ, రెండు తరాల తర్వాతి వారికి వెన్ను నొప్పి వస్తుంది.

ఎముక బలహీనమైపోతే ఎముక బలహీనమైపోయే అస్టియేపోరోసిస్, అస్టియో మలేసియా వంటి వ్యాధులు ఇప్పుడు బాగా పెరుగుతున్నాయి. దాంతో వచ్చే సమస్యలైన ప్రాక్చర్లు, ఇతర కాంప్లికేషన్స్ ఎక్కువ పైగా పొట్ట తగ్గించడానికి చేయించుకునే బేరియాట్రిక్ సర్జరీలతో కార్షియం, విటమిన్ డి వంటి సప్లిమెంట్లు సరిగా అందకపోవడం వల్ల కూడా ఎముక సాంద్రత కోల్పోయి, ఇలాంటి సమస్యలు వస్తుంటాయి. అంతుకే వెన్నునొప్పి నివాణకు పూరి పోషకాలూ అందేలా చుడటం కూడా అవసరం. స్టెరాయిడ్స్, థైరాక్సిన్, గ్రోత్ హర్మోన్స్, కీమోథెరపీ వంటి సందర్భాల్లోనూ ఎముకలపై వాటి ప్రభావం ఉంటుంది. వెన్నెముక కూడా దానికి మినహాయింపు కాదు. సర్వైకల్‌డిస్క్ చాలా సందర్భాల్లో మెడ దగ్గర నుంచి భూజానికి నొప్పి వంటి సమస్య కనిపిస్తుంది.. ఇలాంటి సందర్భాల్లో భుజం నుంచి చేతి వేళ్ల వరకూ కాస్త బలహీనంగా మారినట్లుగా కూడా అనిపించవచ్చు. వెన్నెముకలలోని డిస్క్‌లు ఒకదానిలో మరొకటి ఒత్తుకోవడం వల్ల ఈ సమస్య రావచ్చు. దాన్ని సర్వైకల్‌డిస్క్ ప్రొటాన్స్ అంటారు. దీని వల్ల వెన్నుల్లో కొన్ని శాశ్వత (ఇరివర్సిబుల్) మార్పులు రావచ్చు. అందుకే కొన్ని సందర్భాల్లో మందుగానే సమస్యను కనుకొన్ని, తగిన చికిత్స తీసుకోవడం అవసరం. మరికొన్ని సందర్భాల్లో వెన్నులో నొప్పి, వీపునకు పైభాగంలో మెడ వద్ద ఉన్న వెన్నుపూసలలో నొప్పితోనూ రావచ్చు. ఇలాంటి ఈ సందర్భాల్లో మందులు కూడా పనిచేయనప్పుడు అత్యంత సునిశితంగా నిపుణులు శస్త్ర చికిత్స చేస్తారు. కొన్ని సందర్భాల్లో వెన్ను పూసలలో దేనికైనా దెబ్బ తగలడం వల్ల అవి ఉన్న స్థానిక నుంచి వక్కకు జరగొచ్చు అలాంటప్పుడు కూడా ముమ్మందు సరాలకు సంబంధించిన కొన్ని సమస్యలను నివారించడానికి అత్యవసరంగా వెన్నుకు శస్త్ర చికిత్స చేయాల్సి వస్తుంది.

నివారణ చిన్న పిల్లలుగా ఉన్నప్పుడే వెన్నుకు ఏదైనా సమస్య వస్తే అది జీవితాంతం ఉంటుంది కాబట్టి, ఆ సమయంలో వారికి ఎలాంటి సమస్య రాకుండా చూడాలి. పిల్లలు స్కూల్ బ్యాగ్‌ను వీపు పై మోస్తున్నప్పుడు ఆది మరీ కిందికి జారిపోకుండా వీపుపై భాగంలో (అప్పర్‌బ్యాక్) ఉంచేలా చూడాలి. స్కూల్ బ్యాగ్ వీపుపై మోసురెళ్లకుండా చక్రాలపై రోల్ చేసేది ఉంటే మంచిది. పిల్లలు స్కూల్లోను, పెద్దలు పనులు చేసే ప్రదేశంలోనూ ఒంగి పోయినట్లుగా గాక, వెన్నును నిటారుగా ఉంచేలా కూరోచవడం (కర్గానమికల్లీరైట్ పోజిషన్) అలవాటు చేయిస్తే మంచిది. సూర్యుడికి క్స్‌పోజ్ అయ్యేలా ఆదు బయట తిరగడంతోపాటు మంచి వ్యాయామాలు చేయడం వల్ల ఎముకలకు సారైన పాళ్లలో కాల్షియం అంది. గట్టిపడతాయి. బరువు తగ్గించుకోవడంతో వెన్నుపై పడేభారం తగ్గుతుంది. పొగాకు నమలడం, ఆల్కహాల్ తాడం వంటి దురల వాట్ల నుంచి దూరంగా ఉండాలి. వీలైనంత మేరకు దగ్గరి బంధువులతో వివాహాలను నివారించడమే మంచిది. కొన్ని మందులు వాడుతున్నప్పుడు ఎముకలపై వాటి ప్రభావాన్ని గురించి డాక్టర్‌ను అడిగి తెలుసుకోవాలి. మందుల బయోకెమికల్ స్వభావం. వాటి హానికరమైన ప్రభావం, విస్క్ వంటి అంశాలు తెలిసి ఉంటే క్వాలిఫైడ్ నిపుణులను సంప్రదించడం మంచిది.

గాటు తక్కువగా ఉండే శస్త్ర చికిత్సలు మందులతో వెన్నునొప్పి తగ్గకపోతే... ఇప్పుడు అన్నిరకాల వెన్ను సమస్యలకూ, సర్వైకల్ డిజార్డర్స్‌కు చాలా సమర్థంగా చేయదగిన సర్జికల్ ప్రక్రియలు అందబాటులో ఉన్నాయి. అవసరాన్ని బట్టి వెన్నుకు ముందూ, వెనకా... ఇలా రెండువైపులా కూడా చెయదగిన సర్జరీలు అందుబాటులో ఉన్నాయి.

మాగ్నిఫికేషన్ : ఇప్పుడు మైక్రోస్కోప్ సహాయంతోనూ, వెన్నెముక వద్ద నుంచి వెలుగు ప్రసరింపజేయడం ద్వారానూ వెన్నెముకను పదింతలు పెద్దగా చూసి, సమర్థంగా శస్త్ర చికిత్స చేయడం సాధ్యమవుతోంది. వెన్నెముకలో భాగంగా మెడ నుంచి మొదలైన నడుము వరకూ 32 నుంచి 34 ఎముకలు ఉంటాయి. వీటిలో మెడల భాగంలో ఉండే ఏడు వన్నుపూసలను సర్వైకల్ స్పైన్‌గా చెబుతారు. శరీరం మొత్తం బరువును వెన్ను నేరుగానో, ఇతరత్రానో భరిస్తూనో ఉంటుంది. దాంతో మెడ భాగంలోని వెన్నుపూసలే ఆరగడం వల్ల ఒక్కోసారి వెన్నునొప్పి వస్తుంది. ఇది మెడ వెనుక భాగంలో కినిపిస్తే దాన్ని 'సర్వైకల్ స్పాండిలోసిస్' అంటారు. కొందరిలో ఇది పుట్టకతో వచ్చే సమస్యల వల్ల కూడా రావచ్చు. మెడభాగంలో నొప్పి మొదలై, వేళ్ల చివరల్లో తిమ్మిర్లు, మొద్దుబారినట్లుగా ఉండటం వంటి సమస్య వచ్చి, నడక కూడా కష్టమైతే ఆ కండిషన్‌ను 'మైలోపతి' అంటారు. ఇలాంటప్పుడు వెంటనే సర్జరీ చేయాల్సిన అవసరం ఉంటుంది. కొన్ని సందర్భాల్లో చేయి లాగడం, మెడలోని వెన్ను పూసలు నొక్కుకుపోయి ఆది పెరాలిసిస్‌గా మారకుండా ఉండేందుకు రైడా శస్త్ర చికిత్స చేయాల్సి రావచ్చు.

ఉమ్మనీరుతో అపాయం

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం 13 మిలియన్ల మంది శిశువులు నెలల నిండక ముందే జన్మిస్తున్నారు. వారిలో 11 మిలియన్ల మంది శిశువులు కేవలం ఆఫ్రికా, ఆసియా ఖండాల్లోనే జన్మిస్తున్నారు. 2005లో ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం గర్భధారణలో 37 వారాల కంటే ముందుగుగా జన్మిస్తున్న శిశువులు పది శాతం ఉన్నారు. ప్రతి సంవత్సరం సుమారు నాలుగు మిలియన్ల మంది శిశువులు పుట్టగానే వివిధ కారణాలతో చనిపోతున్నారు. వారిలో 28 శాతం మంది శిశువులు గర్భధారణలో 37 వారాల కంటే ముందుగా జన్మిస్తున్నారు. నెలలు నిండక ముందే శిశువులు జన్మించడానికి ప్రధాన కారణం ఉమ్మనీరు కారటం లేదా లీకవడం.

ఉమ్మనీరు కారటం లేదా లీకవడం గర్భిణీ స్త్రీలలో అతిసాధారణ సమస్య. అయితే వీలైనంత త్వరగా చికిత్స అందించాలి. అందించకపోతే బిడ్డ, తల్లికి తీవ్ర ప్రమాదం వాటిల్లే అవకాశముంది. గర్భస్థ మావి లేక పోషణావయవం, బొడ్డు తాడు, ఉమ్మనీరు గర్భంలోని శిశువుకు జీవనాధారం. ఉమ్మనీరు శిశువుని కాపాడుతూ కండరాలు, ఊపిరితిత్తులు, జీర్ణక్రియ తదితర అంగాలు ఏర్పడటానికి సహకరిస్తుంది. గర్భం ధరించిన 12 రోజుల్లో ఉమ్మనీరు సంచి నిర్మాణం జరిగి తద్వారా ఉమ్మనీరు విడుదల అవుతుంది. ఉమ్మనీరు గర్భస్థ శిశువుకు కదలికలకు, శ్వాస తీసుకోవడానికి దోహదపడుతుంది. 32 నుంచి 33 వారాలు వచ్చే సరికి ఉమ్మనీరు క్రమంగా పెరుగుతూ ఉంటుంది. సాధారణ ఉమ్మనీరు పరిమితి 800 మిల్లీలీటర్ల నుంచి 1000 మిల్లీ లీటర్లు. గర్భం దాల్చిన రెండు వారాల్లోపు ఉమ్మనీరు, సంచి క్రమంగా నీటితో నిండి ఉంటుంది. పది వారాల తర్వాత ఈ ద్రావణంలో ప్రోటీన్లు, కార్బొహైడ్రేట్‌లు, లిపిడ్స్, ఫాస్పలిపిడ్స్, యూరియా, ఎలక్ట్రోలైట్లు కలయికతో పిండం వృద్ధి చెందడం మొదలవుతుంది. 8 నుంచి 11 వారాల పిండం ఉమ్మనీరు మింగటం, మూత్ర విసర్జన చేయడం జరుగుతుంది. 34 వారాలు వచ్చేసరికి ఉమ్మనీరు శాతం పెరిగి సుమారు 800 మిల్లీ లీటర్లకు చేరుకుంటుంది. 40 వారాలు వచ్చేసరికి ఇది 600 మిల్లీ లీటర్లకు పడిపోతుంది. సాధారణంగా 40 వారాలు పూర్తి అయిన తర్వాత శిశువు జన్మిస్తుంది.

గర్భంలో సమస్యలు

ఆరోగ్య సమస్యలు గర్భధారణ సమయంలో కీలకమైనవి. కొందరు స్త్రీలలో గర్భం దాల్చకమునుపే ఆరోగ్య సమస్యలుంటాయి. మరి కొందరిలో గర్భందాల్చిన తర్వాత మొదలవుతాయి. వీటిలో ఉమ్మనీరు కారటం లేదా లీకవడం ఒక ప్రధాన సమస్య. ఉమ్మసంచి అపరాయువు పగిలిపోపవడం వల్ల శిశువు తలకి ఎదురుగా నీరు విడుదల అవుతుంది. ఇది నెలలు నిండిన తర్వాత జరిగే దానిని 'స్పాన్‌టేనియస్ రప్చర్ ఆఫ్ మెంబ్రేన్' అంటారు. నెలలు నిండక ముందు అంటే 37 నుంచి 38 నెలల కంటే ముందు జరిగితే 'ప్రీమెచ్యూర్ రప్చర్ ఆఫ్ మెంబ్రేన్' అంటారు.

కారణాలు ఇవి..

బ్యాక్టీరియల్ ఇన్‌ఫెక్షన్ లేక గాయాలు లేదా ఉమ్మనీటి సంచి నిర్మాణంలో లోపాలు ఆమ్నియోసెంటిసిస్ టెస్టు కూడా ఒక కారణం. ఈ టెస్టు వల్ల సాధారణంగా పుట్టుకతో వచ్చే లోపాలు గుర్తించడానికి ఈ టెస్టు చేస్తారు. ఇందులో గర్భసంచిలోకి సూదిని గుచ్చి ఉమ్మనీటిని తీసి ల్యాబ్‌లో పరీక్షిస్తారు. సమస్య తీవ్రతను బట్టి కొన్నిసార్లు ద్రావకాలు అధికంగా విడుదల అవుతాయి. మరి కొన్ని సందర్భాల్లో చుక్కలుగా నీరు ఉబికి వస్తుంది. ఇది ఒక తీవ్రమైన సమ స్య. దీన్ని వీలైనంత తర్వగా పరిష్కరించాలి. లేనిపక్షంలో ఉమ్మనీరు తగ్గ నెలలు నిండకు ముం దే శిశువు జన్మించడానికి కారణం అవుతుంది. ఉమ్మసంచికి రంధ్ర పండి ఉమ్మనీరు కారటం ప్రారంభించిన 24 గంటల్లోనే పిండం ఇన్‌ఫెక్షన్‌కి గురయ్యే అవకాశముంది. గర్భం దాల్చిన తొలినాళ్లలోనే ఉమ్మసంచికి రంధ్రం పడితే పిండం వృద్ధికి అవరోధం ఏర్పడే అవకాశాలున్నాయి. కొన్నిసార్లు ఉమ్మ సంచికి రంధ్రం పడినప్పుడు దానంతట అదే నయం అవ్వొచ్చు.

జాగ్రత్తలు ఇలా..

కొన్ని సందర్భాలలో యూరిన్ లీకేజిని కూడా గర్భిణులు ఉమ్మనీరు లీకేజిగా భావించి ఆపోహపడతారు. దాదాపుగా 60 శాతం ఇలాంటి ఫిర్యాదులే ఉంటాయి. ఉమ్మనీరు లేకేజీని గుర్తించడానికి సరైన పద్ధతి లేని కారణంగా వెంటనే డాక్టర్ సంప్రదించడం ఉత్తమం. మందులు చికిత్స పూర్తిగా కారణాలను బట్టి ఉంటుంది. ఉమ్మనీరు పరీక్ష ఫలితం ఆధారంగా చికిత్స ఉంటుంది. ఈ పరీక్షను వైద్యులు చేస్తారు. సాధారణ స్థాయికంటే ఉమ్మనీరు తక్కువున్నప్పుడు ఎక్కువ నీళ్ల తీసుకోవాలి.

వంధ్యత్వం లేదా ఇన్ఫర్టిలిటీ
కారణాలు - పరిష్కారాలు

నవతెలంగాణ- రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

సంతాన ప్రాప్తి జరగకుండా అడ్డుకునే ప్రత్యుత్పతి సమస్యలను వంధ్యత్వం లేదా ఇన్ఫర్టిలిటీ అని వ్యవహరిస్తారు.

ప్రత్యుత్పత్తి అనేది సహజమైన ప్రక్రియ, భూమి మీద నివసించే జీవజాలం రకరకాల ప్రత్యుత్పత్తి పద్ధతుల ద్వారా పునరుత్పత్తి గావిస్తాయి. స్త్రీపురుషుల అండాలు, శుక్రకణాల కలయిక తర్వాత జరిగే ఫలదీకరణ ప్రక్రియ ద్వారా మానవులు పునరుత్పత్తి గావిస్తారు. కానీ ఆ ఫలదీకరణ సమస్యలకి వంధ్యత్వం ప్రధాన కారణంగా ఉంది. ఈ వంధ్యత్వానికి గురైన వారికి పిల్లలు కలుగకపోవడం వలన కుటుంబ కలహాలు భార్యాభర్తల మధ్య గొడవలు, సమాజంలో ఈసడింపులు మొదలైన సమస్యలు ఉత్పన్నమవుతూ ఉంటాయి. దేని వల్ల జంటలు తరచూ డిప్రెషన్ గురవుతు ఉంటారు. పునరుత్పత్తి వ్యవస్థలోని వ్యత్యాసాల కారణంగా పురుషుల మరియు స్త్రీల వంధ్యత్వ సమస్యలకు కారణాలు చికిత్సలు భిన్నంగా ఉంటాయి. అయితే ఈ ఇన్ఫెర్టిలిటీ కారణాలు 1/3 వ వంతు కేవలం పురుషుల్లో 1/3 వంతు కేవలం స్త్రీల్లలో 1/3వంతు ఇద్దరిలో ఉంటుంది కావున ఈ సమస్య పరిష్కారానికి భార్యాభర్తలిద్దరిని తప్పనిసరిగా పరీక్షించవలసి వుంటుంది. పైన చెప్పినట్లుగా, శుక్రకణం, అండముతో కలవని పరిస్థితుల్లో దాన్ని వంధ్యత్వంగా పరిగణిస్తారు. అందువల్ల, పురుషులలో స్కల నం తర్వాత ఉత్పత్తి చేసిన శక్రకణం పరిమాణం, నాణ్యత మీద సమస్య నిర్ధారణ ఆధారపడి ఉంటుంది. పురు షులలో వంధ్యత్వం రెండు విధాలుగా ఉండవచ్చు, వీర్యంలో శుక్రకణాల సంఖ్య తగ్గడం అండానికి చేరుకోలేకపోవడం. ఈ రెండు పరిస్థితులలో, దంపతులకు సంతప్తికరమైన సం బంధం ఉన్నప్పటికీ, ఫలదీకరణం అనేది జరగని పనే. అలాగే పురుషుడు వందత్వ సమస్యలతో ఉన్నా కూడా, వంధ్యత్వాన్ని గుర్తించగల స్పష్టమైన లక్షణాలు కనపడవు., అతడు సాధారణ అంగస్తంభన కలిగి ఉండడం, అందరి లాగే స్కలనం గావిస్తూ ఉండొచ్చు కూడా. కానీ, అండంతో ఫలదీకరణ గావించని పక్షంలో మాత్రమే సమస్య గురించిన అవగాహన వస్తుంది. లేదా ఆసుపత్రిలో వీర్యకణాల పరీక్ష చేయించుకోవడం మూలంగా కూడా సమస్య నిర్ధారణ చేసుకోవచ్చు.

టెస్టోస్టెరోన్ లోపం, శుక్రకణాల తగ్గుదలకు దారితీయవచ్చు. అదేవిధంగా, కొన్ని రకాల శస్త్రచికిత్సలు, (హెర్నియా వాసెక్టమి) క్యాన్సర్ లేదా దాని చికిత్సలో భాగమైన కెమోథెరపీ లేక రేడియోథెరపీ, వషణాల సంక్రమణ వ్యాధులు వంటి వైద్య పరిస్థితులు కూడా తక్కువ లేదా అసాధారణ శుక్రకణాల ఉత్పత్తికి కారణమవుతాయి. కొన్నిసార్లు, వేడి వాతావరణంలో అతిగా వ్యాయామం చేయడం, గట్టిగా బిగుతైన దుస్తులను ధరించడం, ఎక్కువగా ఆవిరి స్నానాలు మరియు వేడినీళ్ళతో బాత్ టబ్బుల వినియోగం, వషణాలలో అనారోగ్యకర సిరలు (వారికోసిల్) వంటి వాటివలన కలిగే అవకాశాలు ఉన్నాయి. కొన్ని సందర్భాల్లో, తక్కువ శుక్రకణాల సంఖ్య అనేది జన్యు పరమైన సమస్య కూడా కావచ్చు. ధూమపానం మద్యం వినియోగం, ఊబకాయం కూడా పురుషులలో వంధ్యత్వానికి దారితీస్తుంది.


మహిళలలో వంధ్యత్వానికి సహజ కారణాలలో ప్రధానమైనది వయసు. వయసు కారణంగా గర్భం దాల్చే సామర్థ్యం మహిళలలో తగ్గుముఖం పట్టొచ్చు (30-35)వయసు కారణం కాకుండా, స్త్రీలలో అత్యంత సాధారణమైన ఇతర పరిస్థితులు, ఫెలోపియన్ ట్యూబ్ సమస్యలు, అండోత్సర్గ సమస్య (పీసీవోడి) లేదా గర్భాశయం దెబ్బతినడం మొదలైనవి కూడా వంద్యత్వానికి కారణం కావొచ్చు. సమస్య అధికమైన పక్షాన, ఆరోగ్యకరమైన శుక్రకణం అండాన్ని చేరుకున్నప్పటికీ ఫలదీకరణ గావించడం మాత్రం జరగదు.

మహిళల్లో వంధ్యత్వానికి కారణమయ్యే అనేక కారణాలు ఉన్నాయి. థైరాయిడ్ గ్రంధి వ్యాధులు , మరియు అధిక ఒత్తిడి కారణంగా హార్మోన్ల అసమతౌల్యం వంద్యత్వ సమస్యకు కారణం కావచ్చు. అస్తవ్యస్త ఋతుచక్రం లేదా అసాధారణ బహిష్టు స్రావ సమస్యలు కూడా వంద్యత్వ సమస్యలకు కారణం కావొచ్చు. ఊబకాయం లేదా అతి తక్కువ బరువు కూడా వంధ్యత్వానికి కారకాలు. గర్భాశయం లేదా అండాశయాలలో కణితి లేదా తిత్తి ఏర్పడడం వంటివి వంధ్యత్వానికి దారితీస్తుంది. గర్భవతిగా ఉన్నప్పుడు కొన్ని రకాల మందులు ఇవ్వబడిన మహిళల పిల్లలకు వంధ్యత్వ సమస్యలు వచ్చే అవకాశాలు ఉన్నాయి. మద్యం, నికోటిన్ మరియు ఇతర డ్రగ్స్ వినియోగం కూడా మహిళల్లో వంధ్యత్వానికి కారణమవుతుంది.



ప్రజా సేవలో భవాని క్లినిక్


- అందరికీ అందుబాటులో మెరుగైన వైద్య సేవలు
- అఖిల భారత గిరిజన సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ సర్పంచ్ డాక్టర్ జానకిరామ్ చౌహాన్



నవతెలంగాణ- కుల్కచర్ల

కుల్కచర్ల మండల కేంద్రంలో భవాని క్లినిక్ నిరంతరం ప్రజలకు వైద్య సేవలు అందించడంలో ముందంజలో ఉంది. అఖిల భారత గిరిజన సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షులు, కుల్కచర్ల మాజీ సర్పంచ్ డాక్టర్ జానకిరామ్ చౌహాన్ 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందిస్తున్నారు. ప్రజలను కాపాడేందుకు అహర్నిశలు కృషి చేస్తూ ఎలాంటి ఫీజు తీసుకోకుండా మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారు. ఆపద సమయంలో ఎంతో మంది ప్రాణాలను కూడా కాపాడారు. నిత్యం రోగులకు అందుబాటులో ఉండి వారి ఆరోగ్యం మెరుగుపడేందుకు సలహాలు సూచనలు చేస్తూ ముందుకు సాగుతున్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు నిరంతరం సూచిస్తున్నారు. వైద్య సేవ అందించడంలో ఎంతో సంతృప్తి ఉందన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం




- మండల వైద్యాధికారి డాక్టర్ వాజీహుద్దీన్

నవతెలంగాణ-కుల్కచర్ల

కుల్కచర్ల చౌడాపూర్ మండలాల పరిధిలోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని మండల వైద్యాధికారి డాక్టర్ వాజీహుద్దీన్ తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ ఉచిత మందులు అందజేస్తున్నామన్నారు. ప్రస్తుతం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవాల సంఖ్య కూడా పెరిగిందన్నారు. దీర్ఘకాలిక స్వల్పకాలిక రోగులకు మందులను పంపిణీ చేస్తూ వారిలో మనోధైర్యాన్ని నింపుతున్నామన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది అంతా సమన్వయంతో ముందుకు సాగుతూ రోగులకు మెరుగైన వైద్య సేవలనుందిస్తున్నామన్నారు. సీజన్లో వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అందరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ ఆరోగ్యంగా ఉండాలని కోరారు. పవిత్రమైన వైద్య వృత్తిని చేపట్టి ప్రజల ప్రాణాలు కాపాడుతున్న ప్రతి ఒక్కరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు.

డాక్టర్స్ డే శుభాకాంక్షలు

- స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్



నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్లలందరికీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం విషయంలో ప్రాధాన్యతనిస్తోందన్నారు. డాక్టర్లందరూ ప్రజల ఆరోగ్యం కాపాడే విషయంలో ముందుండాలని వారిని కోరారు. డాక్టర్ల అభ్యున్నతి కోసం వారి శ్రేయస్సు కోసం ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. అన్ని వృత్తిలో కన్నా డాక్టర్ వృత్తి ప్రధానమైందని తెలిపారు. ఎలాంటి కష్టాలు ఉన్న డాక్టర్లు ప్రజలకు అందుబాటులో ఉండి నిరంతర సేవలు అందించడం గొప్ప విషయమని కరోనా లాంటి సమయంలో ప్రాణాలను తెగించి కృషి చేశారని పేర్కొన్నారు. నిరంతర శ్రమ పట్టుదలతో మనిషి జీవించినప్పుడే ఆరోగ్యంగా ఉండి ప్రశాంతమైన జీవితం జీవిస్తాడని తెలిపారు.

సీఎం అయ్యాక కూడా వైద్యం చేయడం మానలేదు..




సర్జరీ కోసం ఎమర్జెన్సీ కాల్ అందుకున్న వెంటనే ఒక డాక్టర్ హడావుడిగా హాస్పిటల్ కి వచ్చి డ్రెస్ చేంజ్ చేసుకున్నారు. నేరుగా సర్జరీ బ్లాక్ లోకి వెళ్ళారు. అక్కడ వ్యక్తి గోడకు ఆనుకుని డాక్టర్ కోసం వెయిట్ చేస్తున్నాడు. డాక్టరును చూసిన వెంటనే కోపంగా "ఏంటి ఇంత ఆలస్యం..? నా కొడుకు ఇక్కడ ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్నాడు. నీకు కొంచెం కూడా బాధ్యత లేదా? ఇదే నీ బిడ్డ అయితే ఇంతే నింపాదిగా వస్తావా?" అని ప్రశ్నించాడు. దానికి డాక్టర్ నిర్లిప్తంగా ఓ నవ్వు నవ్వి " సారీ! నేను హాస్పిటల్లో లేను. బయట ఉన్నాను. ఎమర్జెన్సీ కాల్ అందుకున్న వెంటనే.. సాధ్యమయినంత త్వరగానే వచ్చాను.

మీరు స్థిమిత పడండి.. నేను ఉన్నాను అని ఆ తండ్రికి ధైర్యం చెప్పి ఆపరేషన్ థియేటర్ వైపు .."

ఆ తండ్రి ఇంకా కోపంతో "శాంత పడాలా? నీ కొడుక్కే ఇలా జరిగి ఉంటే.. నువ్వు శాంతంగా ఉండగలవా?"

'నేను చెయ్యవలసింది చేయటానికి ప్రయత్నిస్తాను ..అని డాక్టర్ ఆపరేషన్ థియేటర్ లోకి వెళ్లిపోయారు.

డాక్టర్ కొన్ని గంటల తరువాత వచ్చి తండ్రితో " మీ కొడుకు ఇప్పుడు క్షేమం. అని చెప్పి.. , జాగ్రత్తగా చూసుకోండి అని నర్స్‌కి ఆయనతో చెప్పండి." అని.. ఆ తండ్రి నుంచి సమాధానం కోసం ఆగకుండా బయటకు గబగబా వెళ్ళిపోయాడు.



ఆ తండ్రి నర్సుతో ఈ డాక్టర్ ఎందుకు అంత కఠినాత్ముడు. కొన్ని నిముషాలు కూడా ఆగకుండా వెళ్ళిపోయాడు అంటూ కోపంతో అన్నాడు.

నర్స్ కొన్ని నిముషాల తరువాత ... కన్నీళ్ళతో "ఆ డాక్టర్ గారి కొడుకు నిన్ననే ఒక రోడ్ యాక్సిడెంటులో చనిపోయాడు. మేము ఆయనకి ఫోన్ చేసినప్పుడు.. శ్మశానంలో ఉన్నారు. మధ్యలో వచ్చి మీ కొడుక్కి ట్రీట్మెంట్ చేసి, మిగిలిన దహన సంస్కారాలు పూర్తి చెయ్యటానికి మళ్ళీ శ్మశానానికే వెళ్లారు" అని చెప్పింది. ఆయనే డాక్టర్ బీ.సీ.రాయ్. మన భాధ్యతలను మనం సక్రమంగా నిర్వర్తిస్తూ పోవడమే మన కర్తవ్యం అన్న గొప్ప సందేశం డాక్టర్ బీ.సీ.రాయ్ బీవితం.

నేషనల్ డాక్టర్స్ డే

కనిపెంచిన తల్లిదండ్రులు, విద్యాబుద్ధులు నేర్పించే గురువు తర్వాత దేవుడిగా భావించేది వైద్యుడినే. ఇంతటి మహోన్నత స్థానం కలిగిన వైద్యుల సేవలను, అంకితభావాన్ని స్మరించుకోవడానికి ఏటా ఒక రోజంటూ ఉంది. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) ఏటా ఆ రోజున జాతీయ వైద్యుల దినోత్సవంగా నిర్వహిస్తోంది. దేశమంతా గర్వించే వైద్యుడిగా ఎదిగిన భారత రత్న, డాక్టర్ బిధాన్ చంద్రరాయ్ జయంతి, వర్ధంతి అయిన జూలై 1ను 1991వ సంవత్సరం నుంచి 'నేషనల్ డాక్టర్స్ డే'గా ప్రకటించింది. వృత్తిరీత్యా వైద్యుడైన డాక్టర్ బిధాన్ చంద్రరాయ్ పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లోనూ చక్రం తిప్పారు. ఆ రాష్ట్ర రెండో ముఖ్యమంత్రిగా విశేషమైన సేవలందించారు.

బెంగాల్ సీఎంగా..

పాకిస్థాన్ నుంచి బంగ్లాదేశ్ (తూర్పు పాకిస్థాన్) విడిపోయిన కీలక సమయంలో (1948) బెంగాల్ సీఎం పదవిని ఆయన చేపట్టారు. సీఎం పదవికి ఆయన పేరును ఆనాడు కాంగ్రెస్ పార్టీ ప్రతిపాదించింది. 1948 జనవరి 23 నుంచి 1962 జూలై 1 వరకు బెంగాల్ సీఎం పదవిలో బిధాన్ చంద్రరాయ్ కొనసాగారు. 1961 ఫిబ్రవరి 4న ఆయనకు భారతరత్న అవార్డు ప్రకటించారు. ఒక వైపు సీఎంగా ఉంటూనే.. మరోవైపు కోల్‌కతాలోని తన ఆస్పత్రిలోనూ వైద్యసేవలకు ఆయన అంకితమయ్యేవారు. రోజువారీగానే 1962 జూలై 1న (ఆయన పుట్టిన తేదీ కూడా ఇదే) తన ఆస్పత్రిలో వైద్య విధులను ముగించుకొని ఇంటికి వెళ్లిన చంద్రరాయ్ పుస్తకం చదువుతూనే తుదిశ్వాస విడిచారు.

రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో..

రెండవ ప్రపంచ యుద్ధం సమయంలో బెంగాల్‌లో మలేరియా విస్తరిస్తోంది. కానీ క్వినైన్ అందుబాటులో లేదు. బ్రిటీష్ ఆర్మీ కోసం కొనుగోలు చేసిన క్వినైన్ మార్కెట్ నుండి అదృశ్యమైంది. అప్పుడు బిధాన్ రే చాటిమ్ చెట్టు ఆకులతో మాత్రలు తయారు చేయమని చెప్పాడు. ఇది క్వినైన్ లాగా పని చేస్తుంది. మలేరియా రోగులు కోలుకుంటారు. బిధాన్ రాయ్ సలహా మేరకు చాటిమ్ చెట్టు ఆకులతో తయారు చేసిన మలేరియా మాత్రలు తయారు చేయబడ్డాయి. ఈ కొత్త 'క్వినైన్'తో చాలా మంది అనారోగ్యంతో చికిత్స పొందారు.

గాంధీజీ కోరిక మేరకు

1933లో మహాత్మాగాంధీ నిరాహార దీక్షలో ఉన్నప్పుడు.. ఆయన ఆరోగ్యం క్షీణించింది. ఆ సమయంలో మహాత్మా గాంధీ బీసీ రాయ్‌తో మాట్లాడుతూ.. "నేను మీ చికిత్స ఎందుకు తీసుకోవాలి? మీరు నాలుగు వందల మిలియన్ల మంది నా దేశస్థులకు ఉచితంగా చికిత్స చేస్తారా?" అని అడిగారు. అందుకు బీసీ రాయ్ స్పందిస్తూ.. " లేదు గాంధీజీ.. నేను అందరికీ ఉచితంగా చికిత్స చేయలేకపోవచ్చు. కానీ ఇక్కడ నేను మోహన్‌దాస్ కరంచంద్ గాంధీకి చికిత్స చేయడం లేదు.. నా దేశంలోని నాలుగు వందల మిలియన్ల ప్రజలకు ఎవరు ప్రాతినిధ్యం వహిస్తున్నారో ఆయనకు చికిత్స చేయడానికి వచ్చాను" అని చెప్పారు. కలకత్తా మేయర్‌గా ఉన్నప్పుడు బీసీ రాయ్.. ఉచిత విద్య, ఉచిత వైద్య సహాయం, నగరం యొక్క మెరుగైన పౌర సౌకర్యాలను విస్తరించారు. స్వాతంత్ర్యం అనంతరం ఆయనను బెంగాల్ ముఖ్యమంత్రిగా చేయాలని కాంగ్రెస్ భావించింది. కానీ బీసీ రాయ్ ఆ ప్రతిపాదనను తిరస్కరించారు. డాక్టర్‌గా కొనసాగాలనుకున్నారు. పాత్రికేయునిగా ఆయన సేవలు అందించారు. ఆ తర్వాత పెద్దల నిర్ణయంతో.. మనసు మార్చుకుని బెంగాల్ రెండో ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. బీసీ రాయ్ తన చివరి రోజు వరకు వైద్యుడిగా బెంగాల్ ముఖ్యమంత్రిగా పని చేస్తూనే ఉన్నారు. మరణించడానికి ముందే తన కలకత్తా ఇంటిని నర్సింగ్‌హోమ్ నిర్వహణ కోసం విరాళంగా ఇచ్చారు.

రాష్ట్ర అభివృద్ధిపై జ్యోతిబసుతో చర్చలు

రాజకీయంగా ఎన్ని విభేదాలున్నా రాష్ట్ర అభివృద్ధి విషయంలో బీసీ రాయ్ బెంగాల్ లెఫ్ట్ ఫ్రంట్ నేత జ్యోతిబసును ఇంటికి ఆహ్వానించి మరి చర్చించేవారు. ఒక ముఖ్యమంత్రి, ఒక విపక్ష నేత ఎలా ఉండాలో, ఎలా ఉంటే రాష్ట్ర అభివీద్ధి జరుగుతుందో వీరి సుహద్భావ చర్చలు తెలియజేశాయి. ఆ తర్వాత సీపీఐ(ఎం) అగ్రనాయకులు జ్యోతిబసు సుదీర్ఘకాలం పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రిగా పని చేశారు.

వైద్యసేవా సంస్థలను నెలకొల్పడంలో కీలకపాత్ర

డాక్టర్ బిధాన్ చంద్రరాయ్ పేరొందిన ఫిజీషియనే కాదు, గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు కూడా. ఆయన కోల్ కతా మెడికల్ కాలేజీలో చదువుకున్నారు. తరువాత సెయింట్ బార్థొలమ్యూ హాస్పిటల్ లో పీజీ మెడిసిన్ కోర్సు చేశారు. అనంతరం రాయల్ కాలేజ్ ఆఫ్ ఫిజీషియన్స్, రాయల్ కాలేజ్ ఆఫ్ సర్జన్స్ లో సభ్యత్వం సాధించారు. తాను చదువుకున్న కోల్ కతా మెడికల్ కాలేజ్ లోనే అధ్యాపకుడిగానూ పని చేశారు. పశ్చిమ బెంగాల్ లో జాధవ్ పూర్ టీబీ ఆస్పత్రి, చిత్త రంజన్ సేవా సదన్, కమలా నెహ్రూ మెమోరియల్ హాస్పిటల్, చిత్తరంజన్ క్యాన్సర్ హాస్పిటల్, చిత్తరంజన్ సేవా సదన్ ఫర్ విమెన్ అండ్ చిల్డ్రన్, విక్టోరియా ఇన్‌స్టిట్యూషన్ వంటి అనేక ప్రతిష్ఠాత్మక వైద్యసేవా సంస్థలను స్థాపించడంలో కీలకపాత్ర పోషించారు. మహిళలకు సామాజిక సేవ, నర్సింగ్‌లో శిక్షణ ఇప్పించడానికి ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేశారు. పశ్చిమ బెంగాల్ లోని దుర్గాపూర్, బిధాన్ నగర్, అశోక్ నగర్, కల్యాణి, హబ్రా అనే ఐదు నగరాలను అభివృద్ధి చేశారు. దీంతో ఆయనకు 'ఆర్కిటెక్ట్ ఆఫ్ వెస్ట్ బెంగాల్' అనే పేరు కూడా వచ్చింది.

ఆయన వీలునామా

చంద్రరాయ్ వీలునామాను అనుసరించి ఆయన ఇంటిని నర్సింగ్ హోంగా మార్చి, దానికి వాళ్ల అమ్మ అఘోర్ కామినీ దేవి పేరు పెట్టారు. బిహార్ లోని పాట్నాలో ఉన్న తన ఆస్తుల ద్వారా వచ్చే ఆదాయంతో సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు ఒక ట్రస్టును కూడా ఏర్పాటుచేశారు. దానికి తొలి ట్రస్టీగా ప్రముఖ జాతీయవాది గంగాశరణ్ సింగ్ ను నియమించారు. బీసీ రాయ్ నేషనల్ అవార్డును కూడా1962లో ఏర్పాటుచేశారు. వైద్యం, రాజకీయం, సైన్స్, ఫిలాసఫీ, సాహిత్యం, కళల రంగాల్లో సేవలందించే వారికి 1976 నుంచి ఈ అవార్డులు ప్రదానం చేస్తున్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ), మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎంసీఐ) ను స్థాపించడంలోనూ ఆయన ప్రధాన భూమిక నిర్వర్తించారు.

- అనంతోజు మోహన్ కృష్ణ

ప్రాథమిక వైద్యానికి ఆర్ఎంపీ డాక్టరే ప్రాణ రక్షకులు

- తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యం
- గ్రేటర్ ఆర్ఎంపీల అధ్యక్షులు డాక్టర్ ఎండీ జాఫర్

నవతెలంగాణ-గండిపేట్



గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రాథమిక వైద్య సేవలను అందించేందుకు ఆర్ఎంపీ డాక్టర్లు ప్రాణ రక్షకులని గ్రేటర్ హైదరాబాద్ ఆర్ఎంపీల ఆసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఎండీ జాఫర్ అన్నారు. డాక్టర్స్ డేను పురష్కరించుకున్ని ఆయన నవతెలంగాణతో ముచ్చటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ తక్కువ ఖర్చులతో మెరుగైన వైద్య సేవలను అందిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆర్ఎంపీలు పట్టణ ప్రాంతాల్లో వైద్య సేవలు చేస్తున్నట్టు తెలిపారు. మానవ సేవే మాదవ సేవ అన్న కోణంలో నిరంతర శ్రామికుడిగా సేవలు అందిస్తున్నట్టు తెలిపారు. సెలువులు లేని సేవకుడు ఆర్ఎంపీ డాక్టర్లు నిత్యం వైద్య సేవ పితామహుడుగా ముద్ర వేసుకుని జాతీయా డాక్టర్స్ డేను జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రధానంగా ఆర్ఎంపీ సేవలను పాలకులు గుర్తించి వారికి మరిన్ని హక్కులు కల్పించాలన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్యనిందిస్తూ ప్రాణాలను కాపాడుతున్నట్టు తెలిపారు. వలస కూలీలు, కార్మికులకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యం అందిస్తూ అందుబాటులో ఉంటున్నారని తెలిపారు. సీజనల్ వ్యాధులకు సరైన ప్రాథమిక చికిత్స అందించడం తమ లక్ష్యమన్నారు. పట్టణ ప్రాంతాల్లో ప్రాథమిక వైద్య సేవలను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఆరోగ్యమైన సమాజాభివృద్ధికి ఆర్ఎంపీ డాక్టర్లు నిత్యం కృషి చేసున్నట్టు తెలిపారు. నేటి అధునిక ప్రపంచంలో ప్రజలు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలన్నారు. పరిశుభ్రమైన ఆహారాన్ని తీసుకునేందుకు కృషి చేయాలన్నారు. అన్ని రకాల వైద్య సేవలు అందిస్తూ వైద్య రంగంలో పని చేస్తున్న ప్రతి ఒక్కరికి డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు.

అంబేద్కర్ విగ్రహావిష్కరణలో నాయకులు

నవతెలంగాణ-దోమ

మండల పరిధిలోని బ్రాహ్మణపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణలో అంబేద్కర్ సం ఘా నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, వ్యవసా య కార్మిక సంఘం తెలంగాణ రాష్ట్ర కార్య దర్శి ఆర్.వెంకటరమణ, జిల్లా కార్యదర్శి ఎం.వెంకటయ్య, కడుమూరు ఆనందం, కర్రే భరత్ కు మార్, ఎంఈఓ హరిచంద్ర, పెంటన్న, మాలి.విజయ్ కుమార్ రెడ్డి, హెచ్. సత్తయ్య, వెంకట్ సాలె టి బోర్ కృష్ణయ్య, అంబేద్కర్ యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బోయపల్లి సుధాకర్‌గౌడ్



నవతెలంగాణ-మంచాల

రాష్ట్రశాసన సభ ఎన్నికలకు ముందు కల్లుగీత కార్మికులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని కల్లుగీత కార్మికుల సంఘం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బోయపల్లి సుధాకర్‌గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేం ద్రంలో ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లా డుతూ.. గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమ స్యలపై కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చే యాలని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లికృష్ణారావుకు, బీసీ సంక్షేమశాఖ పొన్నం ప్రభాకర్‌కు గీతకార్మిక సంఘం రాష్ట్ర బృందం ఇప్పటికే రెండుసార్లు కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని, కానీ ఎలాంటి పురోగతి లేదన్నారు. ముఖ్యంగా వృత్తిలో ప్రమాదం వల్ల వందలాది మంది గీత కార్మికులు చెట్టుపై నుండి పడి చనిపోవడం జరిగిందనీ, వికలాంగులు జరుగుతుందని, ఇప్పటికే 520 మంది ప్రమా దానికి గురి అయ్యారని, వీరిలో 76 మంది చనిపో యారంటే ఎంత ప్రమాదమో అర్థం చేసుకోవచ్చని తెలిపారు. వీటి నివారణకు ఎలాంటి చర్యలూ చేప ట్టలేదని, టాడి కార్పొరేషన్ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం ఐఏఎస్ చొరవతో సేఫ్టీ రోప్ 2022లోనే రూపొందించి నప్పటికీ గత ప్రభుత్వం ఇవ్వ లేదని, ప్రస్తుత ప్రభుత్వం కూడా జాప్యం చేస్తుందన్నారు. 50 ఏండ్లు నిండిన ప్రతీ గీత కార్మికుడికి రూ.4 వేలు పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

మంచిరేవుల వార్డు ఆఫీసుల్లో ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ-గండిపేట్

నార్సింగి మున్సిపలిటీలోని మంచిరేవుల వార్డు ఆఫీసుల్లో ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. అదివారం చైర్ పర్సన్ మైలారం నాగ పూర్ణ చేతుల మీదిగా ప్రారంభించారు. పేదలు వైద్య శిబిరాన్ని సద్విని యోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంల్లో కౌన్సిలర్ పద్మావీరెడ్డి డాక్టర్లు, వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు.

ఆదిబట్ల సీఐటీయూ మున్సిపల్ కమిటీ సమావేశం

10 తేదీన వివిధ రంగాలా కార్మికుల కోరికల మేరకు నిరసన

నవతెలంగాణ-ఆదిబట్ల

ఆదిబట్ల మున్సిపల్ పరిధిలోని మంగల్ పల్లి గేట్ సమీపంలో ఆదిబట్ల సీఐటీయూ మున్సిపల్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మున్సిపల్ రంగం అనిల్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిగా ఆదిబట్ల మున్సిపల్ సీఐటీయూ కన్వీనర్ తులసిగారి నరసింహ హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ.. 10వ తేదీన కార్మికుల కోరికల దినం సందర్భంగా ప్రతీరంగం కార్మికులు ఆ రంగంలో నిరసనా కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో ఆటో, ట్రాన్స్‌పోర్ట్, మున్సిపల్ రంగాల వారు బాలరాజ్, జి గణేష్, ఎస్ రాము, టి దాసు, బాబు, జయ, సంతోష, లక్ష్మి నాగమణి పాల్గొన్నారు.



పరిగిలో దొంగల బీభత్సం

పరిగి : పరిగిలోని ఫీచర్స్ కాలనీలో శనివారం రాత్రి దొంగలు భీపత్సం సృష్టించారు. మొదట 5 ఇండ్లలోనే చోరీ జరిగింది అనుకున్నారు. కానీ మరో ఇంట్లో కూడా చోరీ జరిగినట్టు వెలుగులోకి వచ్చింది. ఆరో ఇంటిలో భారీగా చోరీ జరిగింది. తాళం వేసి ఉన్న జునియర్ కాలేజ్ లెక్చరర్ బందయ ఇంట్లోకి చొరబడిన దొంగలు భారీగా దోచుకున్నారు. బాధితులు చెప్పిన వివరాల ప్రకారం.. 15 తులాల బంగారం, 2 కిలోల వెండి, రూ.లక్షా 25 వేల నగదు చోరీ అయినట్లు తెలిపారు. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. క్లూస్ టీం ద్వారా అధికారులు ఆనవాళ్లు సేకరిస్తున్నారు.



పూర్వ విద్యార్థుల 'అపూర్వ కలయిక'

నవతెలంగాణ-యాచారం

యాచారం మండల పరిధిలోని మేడిపల్లి నక్కర్త జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1990-91 సంవత్సరంలో చదువుకున్న 10వ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కర్మఘాట్ సింధూర కన్వెన్షన్ హాల్లో ఆదివారం ఘనంగా జరిగింది. 33 సంవత్సరాల అనంతరం పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై సందడి చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పూర్వ విద్యార్థులు విద్యాబుద్ధులు చెప్పిన గురువులను పూలమాల లు వేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. వారి కుటుంబాలను ఒకరినొకరు అడిగి తెలుసుకున్నారు. వారు చదువుకున్న చిన్ననాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. మనలో ఎవరికీ ఆపద వచ్చిన అందరం ఐక్యతతో అండగా నిలబడుతామని వారు స్పష్టం చేశారు. చదువుకున్న రోజుల్లో గురువులందించిన సేవలు మరువలేనివని వారు కొనియాడారు. పూర్వ విద్యార్థులంతా ఒకరికి ఒకరు ఆలింగనం చేసుకొని ఆప్యాయతను చాటుకున్నారు. ఈ కార్యక్ర ॅమంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు డేరంగుల జంగయ్య, కందుకూరి రామచ ంద్రయ్య, గౌరవరం వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

'అంబేద్కర్ అందరివాడు'

నవతెలంగాణ-దోమ

భారత రాజ్యాంగం ద్వారా బడుగు, బలహీన వర్గాలకు హక్కులు కల్పించి, వారి అభ్యున్నతికి బాటలు వేసిన మహనీయుడు అంబేద్కర్ అని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి అవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నిమ్న జాతులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు రైతులు, కార్మికులు, మహిళలకోసం దేశ అభ్యున్నతికోసం యావత్ జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడనీ, ఆయన దళిత విముక్తితో పాటు భారతదేశ సర్వతోముఖాభివృద్ధికి పాటుపడిన దార్శనికుడనీ తెలిపారు. ఆర్థికవేత్త, న్యాయకోవిదుడు, విశిష్ట వ్యక్తిత్వం కలిగిన భారతమాత ప్రియ పుత్రుడు అంబేద్కర్ అని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అంబేద్కర్ సంఘాల నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



రేపు సహకార సంఘం ప్రత్యేక సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్

బాటసింగారం రైతు సేవ సహకార సంఘం ప్రత్యేక సమావేశం సంఘం చైర్మెన్ చేగూరి భరత్ కుమార్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించనున్నట్లు సంఘం ఇన్‌చార్జి మేనేజర్ రాకేష్ గౌడ్ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు.

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి

నవతెలంగాణ-శేరిలింగంపల్లి



నీట్ పరీక్ష అవకతవకలపై కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు మిద్దెల కుమార్ సాగర్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ..నీట్ పరీక్షల నిర్వహణలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని ఆరోపించారు. కేంద్రప్రభుత్వం లీకేజీకి పాల్పడిన దోషులను శిక్షించడంలో విఫలమైందని ఆరోపించారు. నీట్ పరీక్ష అవకతవకలపై విచారణ జరిపించి, వెంటనే ఆ పరీక్షలను రద్దు చేసి, దోషులను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు.



శిల్పారామంలో భరత నాట్య ప్రదర్శన

నవతెలంగాణ-శేరిలింగంపల్లి



మాదాపూర్‌లోని శిల్పారా మంలో నిర్వహించే వారాంత పు సాంస్కృతిక కార్యక్రమాల్లో భా గంగా ఆదివారం ఆర్కే 'ఎస్ కళా నిలయం గురువులు సుందరి ర విచంద్ర శిష్యబృందంచే భరత నాట్య ప్రదర్శన ఆధ్యంతం అల రించింది. నృత్తంజలి, గజానన యుతం, అలరిపు, పంచముఖి కౌతం, శబ్దం, వర్ణం, నర్సింహా కౌతం, భోశంభో, గోవర్ధన గిరిధారి, తక్కువేమి మనకు, అంబా శాంభవి, కళింగ తిల్లాన మొ దలైన అంశాలను నివేదిత, పావని, శ్రేయ, వరుని, ప్రవళిక, కిరణ్మయి, అద్విక, హాసిని, నిధి, అగర్త, గోద్విజ మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.



మెరుగైన వైద్యంతో పశు సంపదను పెంచుతాం

- పశువులకు ప్రభుత్వ పరంగా వైద్యం
- నార్సింగి పశువైద్యధికారి డాక్టర్ సయ్యద్ మున్నీర్దీన్

నవతెలంగాణ-గండిపేట్

నగర శివారుల్లో పశువులకు మెరుగైన వైద్య సేవలను అందిస్తూ పశు సంపదను పెంచుతామని నార్సింగి ప్రభుత్వ పశు వైద్యధికారి డాక్టర్ సయ్యద్ మున్నీర్దీన్ అన్నారు. జాతీయా డాక్టర్స్ డేను పురష్కరించున్ని ఆయన నవతెలంగాణతో మాట్లాడారు. రైతులకు నిత్యం అందుబాటుల్లో ఉంటూ పశువులకు మెరుగైన వైద్యం అందిస్తున్నట్టు తెలిపారు. కోళ్ల, మేకలు, గో్రెలు, గేదేలు, దూడలను, కుక్కలను పెంచుకునే రైతులకు ప్రభుత్వ పరంగా ఉంచితంగా సేవలను అందిస్తున్నట్టు తెలిపారు. ప్రభుత్వ పరంగా పశువుల కోసం అందిస్తున్న మందులను, వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాల ఉత్పత్తి పెరిగేందుకు, గో్రెలు, మేకలు, సంతానోత్పత్తికి టీకాలు వేస్తామన్నారు. కుక్కలు, పిల్లులు, గోర్లకు అంటు రోగాలను నివారించేందుకు వైద్య మందులిస్తామన్నారు. నార్సింగి మున్సిపాలిటీలోని వట్టినాగులపల్లి, ఖానాపూర్, గౌలిదొడ్డి, మంచిరేవుల, నార్సింగి, కోకాపేట్, మణికొండ మున్సిపాలిటీలోని నేక్నాంపూర్, పుప్పాల్‌గూడ, మణికొండ, బండ్లగూడ కార్పొరేషన్‌లోని కిస్మత్‌పూర్, హైదర్షాకోట్, హిమాయత్‌సాగర్, ఫీరంచెరువు, గంధంగూడ, బైగారిగూడ గ్రామాల్లో పశువులకు ప్రభుత్వ పరంగా ఉచితంగా వైద్యం చేస్తామన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. జాతీయా డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్లకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.













వ్యక్తిగత శుభ్రతతో రోగాలు దూరం

ఆర్ఎంపి (జీఎన్.యం) డాక్టర్ భాగ్యలక్ష్మి

నవతెలంగాణ-దోమ

సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలు ఎప్పటికప్పుడు వ్యక్తిగత శుభ్రతతోపాటు పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ సీజన్‌లో ఎక్కువగా వచ్చే వ్యాధులు మలేరియా, టైపాయిడ్, అతిసార, శ్వాసకోశ వ్యాధులతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటరన్నారని తెలిపారు. తగు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ఈ రోగాల నుంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. ఈ మూడు నెలల కాలం పాటు ప్రతి ఒక్కరూ కాచి చల్లార్చిన నీటిని తాగితే సగం రోగాలు దూరమవుతాయన్నారు. ఈ సీజన్‌లో అతిసార వచ్చిందంటే సంబంధిత రోగిని ఆస్పత్రికి తరలించాలన్నారు. ఎక్కువ రోజులు నిరసంగా ఉంటే మలేరియా, టైపాయిడ్‌కు దారి తీస్తుందన్నారు. ఈ వ్యాధుపట్ల ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకుంటే ఆరోగ్యాన్ని రక్షించుకోవచ్చునని తెలిపారు. ప్రజలు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు. డాక్టర్స్ డే సందర్భంగా వైద్యరంగంలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు ఆమె తెలిపారు.



చిన్నారుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటాం

- సీజనల్ వ్యాదులకు వైద్య సేవలు
- ఆందాని చిన్నారుల ఆస్పత్రి డాక్టర్ సతీష్‌కుమార్

నవతెలంగాణ-గండిపేట్

చిన్నారుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని ఆందాని ఆస్పత్రి డాక్టర్ సత్తీష్ అన్నారు. జాతీయ డాక్టర్స్ డేను పురస్కరించుకున్ని నవతెలంగాణతో ముచ్చటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య సేవలు అందిస్తున్న ప్రతి ఒక్కరికీ డాక్టర్ డే శుభాకాంక్షలు తెలుపుతూ చిన్నారులకు వైద్య సేవలు అందించడంలో ముందుంటామన్నారు. నగర శివారులోని నార్సింగి, మణికొండ మున్సిపాలిటీల్లో చిన్నారుల కోసం ప్రత్యేకంగా వైద్య సేవలను అందించేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. నార్సింగి, పుప్పాల్‌గూడ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన తమ ఆస్పత్రిల్లో 24 గంటల పాటు వైద్య సేవలను అందిస్తున్నట్టు తెలిపారు. నార్సింగిలోని హడ్స్‌లోని ఎస్ఆర్‌మోడల్ స్కూల్ పక్కన ఆందాని ఆస్పత్రిలో చిన్నారులకు వైద్యం అందిస్తున్నట్టు తెలిపారు. చిన్న పిల్లలకు, మహిళలకు సంబంధించి వైద్య సేవలు అందిస్తున్నట్టు తెలిపారు. చిన్నారులకు ఎలాంటి వ్యాధులు వచ్చిన తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందిస్తున్నట్టు తెలిపారు. ఉదయం నుంచి రాత్రి 9 గంటలకు అందుబాటులో ఉంటున్నట్టు తెలిపారు. చిన్నారులు ఎదుగుదల, పోషకాల లోపాలను పూర్తిగా నివారించేందుకు కృషి చేస్తామన్నారు. మహిళలకు ప్రత్యే వైద్య సేవలు అందిస్తున్నట్టు తెలిపారు. మహిళలకు గర్భిణి నుంచి డెలవరి అయ్యి వరకు వైద్య సేవలు అందిస్తున్నట్టు తెలిపారు. తల్లి, బిడ్డ క్షేమంగా ఉండేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. చిన్నారులకు ప్రత్యేకమైన వైద్య సేవలు అందిస్తున్నట్టు తెలిపారు. నార్సింగి, మణికొండ మున్సిపాలిటీలోని పుప్పాల్‌గూడ వైద్య సేవలను అందించేందుకు మరో ఆస్పత్రిని ఏర్పాటు చేశామన్నారు. వచ్చిన రోగులకు అన్ని వసతులను కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. చుట్టు పక్కల గ్రామాల నుంచి మెరుగైన వైద్య కోసం తమ ఆస్పత్రికి వస్తున్నట్టు తెలిపారు. కోకాపేట్, మంచిరేవుల, నార్సింగి, ఖానాపూర్, వట్టినాగులపల్లి, నేక్నాంపూర్, మణికొండ శంకర్‌పల్లి మండలం నుంచి తమ ఆస్పత్రికి వైద్యం కోసం వస్తున్నట్టు తెలిపారు.



అపూర్వ హాస్పిటల్‌లో మెరుగైన సేవలు



- డాక్టర్ అంబ ప్రసాద్

నవతెలంగాణ-పరిగి

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని డాక్టర్ అంబ ప్రసాద్ అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా నవతెలంగాణతో ఆయన మాట్లాడారు. చిన్నారుల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ప్రస్తుతం వర్షం కాలంలో సీజన్ వాయువులు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఇంటి పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. బయటికి వెళ్లి వచ్చినప్పుడల్లా చేతిలోన శుభ్రంగా కడుకోవాలని సూచించారు.

ఆస్తమా పేషెంట్లు వర్షాకాలంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి. వర్షం పడేటప్పుడు గాని చల్లగా ఉన్నప్పుడు బయట తిరగకూడదని సూచించారు. చిన్నపిల్లలు, పెద్దలు వేడి నీళ్ల తీసుకోవాలని అన్నారు. ముఖ్యంగా ఇంటి పరిసర ప్రాంతాల్లో మురుగునీరు నిలవకుండా చూసుకోవాలని తెలిపారు. వర్షాకాలంలో విష జ్వరాలు ఎక్కువగా ప్రబలే అవకాశం ఉంది కాబట్టి తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

పరిగి పట్టణ కేంద్రంలో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఉద్దేశంతో అధునాతన సౌకర్యాలతో బహార్‌పేట్‌లోని విజ్ఞాన్ జూనియర్ కళాశాల పక్కన అపూర్వ హాస్పిటల్ ఏర్పాటు చేశామని తెలిపారు. మా హాస్పిటల్‌లో హెర్నియా, హైడ్రోసిల్, ఫైల్స్, ఫిషర్, అపెండిక్స్, గల్ బ్లాడర్లో రాళ్ళు, కణతలు, అల్సర్, గ్యాంగ్రీన్, డయాబెటిక్ ఫూట్, వారికోస్ వెయిన్స్, సున్నతి ఆపరేషన్, యాక్సిడెంట్, ట్రామాకేర్ వంటి సేవలందిస్తున్నాం. ముఖ్యంగా డయాలసిస్‌కు సంబంధించి రక్తం శుభ్రం చేసేందుకు ఏ-వి ఫిస్టులా లాంటి ప్రత్యేక సౌకర్యాలు ఉన్నాయి. దీర్ఘకాలిక గాయాలకు ప్రత్యేక చికిత్స అందిస్తాం. చిన్నారులకు ప్రత్యేక వైద్య సేవలు అందిస్తున్నాం. పుట్టిన ఆరు నెలల వరకు పిల్లలకు తల్లిపాలు పట్టించాలని తెలిపారు. ఆరు నెలల తర్వాత ఉగ్గు, పండ్లు సోనా, పప్పు వంటి పోషక విలువలతో కూడిన ఆహారం అందించాలని తెలిపారు. చిన్నపిల్లలకు టీ తాగించకూడదు, బయటి ఆహారం పెట్టకూడదు అన్నారు. సీజన్ వ్యాధులు ప్రబలకుండా దోమతెరలు వాడాలని అన్నారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో చెత్తాచెదారం లేకుండా చూసుకోవాలని తెలిపారు. వర్షాకాలంలో నిమోనియా వంటివి రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి. చల్లటి ఆహార పదార్థాలు తీసుకోకూడదు. ప్రాణాయామం వంటి వ్యాయామాలు కూడా చేయాలని ఆయన సూచించారు.

సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



- 24 గంటలు అందుబాటులో ఉంటాం
- డాక్టర్ చంద్రకాంత్

నవతెలంగాణ-పరిగి

ప్రస్తుతం వర్షాకాలంలో సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ చంద్రకాంత్ అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా ఆయన నవతెలంగాణతో మాట్లాడారు..

నేటి ఆధునిక ప్రపంచంలో ప్రజలు ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవడం లేదని అన్నారు. దీనితో ప్రతి ఒక్కరూ ఏదో ఒక వ్యాధి బారిన పడుతున్నారని తెలి పారు. ఎప్పుడు ఏం జరుగుతుందో తెలి యని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం వర్షాకాలం కాబట్టి డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి విష జ్వరాలు ఎక్కువగా ప్రబలే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. కాబట్టి ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వర్షాకాలం లో వేడి నీరు తీసుకోవాలని తెలిపారు. పౌష్టిక విలువలతో కూడిన ఆహారం తినాలని అన్నా రు. తమ హాస్పిటల్లో అన్ని రకాల వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. 24 గంటలు అందుబాటు లో ఉంటూ ప్రజలకు సేవలు అందిస్తున్నామని అన్నారు. ముఖ్యంగా బీపీ, షుగర్, పక్షవాతం, తదితర వ్యాధులకు వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. పిల్లల ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలి. చిన్నపిల్లల ను వర్షాకాలంలో బయటికి పంపించకూడదని అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా వైద్యరంగంలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు.

అందరికీ నాణ్యమైన వైద్యం అందించడమే ప్రథమ కర్తవ్యం



- ఆరోగ్య విషయంపై అనవసరమైన ఖర్చు తగ్గించాలి
- మా శారద హాస్పిటల్స్ డైరెక్టర్ కొప్పుల రాజశేఖర్‌రెడ్డి

డాక్టర్ వృత్తి అన్నింటిలో ప్రధానమైందని, ప్రజలకు సేవ చేసుకునే అవకాశం దొరకడం అదృష్టంగా భావించి సేవలందిస్తున్నామని మా శారద హాస్పిటల్స్ డైరెక్టర్ కొప్పుల రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. డాక్టర్స్ డే సందర్భంగా ఆయన నవతెలంగాణతో మాట్లాడారు..

నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

ప్రజలకు నాణ్యమైన అనుకూలమైన వైద్యం అందించడమే ప్రథమ కర్తవ్యంగా కృషి చేస్తున్నామని ప్రజలు ఆరోగ్య విషయంలో అవగాహన పెంచుకొని దినచర్యను సక్రమమైన రీతిలో నడిపించి సంపూర్ణమైన ఆరోగ్యాన్ని సాధించాలని ఆయన అన్నారు. అనారోగ్య విషయంలో అనవసరమైన ఖర్చులు తగ్గించడమే ప్రథమ కర్తవ్యంగా పనిచేస్తున్నామని ఒక రైతు పంటలో పెట్టుబడి పెడితే అతనికి ఎంతో కొంత లాభం చేగురుతుందని కానీ అనారోగ్య విషయంలో అనవసరమైన డబ్బులు ఖర్చు పెడితే వధా అయ్యి ప్రజలు మరింత ఆర్థికంగా నష్టపోతారని వారన్నారు. మెడిసినే కాకుండా యోగ నేచర్ క్యూర్ డైట్ ఇతర విషయాలు కూడా ప్రజలకు తెలియజేసి అవగాహన కల్పిస్తున్నామని వారు తెలిపారు.

ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలి

- గర్భిణులు డాక్టర్ సూచన మేరకు నడుచుకోవాలి
- సాయి నీరజ హాస్పిటల్ డాక్టర్ ఎస్. నీరజ



ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని తాండూరులోని సాయి నీరజ హాస్పిట ల్ డాక్టర్ ఎస్.నీరజ తెలియజేశారు. డాక్టర్స్ డే సందర్భంగా ఆమె నవతెలంగాణ ప్రతినిధితో మాట్లాడారు..

నవతెలంగాణ-తాండూరు

ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. గర్భిణీ స్త్రీలు ప్రతిరోజూ ఆహారంలో ఆకుకూరలు రెండు అరటి పండ్లు కోడిగుడ్డు రెండు గ్లాసుల పాలు ఉండే విధంగా చూసుకోవాలన్నారు. ఏడవ నెల నుంచి ప్రతి రెండు వార్లకోసారి డాక్టర్ వద్ద పరీక్ష చేయించుకోవాలన్నారు. ప్రతిరోజూ మధ్యాహ్నం తప్పనిసరిగా రెండు గంటలు విశ్రాంతి తీసుకోవాలన్నారు. నాలుగు నెలల నుండి ప్రతీరోజు ఐరన్ కాల్షియం బి కాంప్లెక్స్ మాత్రలు తీసుకోవాలన్నారు. నాలుగు వారాల తేడాలో రెండు టీటీ ఇంజక్షన్లు తీసుకోవాలన్నారు. బరువైన పనులు చేయరాదన్నారు. మలబద్ధకం సమస్య రాకుండా చూసుకోవాలన్నారు. ఎత్తు మడమల చెప్పులు వేసుకో రాదన్నారు. దూర ప్రాణాలు కూడా చేయరాదన్నారు. గర్భిణీ సమయంలో పొత్తికడుపులో నొప్పి, రక్తస్రావము, ఉమ్మి నీరు పోవుట, బిడ్డ కదలికలాగిపోవుట, జ్వరం, తలనొప్పి, దృష్టి లోపం ఏర్పడినట్లు ఉంటే వెంటనే డాక్టర్లను సంప్రదించాలన్నారు. తమ ఆస్పత్రిలో నవీన పద్ధతిలను ఉపయోగించి కాన్పులను సులభంగా చేస్తామన్నారు. సంతాన సాఫల్య కేంద్రం అల్ట్రా సౌండ్ స్కానింగ్ సదుపాయం ఉంటుందన్నారు. గర్భిణీ సంచికి సంబంధించిన అన్ని రకాల ఆపరేషన్లు తమ ఆస్పత్రిలో చేస్తామన్నారు. అదే విధంగా డయాబెటిక్ వైద్య సేవలు, జనరల్ వైద్య సేవలు తమ ఆస్పత్రిలో సదుపాయం ఉందన్నారు. జాగ్రత్తలు తీసుకోవడం ద్వారానే ఆరోగ్యాలను రక్షించుకోవడం సాధ్యమవుతుందన్నారు. కోసం ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించి ఆరోగ్యంగా ఉండాలన్నారు.

ఆరోగ్యమే మహాభాగ్యం



- డాక్టర్ వి.నర్సింలు

నవతెలంగాణ-పరిగి

ప్రజలు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని డాక్టర్ వి.నర్సింలు అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా ఆయన నవతెలంగాణతో మాట్లాడారు. ప్రస్తుత కాలంలో ప్రజలు ఆరోగ్యంపై దృష్టి పెట్టడం లేదని తద్వారా నిత్యం అనారోగ్యానికి గురవుతున్నారని అన్నారు. 24 గంటలు అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవ చేయాలని ఉద్దేశంతో పరిగి పట్టణ కేంద్రంలోని కొడంగల్ రోడ్‌లో త్రినేత్ర హాస్పిటల్ ఏర్పాటు చేసి వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం వర్షాకాలం కాబట్టి ప్రజలు సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. బయటి ఆహారం తీసుకోకూడదని, వీలైనంతవరకు పోష్టిక ఆహారం తీసుకోవాలని సూచించారు. తమ హాస్పిటల్లో అన్ని రకాల వైద్య సేవలు అందిస్తున్నామని అన్నారు. గత రెండు సంవత్సరాలుగా డయాబెటాలజీ ఏర్పాటు చేసి వైద్య సేవలు అందిస్తున్నామని అన్నారు. డయాబెటిక్‌ను కంట్రోల్ చేసి, దాని నుంచి వచ్చే సమస్యలను పరిష్కరిస్తున్నామని తెలిపారు. మూత్రం ఎక్కువగా రావడం, తల తిప్పడం, దాహం వేయడం, ఆకలి వేయకపోవడం, బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే ప్రదించాలని తెలిపారు. షుగర్ వ్యాధి కంట్రోల్ ఉండకపోతే పక్షవాతం, కాళ్లకు పుండు ఏర్పడడం, అంగస్తంభవ సమస్యలు, గుండె జబ్బులు, చూపు దెబ్బ తినడం, కిడ్నీలు పాడవడం వంటి సమస్యలు వస్తావని తెలిపారు. ప్రజలు దీని పట్ల అప్రమత్తంగా ఉండాలని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.



ఆరోగ్యమే మహాభాగ్యం

- దంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి
- జంక్, ఫాస్ట్ ఫుడ్ తీసుకోవద్దు
- కెవిఆర్ డెంటల్ ఆస్పత్రి ప్రముఖ వైద్యురాలు డాక్టర్ కే.సౌజన్య



ఆరోగ్యమే మహాభాగ్యం. మానవ దైనాందిన చర్యలో దంతాల పాత్ర ప్రముఖం. దంతాలు మనిషి అందాన్ని రెట్టింపు చేస్తాయి. మన ఆహార అలవాట్లతోనే దంత సమస్యలను కొని తెచ్చుకుంటున్నాము. ఆహారం చేసిన తరువాత దంతాలను సరిగ్గా శుభ్రపరుచుకోకపోవడం వలన ఆహారం పళ్ళ మధ్యలో ఇరుక్కొని పంటి సమస్యలను ఎదుర్కొంటున్నాం. ముఖ్యంగా చిన్న పిల్లలు చాక్లెట్లు, ఐస్ క్రీములు, జంక్ ఫుడ్, ఫాస్ట్ ఫుడ్ లకు అలవాటు పడి దంతాలను పాడు చేసుకుంటున్నారు. ఆరోగ్యకరమైన దంతాలకై ఎలాంటి ఆహార పదార్థాలు భుజించాలని శంషాబాద్ లోని కెవిఆర్ డెంటల్ ఆస్పత్రి ప్రముఖ వైద్యురాలు డాక్టర్ కే.సౌజన్య తెలిపారు. డాక్టర్ డే సందర్భంగా ఆమె నవతెలంగాణతో ఆమె మాట్లాడారు. ఇతర విషయాలు ఆమె మాటల్లోనే తెలుసుకుందాం.

నవతెలంగాణ-కొత్తూరు

డాక్టర్స్ డే సందర్భంగా ముందుగా మీకు డాక్టర్స్ డే శుభాకాంక్షలు..

ధన్యవాదాలు.. నిరంతరం ప్రజా సేవలో ఉంటూ రోగులకు చికిత్స అందిస్తున్న వైద్యులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, ప్రజలకు డాక్టర్స్ డే శుభాకాంక్షలు.



మీ కుటుంబ నేపథ్యం ఏంటి. ఈ వృత్తిలోకి రావడానికి మీ కుటుంబ సహకారం ఎలా ఉండేది?

మాది పూర్తిగా వ్యవసాయ కుటుంబం. రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలంలోని చర్లగూడెం మా స్వగ్రామం. నాన్న కే.వెంకటేశ్వర్ రెడ్డి, అమ్మ స్వర్ణలత, తమ్ముడు హరీశ్వర్‌రెడ్డి. వ్యవసాయమే జీవనాధారంగా భావించే పేద కుటుంబంలో జన్మించాను. వ్యవసాయం చేస్తూనే మా చదువు పట్ల నాన్న ప్రత్యేక శ్రద్ధ తీసుకునేవారు.

పూర్తిగా మీ విద్యాభ్యాసం ఎక్కడ కొనసాగింది?

ప్రాథమిక విద్య షాబాద్‌లో, హై స్కూల్ విద్యాభ్యాసం సంఘం లక్ష్మీబాయి రెసిడెన్షియల్ స్కూల్ వికారాబాద్‌లో పూర్తి చేశాను. పదవ తరగతిలో మంచి మార్కులు రావడంతో అప్పటి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సహకారంతో శ్రీ చైతన్య కాలేజీలో ఇంటర్మీడియట్ పూర్తి చేశాను. అనంతరం ఎంసెట్‌లో మంచి ర్యాంకు రావడంతో వికారాబాద్‌లోని శ్రీ సాయి డెంటల్ కాలేజీలో బీడీఎస్ పూర్తి చేశాను. తదుపరి వివాహం జరిగాక భర్త నరేందర్ రెడ్డి సహకారంతో ఎండీఎస్ పూర్తిచేసి శంషాబాద్‌లో కె.వి.ఆర్ డెంటల్ కేర్ ఆస్పత్రిని సొంతంగా నిర్వహిస్తున్నాను.

మీ డెంటల్ ఆస్పత్రిలో ఎలాంటి చికిత్స అందిస్తున్నారు వసతులు ఏంటి?

మా క్లినిక్‌లో ప్రధానంగా జనరల్ చెకప్, క్లీనింగ్ పాలిషింగ్, రూట్ కెనాల్ చికిత్స, దంతాలను తొలగించడం, అమర్చడం, ఇంప్లాంట్స్ జ్ఞాన దంతాలను తొలగించడం లాంటి చికిత్సలను అందిస్తు న్నాం. 24 గంటలు రోగులకు అందుబాటులో ఉండి చికిత్స అందిస్తున్నాం.

దంతాలు ఊడిపోవడానికి కారణాలు దానివల్ల కలిగే సమస్యలు?

ముఖ్యంగా పళ్ళు పోవడానికి జంక్ ఫుడ్, ఫాస్ట్ ఫుడ్, గుట్కా, స్మోకింగ్ లాంటి చెడు అలవాట్ల వల్ల దంతాలు దెబ్బతినే అవకాశం ఉంది. ఒక దశలో ఎలాంటి చెడు అలవాట్లు లేకపోయినా పళ్ళు పుచ్చిపోయే అవకాశం ఉంది. మనం తీసుకునే ఆహారం చాక్లెట్లు, స్వీట్స్ వల్ల పళ్ళు పుచ్చిపోతాయి. రాత్రి భోజనం చేసిన తర్వాత షుగర్‌తో పాలు తాగడం, పడుకునే ముందు బ్రష్ చేసుకోకుండా పడుకోవడం వలన కూడా పళ్ళు పుచ్చిపోయి ఊడిపోయే ప్రమాదం ఉంది.

చిన్నపిల్లల్లో ఎలాంటి దత్త సమస్యలు వస్తాయి?

ముఖ్యంగా చిన్నపిల్లల్లో పాల దంతాలు పుచ్చిపోతాయి అనేది గుర్తుంచుకోవాలి. పాల దంతాలు పుచ్చిపోవడానికి ప్రధాన కారణం జంక్ ఫుడ్, చాక్లెట్లు, బిస్కెట్స్, కేక్స్, ఐస్ క్రీమ్ తిన్న తర్వాత పళ్ళు శుభ్రం చేసుకోకపోవడం పడుకునే ముందు పాలపీక ఎక్కువసేపు నోట్లో పెట్టుకోవడం వలన వారిలో పల్ల సమస్యలు వస్తుంటాయి. చిన్నపిల్లల్లో ఇలాంటి సమస్యలు కనిపించిన వెంటనే అశ్రద్ధ వహించకుండా దంత వైద్యులను సంప్రదించి చికిత్స తీసుకోవడం మంచిది. పాల దంతాలకు చికిత్స చేయించుకోకపోతే శాశ్వత దంతాలు సరైన స్థానంలో వచ్చే అవకాశం ఉండదు.

పళ్ళు తోమేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏంటి?

బ్రష్ చేసేటప్పుడు గట్టిగా తోమితే పళ్ళు తెల్లగా అవుతాయని అనుకుంటారు. ఎక్కువ ఫోర్సుతో ఎప్పుడు బ్రష్ చేయకూడదు. మూడు నాలుగు నిమిషాలు బ్రష్ చేస్తే సరిపోతుంది. మనం వాడే బ్రష్ మృదువైనదిగా ఉండాలి. భోజనం చేసిన వెంటనే బ్రష్ చేయరాదు. కనీసం 30 నిమిషాల తర్వాత బ్రష్ చేసుకోవాలి. రోజుకు రెండుసార్లు బ్రష్ చేయడం మంచిది. పళ్ళు తోముకోవడానికి ఎంతైతే ప్రాధాన్యతనిస్తామో నాలుకను శుభ్రపరచుకోవడానికి అంతే ప్రాధాన్యత నివ్వాలి.



పిల్లల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

- డాక్టర్ శిల్పిక

పిల్లల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు వహించాలని డాక్టర్ శిల్పిక అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా ఆమె నవతెలంగాణతో మాట్లాడారు.. ముందుగా అందరికీ డాక్టర్స్ శుభాకాంక్షలు తెలిపారు.

నవతెలంగాణ-తాండూరు

పిల్లల ఆరోగ్యం పట్ల తల్లీదండ్రులు నిరంతరం తగు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా పిల్లలు ఆరోగ్యంగా ఎదుగుతారన్నారు. పిల్లలు పుట్టిన వెంబడి తల్లీపాలు పట్టించడం ద్వారా పిల్లల్లో రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. పిల్లలు పుట్టిన వెంబడే తప్పని సరిగా తల్లీపాలు తాగించాలన్నారు. డాక్టర్ల సలహాలు, సూచనలు పాటించడం ద్వారా పిల్లకు రోగాలు దరిచేరకుండా ఉంటాయన్నారు. పిల్లల పట్ల తల్లీదండ్రులు నిరంతరం జాగ్రత్తగా చూసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. 5 సంవత్సరాల వరకు పిల్లలను కంటికి రెప్పలా కాపాడుకోవాలన్నారు. వర్షాకాలంలో వ్యక్తిగత శుభ్రత, పరిసరాల శుభ్రంగా ఉంచాలన్నారు. తల్లీ ఆరోగ్యంగా ఉన్నప్పుడే బిడ్డ కూడా ఆరోగ్యంగా ఎదిగేందుకు అవకాశం ఉందన్నారు. తల్లితండ్రులు తమ పిల్లల పట్ల శ్రద్ధ వహించాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



పిల్లల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలి



చిన్నారులకు వైద్య సేవలు అందించడంలో ముందుంటామని డాక్టర్ అభిలాష్ అన్నారు. డాక్టర్స్ దే సందర్భంగా నవతెలంగాణతో ఆయన మాట్లాడారు.. ప్రజలందరికీ డాక్టర్స్ దే శుభాకాంక్షలు తెలిపారు.

నవతెలంగాణ-పరిగి

- డాక్టర్ అభిలాష్

పరిగి పట్టణ కేంద్రంలోని మార్కెట్ రోడ్‌లో చిన్నారులకు వైద్య సేవలను అందించాలని ఉద్దే శంతో అమ్మ క్లినిక్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. 24 గంటలు అందుబాటులో ఉంటూ, మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని అన్నారు. ముఖ్యంగా చిన్నారులకు ప్రత్యేక వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా స్త్రీలు, గర్భిణీలకు, పిల్లలు కానీ వారికి కూడా ప్రత్యేక చికిత్స అందిస్తున్నామని అన్నారు. పుట్టిన పిల్లలకు వెంటనే మురుగు పాలు తాగించాలని సూచించారు. ఆరు నెలల తర్వాత ఉగ్గు తినిపించాలని అన్నారు. సంవత్సరం పూర్త యిన తర్వాత పిల్లలకు పౌష్టిక విలువలతో కూడిన ఆహారం అందించాలని, పండ్లు, కూర గాయలు, ఆకుకూరలు, గుడ్లు వంటివి అందించాలని తెలిపారు. చిన్నారుల వయసును బట్టి బరువు ఉండేలా చూసుకోవాలని తెలిపారు. వర్షాకాలంలో చిన్నారులకు వేడి నీళ్ల అందించాలని, విష జ్వరాలు ప్రబల కుండా దోమతెరలను ఏర్పాటు చేయాలని సూచించారు. సీజన్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచిం చారు. వ్యక్తిగత పరిశు భ్రతను పాటిస్తూ ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. ముఖ్యంగా చిన్నారుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు.

వ్యక్తిగత శుభ్రతతో రోగాలు దూరం



వ్యక్తిగత, పరిసరాల శుభ్రతతో అంటువ్యాధులను దూరం చేయవచ్చని శ్రీ బాలజీ నర్సింగ్ హెూమ్ ఆస్పత్రి డాక్టర్ సంపత్‌కుమార్ అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా ఆయన నవతెలంగాణతో మాట్లాడారు..

నవతెలంగాణ-తాండూరు

- డాక్టర్ సంపత్‌కుమార్



సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలు ఎప్పటికప్పుడు వ్యక్తిగత శుభ్రతతోపాటు పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకో వాలన్నారు. ఈ సీజన్‌లో ఎక్కువగా వచ్చే వ్యాధులు మలేరియా, టైపాయిడ్, అతిసార, శ్వాసకోశ వ్యాధులతో ప్రజలు ఇబ్బందులు ఎదు ర్కొంటరన్నారు. తగు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ఈ రోగాల నుండి ఆరోగ్యాన్ని కాపాడు కోవచ్చన్నారు. ఈ మూడు నెలల కాలం పాటు ప్రతీ ఒక్కరూ కాచీ చల్లార్చిన నీటిని తాగితే సగం రోగాలు దూరమవుతాయన్నారు. ఈ సీజన్‌లో అతీసార వచ్చిందంటే సంబంధిత రోగిని ఆస్పత్రికి తరలించాలన్నారు. సకాలం లో చికిత్స అందకుంటే రోగి మృతి చెందే అవకాశాలు ఉంటాయన్నారు. అందుకోసం ప్రజలు అతిసార వ్యాధి పట్ల జాగ్రత్త వహిం చాలన్నారు. ఎక్కువ రోజులు నిరసంగా ఉంటే మలేరియా, టైపాయిడ్‌కు దారి తీస్తుంద న్నారు. ఈ రెండు వ్యాధులు కూడా ప్రాణాంతకంగా పరిగణిస్తున్నట్టు తెలిపారు. ఈ వ్యాధుపట్ల ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకుంటే ఆరోగ్యాన్ని రక్షించుకోవచ్చాన్నారు. అందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు.



5న కలెక్టరేట్ ఎదుట జరిగే ధర్నాను జయప్రదం చేయండి

- వీహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు
- వెంటనే వికలాంగులకు రూ.6 వేల పింఛన్ అమలు చేయాలి
- 6 నెలలు గడుస్తున్న మాటను మరిచిన కాంగ్రెస్ ప్రభుత్వం

నవతెలంగాణ-యాచారం

5 తేదీన జరిగే కలెక్టరేట్ కార్యాలయం ఎదుట జరిగే వికలాంగుల ధర్నాను జయప్రదం చేయాలని వీహెచ్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కాళ్ళ జంగయ్య కోరారు. ఆదివారం మండల కేంద్రంలో ఉన్న వికలాంగుల భవనంలో వీహెచ్పీఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జంగయ్య మాట్లాడుతూ..అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని తెలిపారు. వికలాంగులందరికీ నెలకు రూ.6 వేల పింఛన్ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పడి 6 నెలలు గడుస్తున్నా పింఛన్ల మాట ఎత్తడం లేదని విమర్శించారు. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు రూ.4 వేల పింఛన్ పెంచుతామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పి గుర్తు చేశారు. ప్రభుత్వ తీరును నిరసిస్తూ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు 5 తేదీన కలెక్టరేట్ల ముందు వేలాదిమంది ఆసరా పింఛన్‌దారులతో ధర్నా నిర్వహిస్తామని పేర్కొన్నారు. జులై 6 నుంచి 16వ తేదీ వరకు మండల కేంద్రాల్లో నిరవధిక దీక్షలు చేపట్టి సీఎం రేవంత్ రెడ్డి ఇల్లు ముట్టడిస్తామని హెచ్చరించారు. కలెక్టరేట్ ఎదుట జరిగే ఆసరా పింఛన్‌దారుల ధర్నాకు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని జంగయ్య తెలియజేశారు. కార్యక్రమంలో వీహెచ్పీఎస్ నాయకులు మహమ్మద్ సలీం, యాచారం జంగయ్య, కొమ్ము రాములు, శ్రీనివాస్, హథీరాం, దశరథ, మల్లేష్, బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

'రేపు దేవాదాయ ధర్మాదాయశాఖ భూములు కౌలు చేసుకునేందుకు బహిరంగ వేలం'

నవతెలంగాణ-దోమ

మండల పరిధిలోని దొంగఎంకే పల్లి గ్రామంలోని దేవాలయానికి సంబంధించిన భూమి రైతులకు కౌలు చేసుకునేందుకు బహిరంగ వేలం వేస్తున్నామని, 24/07/2024 నుంచి 31/05/2026 తేదీ వరకు భూమి సాగు చేసుకొనుటకు తేది: 2-7-2024 మంగళవారం ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం వేస్తున్నారు. భూమి సాగుకాలం 2 ఏండ్ల కాలపరిమితితో ఉంటుందని దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్యనిర్వాహణాధికారి జి.సుధాకర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ భూమి గూడూరు గ్రామంలో సర్వేనెంబర్ 66. (14ఎకరాలు) సర్వేనెంబర్ 135 (10 ఎకరాల 32 గుంటలు) సర్వేనెంబర్ 173 (20 ఎకరాల 17 గుంటలు) సర్వే నెంబర్ 174 (38 గుంటలు) ఉందని జి సుధాకర్ తెలిపారు. ఈ వేలానికి రూ.10 వేలు డిపాజిట్ చేయాల్సి ఉందని తెలిపారు. అందరూ సకాలంలో హాజరై వేలంలో పాల్గొనాలని కార్యనిర్వాహణాధికారి తెలిపారు.

బీ అలర్ట్...!

- విద్యుత్ స్తంభాలు.. విష సర్పాలు.. విష జ్వరాలు..
- వర్షాకాలంలో పొంచి ఉన్న ప్రమాదాలు
- అలర్ట్ గా ఉండాలంటున్న అధికారులు
- విద్యుత్ స్తంభాలను తాకరదు
- విద్యుత్ ఏఈ సాయి కృష్ణ



వర్షాకాలం రానే వచ్చింది. ఓ పక్క రైతులు సంతోషపడుతున్న వర్షాలతో పాటు ప్రమాదాలు సైతం పొంచి ఉన్నాయి. విద్యుత్ స్తంభాలు.. విష జ్వరాలు.. విష సర్పాలు.. గుంతకాడి నక్కల కాచుకొని ఉన్నాయి. వీటికి చిన్న, పెద్ద అంటూ తారతమ్యం ఏమీ ఉండదు. అందరూ జాగ్రత్త పడాల్సిందే! ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు, రైతన్నలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలంటున్నారు ప్రభుత్వ అధికారులు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు కాచుకొని ఉంటాయి. పొలం గట్లల్లో, గడ్డివాముల్లో విష సర్పాలు కాచుకొని ఉంటాయి. విద్యుత్ షాక్ లతో రైతన్నలు ప్రమాదాల బారిన పడే అవకాశాలు ఉన్నాయి. చిన్నారుల పాఠశాలలకు వెళ్లే సమయంలో రోడ్డుపై ఉన్న స్తంభాలతో విద్యుత్ ప్రమాదాల బారిన పడతారు. కలుషిత నీరు, దోమల కారణంగా విష జ్వరాలు సోకే ప్రమాదం ఉంది. వైద్య ఆరోగ్యశాఖ అందుకు కావలసిన మందులను సిద్ధం చేసుకుని సీజనల్ వ్యాధులను ఎదుర్కోవడానికి వైద్య సిబ్బంది సిద్దంగా ఉన్నారు.

నవతెలంగాణ-కొత్తూరు

వర్షాకాలంలో వాంతులు, విరేచనాలు, డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ లాంటి విష జ్వరాలు సోకే ప్రమాదం ఎక్కువగా ఉంది. అందుకు సంబంధించిన మందులను ప్రభుత్వం సబ్ సెంటర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అందుబాటులో ఉంచింది. వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే ఏ మాత్రం నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించి తగిన చికిత్స తీసుకోవాలని డాక్టర్లు సూచిస్తున్నారు.

కలుషిత ఆహారంతో టైఫాయిడ్...

కలుషిత ఆహారం కలుషిత నీరు తీసుకోవడం వలన టైపాడ్ సోకే ప్రమాదం ఉంది. తీవ్ర జ్వరం, తలనొప్పి, వాంతులు, విరేచనాలు, కడుపులో నొప్పి లాంటి లక్షణాలు టైఫాయిడ్‌లో కనిపిస్తాయి. పరిశుభ్రమైన ఆహారం, వేడి చేసిన నీళ్లు తాగడం, ఇంటి పరిసరాలు శుభ్రం చేసుకోవడంతో ఈ వ్యాధికి చెక్ పెట్టవచ్చని మండల వైద్యాధికారి హరికిషన్ తెలిపారు.

విష జ్వరాలు నియంత్రలకు వైద్యుల సూచనలు...

మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా లాంటి రోగాలు దోమలతో వ్యాప్తి చెందుతాయి. నియంత్రణకు పరిసరాల పరిశుభ్రత, రోడ్లపై గుంతలు, ఇంటి చుట్టు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. ఎక్కడపడితే అక్కడ నీళ్లు తాగకుండా తాగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ఇంటి నుంచి నీళ్లను క్యారీ చేయడం మంచిది. వేడి చేసి చల్లార్చిన నీరు త్రాగడం మరింత మంచిది. బయట భోజనానికి దూరంగా ఉండాలి. సామూహికంగా వాంతులు, విరేచనాలు, జ్వరాలు ప్రబలితే వెంటనే సమీపంలోని ప్రభుత్వ వైద్యులను సంప్రదించి తగిన చికిత్స తీసుకోవాలి.

సమతుల ఆహారం మేలు... వైద్యులు...

వర్షాకాలంలో ఇన్ఫెక్షన్లు సోకే ప్రమాదం ఉంది. ఈ సమయంలో విష జ్వరాలు దాడి చేస్తుంటాయి. రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు త్వరగా వీటి బారిన పడుతుంటారు. సమతుల ఆహారం తీసుకోవడంతో రోగనిరోధక శక్తి పెంపొందుతుందని డాక్టర్లు చెబుతున్నారు. ముఖ్యంగా రోగ నిరోధక శక్తిని పెంపొందించేందుకు ప్రతిరోజూ మనం తీసుకునే ఆహారంలో సమతుల ఆహారం ఉండేలా చూసుకోవాలి. గుడ్లు, చేపలు, పాలు, చికెన్, జొన్న రొట్టె, రాగి జావా, జొన్న జావా, డ్రై ఫ్రూట్స్, వివిధ రకాల పండ్లు, పండ్ల రసాలు, తాజా ఆకుకూరలు, పప్పులు, మిరియాల రసం ఉండేలా చూసుకోవాలి. ఆకుకూరలు ఎప్పటికప్పుడు తాజాగా ఉండే విధంగా చూసుకుని శుభ్రంగా కడుక్కొని వాడుకోవాలి. మనం తినే కూరల్లో పసుపు వెల్లుల్లి అల్లం లాంటివి విధిగా వాడుకోవాలి.

రైతులు అప్రమత్తంగా ఉండాలి



వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదాలు ఎక్కువగా జరుగుతుంటాయి. రైతన్నలు బోరు బావుల దగ్గర చుట్టుముట్టు శుభ్రంగా ఉంచుకొని విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. విద్యుత్ వైర్లను స్టార్టర్లను తడి చేతులతో తాకరాదు. అవసరమైతే గ్లౌజులను ధరించాలి. చిన్నారులు పాఠశాలకు వెళ్లే సమయంలో విద్యుత్ స్తంభాలను తాకకుండా దూరం నుంచి వెళ్లాలి. పాఠ శాల ఆవరణలో ఉన్నటువంటి ట్రాన్స్‌ఫార్మర్ల దగ్గర కంచె గాని ముల్ల కంచెను ఏర్పాటు చేయడం. గృహిణులు బట్టలను ఐరన్ తాడుపై వేలాడదీయకుండా ప్లాస్టిక్ తాడును ఏర్పాటు చేసుకోవాలి. వర్షాలు పడే సమయంలో ప్రజలు చెట్ల కింద, విద్యుత్ స్తంభాల లైన్ల కింద ఉంటే పిడుగుపాటుకు గురయ్యే ప్రమాదం ఉంది. ఎక్కడైనా ఏదైనా సమస్య ఉంటే వెంటనే మా విద్యుత్ సిబ్బందికికి సమాచారం అందిస్తే వెంటనే విద్యుత్ సరఫరా నిలిపివేసి తగిన జాగ్రత్తలు తీసుకుంటాం.

– సాయి కృష్ణ, విద్యుత్ ఏఈ,
కొత్తూరు మండలం, రంగారెడ్డి జిల్లా.


సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలి



వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు సోకే ప్రమాదం ఉంది. వీటి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ముఖ్యంగా డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా, వాంతులు, విరేచనాలు లాంటి రోగాలు సోకే ప్రమాదం ఉంది. వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించాలి. సబ్ సెంటర్లు, మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో విష జ్వరాలకు సంబంధించిన మందులు అందుబాటులో ఉన్నాయి.

– డాక్టర్ హరికిషన్, మండల వైద్యాధికారి,
కొత్తూరు, రంగారెడ్డి జిల్లా.

జాగ్రత్తలు తీసుకోవాలి



వర్షాకాలంలో రైతన్నలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. పొలం గట్లల్లో, చెత్త పొదల్లో, గడ్డివాముల్లో విష సర్పాలు కాచుకొని ఉంటాయి. పొలం పనుల్లో ఉన్నప్పుడు పరిసరాలను గమనిస్తూ పనులు చేసుకోవాలి. తడి చేతులతో విద్యుత్ స్టార్టర్‌ను తాకకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. స్టార్టర్ భూమిపై పెట్టకుండా పైకి ఉండేలా పెట్టుకోవాలి. అనుకోకుండా పాము కాటుకు గురైన పక్షంలో నాటువైద్యులను సంప్రదించకుండా వెంటనే ఆసుపత్రికి వెళ్లి చికిత్స తీసుకోవాలి.

– నల్లవోలు నరేందర్‌రెడ్డి,
ధరణి ఫర్టిసైడ్స్ సిద్ధాపూర్, రంగారెడ్డి జిల్లా.

సెర్వైకల్ క్యాన్సర్‌పై అశ్రద్ధ తగదు

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

ప్రపంచంలో మరెక్కడా లేనివిధంగా మనదేశంలో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ (సెర్వైకల్ క్యాన్సర్)తో మరణించే మహిళలు అత్యధికంగా ఉంటున్నారు. టీకా ద్వారా ముందుగానే నిరోధించే అవకాశం ఉన్న తొలి క్యాన్సర్ రకం కూడా ఇదే. దీని నివారణకు రెండు టీకాలు ఉన్నాయి. అయినా దేశంలో ఏటా లాక్షా 40 వేల మంది మహిళలకు ఇది సోకుతోందని, ఇందులో 76 వేల మంది వ్యాధితో పోరాడి మరణిస్తున్నారని 'సెర్వైకల్ క్యాన్సర్ ప్రీకొలియేషన్' గణాంకాలు వెల్లడిస్తున్నాయి. పూర్తిగా నిరోధించలేనప్పటికీ, అవగాహన పెంపొందించుకోవడం ద్వారా దీనివ్ల కలిగే నష్టాన్ని బాగా తగ్గించుకోవచ్చని నిపుణలు అంటున్నారు.

గర్భాశయాన్ని, జననాంగాన్ని కలిపే సెర్విక్స్ (గర్భాశయ ముఖద్వారం) కణజాలంలో చోటు సేసుకునే క్యాన్సర్‌ను సెరైకల్ క్యాన్సర్ అంటారు. ఇది చాలా నెమ్మదిగా వృద్ధి చెందుతుంది. ఎలాంటి లక్షణాలూ కనిపించపోవచ్చు. క్రమంతప్పని పాప్ బెస్టుల (గెర్విక్స్ నుంచి కణజాలాన్ని సేకరించి మైక్రోస్కోప్ కింద పరీక్షించడం) ద్వారా దీన్ని గుర్తించవచ్చు. హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్‌పివి) ఇన్‌పెక్షన్ దీనికి ప్రధాన కారణం.

గర్భాశయముఖ ద్వారా క్యాన్సర్‌కు సంబంధించి మొదట్లో ఎలాంటి లక్షణాలూ కనిపించవు. కానీ జననాంగం నుంచి అసాధారణ బ్లీడింగ్ వంటి అత్యంత సాధారణ లక్షణాలు కనపడవచ్చు. మరికొన్ని సందర్భాల్లో క్యాన్సర్ బాగా మదిరిపోయే వరకు బ్లీడింగ్ లాంటివి ఉండవచ్చు. కలయిక అనంతరం, శుభ్రం చేసుకునేటప్పుడు, పెల్విక్ ఎగ్జామ్‌లో సాధారణ రుతుచక్రంలో కనిపించే మాదిగిగా బ్లీడింగ్ కనిపిస్తుంది. పీరియడ్స్ ఎక్కువ రోజులు కొనసాగుతాయి. గతంలోకన్నా పరిస్థితి బాధగా ఉంటుంది. ఈ హెచ్‌పివిట్రాన్స్ మిషన్‌కు ప్రధాన కారణం, లైంగిక సంపర్కం కారణంగా వ్యాప్తి చెందే వైరస్ సాధారణంగా మహిళలు హెచ్‌పివి ఇన్‌ఫెక్షన్‌ను ఎదుర్కోనే శక్తిని కలిగి ఉంటారు. కాని కొన్ని సందర్భాల్లో ఈ వైరస్ క్యాన్సర్‌కు దారితీస్తుంది. పొగతాగే మహిళలకు, ఎక్కువ మంది పిల్లలు ఉన్న స్త్రీలకు, దీర్ఘకాలంపాటు కుటుంబ నియంత్రణ మాత్రలు ఉపయోగించేవారికి, హెచ్ఐవి ఇన్‌పెక్షన్ ఉన్నవారికి సర్జికల్ క్యాన్సర్ వచ్చే అవకాశాలు అధికంగా ఉంటాయి. ఈ వ్యాధి కొంత మంది మహిళలకు మాత్రమే ఎందుకు వస్తుంది? ఇతరులకెందుకు రాదు? అనే విషయాన్ని వైద్యులు కూడా స్పష్టంగా చెప్పలేకపోతున్నాడు. నిర్దిష్ట సమస్యలున్న మహిళలు మిగతావారి కన్నా ఎక్కువగా ఈ వ్యాధి బారిన పడే అవకాశాలున్నాయి. హెచ్‌పివి అనే వైరస్‌తో వచ్చే ఇన్‌ఫెక్షన్ దాదాపు అన్ని రకాల సెర్వైకల్ క్యాన్సర్లకూ ప్రధాన కారణమని అధ్యేయనాల్లో వెల్లడైంది. పలువురు వయోజనులు తమ జీవితంలో ఏదోఒక దశలో హెచ్‌పివి ఇన్‌ఫెక్షన్‌కు గురవుతూనే ఉన్నా చాలా ఇన్‌ఫెక్షన్‌లు తమకు తాముగానే వాడి తగ్గించుకోగలుతారు. ఆ విధంగా తొలగిపోని హశ్రీచ్‌పివి ఇన్‌ఫెక్షన్ కొంతమంది మహిళల్లో సైర్వైకల్ క్యాన్సర్‌కు కారణమవుతుంది.

నిర్ధారణ పరీక్షలు :

సెర్విక్స్ నుంచి డాక్టర్‌గానీ, నర్సుగానీ పాస్ టెస్టుకోసం నమూనా కణాన్ని సేకరిస్తారు. ఈ నమూనాలో సర్వైకల్ క్యాన్సర్ కణాలు అసాధారణ కణాల ఉనికి కోసం ల్యాబ్‌లో పరీక్షిస్తారు. సకాంలో చికిత్స అందకపోతే ఈ కణాలు తర్వాతి కాలంలో క్యాన్సర్‌గా మారుతాయి.

సెర్వైకల్ ఎగ్జామ్ : సెర్విక్స్‌ను చూసేందుకు డాక్టర్ కలోస్కోప్ వినియోగిస్తారు. ఇందులో ప్రకాశవంతమైన కాంతిని అందించే లైట్‌తో కూడిన మాగ్నిఫైయింగ్ లెన్స్ ఉంటాయి. దీంతో కణజాలాన్ని సులభంగా చూడవచ్చు.

టిష్యూ శాంపిల్ : క్యాన్సర్ కణాలకోసం టిష్యూను తొలగించి చూడటాన్ని బయప్సి అంటారు. దీనికి తొలిదశలో చికిత్స సాధారణంగా సర్జరీ (టోకల్ ఎగ్జిషన్‌తో సహా) వ్యాధి ముదిరినదశలో కియోథెరపీ గానీ, రేడియెథెరపీ గాని అయి ఉంటుంది. ఇది సర్జరీ, రేడియేషన్ థెరపీ, కీమోథెరపీ లేదా వాటి సమ్మకరంగా ఉంటుంది. చికిత్స ఎంపిక అవకాశం. ట్యూమర్ పరిమాణంపై, క్యాన్సర్ విస్తరణ గర్భధారణ వంటి అంశాలపై ఆధారపడి ఉంటుంది.

నివారణ ఇలా : క్రమం తప్పకుండా పాస్‌టెస్టు స్క్రీనింగ్ చేయించుకోవాలి. హెచ్‌పివి టీకా తీసుకోవాలి. పొగతాగే అలవాటుంటే మానేయాలి. లైంగిక భాగస్వాములు ఎక్కువమంది ఉండకుండా చూసుకోవాలి. ఇతరులతో లైంగిక చర్యలో పాల్గొన్నప్పుడు కండోమ్ ఉపయోగించాలి. ఎస్‌టిఐ (లైంగికంగా సంక్రమించే ఇన్‌పెక్షన్లు) లక్షణాలు ఉన్నవారితో సన్నిహిత లైగింక సంబంధాలకు దూరంగా ఉండాలి.

మరికొన్ని అవకాశాలు: పొగతాగడం మరీ ముఖ్యంగా హెచ్‌పివి ఇన్‌ఫెక్షన్‌కు గురైన మహిళల్లో సెరైకల్ క్యాన్సర్ అవకాశాన్ని పెంచుతుంది. దీర్ఘకాలికంగా గర్భనిరోధక మాత్రలు వాడుతున్న వారిలో సెర్వైకల్ క్యాన్సర్ వచ్చే అవకాశం అధికంగా ఉంటుంది. ఈ మాత్రలు వాడుతున్న కాలంలో ముప్పు అధికంగా ఉన్నప్పటికీ, అవి వాడటం మానేసిన తర్వాత తగ్గుతూ వస్తుందని అధ్యయనాల్లో తేలింది. హెచ్‌పివి అరక్షిత లైంగిక సంపర్యం ద్వారా విస్తరిస్తుంది. కండోమ్ ఉపయోగించడం ఈ ఇన్‌ఫెక్షన్ వృద్ధి చెందే అవకాశాన్ని తగ్గిస్తుంది. హెచ్‌పివి సాధారణంగా, జననాంగం ప్రాంతంలో చర్మంతో స్పర్శలాంటి సంబంధం ఏర్పర్చుకున్నప్పుడు వ్యాపిస్తుంది. సురక్షిత విధానాలు పాటించినంత మాత్రానే దాన్ని నిరోధించడం కష్టం సెరైకల్ క్యాన్సర్ కొన్ని కుటుంబాల్లో వంశపారంపర్యంగా వస్తుంటుంది. ఒక ఇట్లో తల్లికి గానీ, సోదరికి గానీ సరైకల్ క్యాన్సర్ ఉంటే కుంటుంబంలో మిగతా మహిళలకు వచ్చే అవకాశం మూడు రెట్లు ఉంటుంది. క్రమం తప్పకుండా సెర్వైకల్ క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టులు చేయించుకోవడం ద్వారా మహిళ సెర్వైకల్ క్యాన్సర్ ముప్పను తగ్గించుకోవచ్చు. అసాధారణం సర్వైకల్ కణాల మార్పును సత్వరమే గుర్తించగలిగితే అలా మార్పు చెందిన కణాలు క్యాన్సర్ కణాలుగా మారకముందే వాటిన తొలగించడం, హతమార్చడం ద్వారా క్యాన్సర్ రాకుండా చూసుకోవచ్చు.

సెర్వైకల్ క్యాన్సర్ మరణాలలో ప్రపంచంలోనే భారత్ అగ్రస్థానంలో నిలిచింది. ఈ వ్యాధితో మరణిస్తున్న మహిళల్లో 28 శాతం మంది చైనా, బంగ్లాదేశ్, పాకిస్తాన్, ఇండోనేషియా, థార్‌లాండ్, భారతదేశాలకు చెందిన వారే. ఈ నివేదిక ప్రకారం ఏటా లక్షల కొత్తకేసులు నమోదవుతున్నాయి. పూర్తిగా నిరోధించగలిగిన ఈ వ్యాధి దిగువ, మధ్య తరగతి ఆదాయ మహిళలకు సంబంధించి రెండో అతిపెద్ద క్యాన్సర్ కిల్లర్‌గా మారింది. జీవితంలో కీలకదశలో వీరే మణిస్తున్నారు. కాబట్టి మహిళలు క్యాన్సర్ నివారణకు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవడం వల్ల దానిని నివారించవచ్చు.

ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు ప్రధాని మోడీ కృషి

దళిత మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కొప్పు భాష

ప్రధాని 'మన్ కీ బాత్' కార్యక్రమంలో బీజేపీ నాయకులు



నవతెలంగాణ-యాచారం

ఎన్నికల్లో ప్రధాని మోడీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కృషి చేస్తున్నారని దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొప్పు భాష అన్నారు. ఆదివారం కేంద్ర దేశ ప్రధాని నిర్వహించిన 'మన్ కీ బాత్' టీవీ కార్యక్రమంలో యాచారం బీజేపీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భాష మాట్లాడుతూ మూడోసారి ప్రధానమంత్రి అయినా తర్వాత మంచి విషయాలు దేశ ప్రజలకు 'మన్ మన్ కీ బాత్' కార్యక్రమంలో ద్వారా తెలియజేయడం జరిగిందన్నారు. ప్రధాని ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కార్యక్రమాలను అమలు చేస్తారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం చేసిన కార్యక్రమాలను దీని ద్వారా ప్రజలకు వివరిస్తారనిచెప్పారు. 'మన్‌కీబాత్' కార్యక్రమం ప్రతినెల చివరి ఆదివారంలో జరుగుతుందన్నారు. కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ చూడాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ కొప్పు సుకన్య భాష, బీజేపీ మండల అధ్యక్షుడు తాండ్ర రవీందర్, బీజేపీ నాయకులు జంగయ్య గౌడ్, బీరప్ప, నరేష్, సురేష్, శ్రీకాంత్, సంజీవ, సాయి తదితరులు పాల్గొన్నారు.



టీ20 ప్రపంచ కప్ విజేతగా భారత్ నిలవడంతో చౌడాపూర్‌లో సంబురాలు

నవతెలంగాణ-చౌడాపూర్

టీ20 ప్రపంచ కప్ విజేతగా భారత్ నిలవడంతో శనివారం అర్ధరాత్రి చౌడాపూర్ మండల కేంద్రంలో సంబురాలు అంబురన్నంటాయి. యువత విజయానందంతో ప్రధాన కూడలిలో బాణసంచార కాల్చి జాతీయ జెండాలను ఎగురవేస్తూ జయహెూ భారత్ అనే నినాదాలు పలుకుతూ ఒకరికొకరు మిఠా యిలు తినిపించి సంబురాలు చేసుకున్నారు.

కనిపించే దైవం

అర్థం కాని మీ చేతి రాతలు
మార్చేను మా తల రాతలు
దేవుడు నిరాకారుడట
ఆ తెల్ల చొక్కాలో ఉన్న రూపమే
కాపాడే ఆకారమట
24/7 ప్రపంచమంతా మీ
కనుసన్నల్లోనే..
మీరు కాదంటే రాదా కారుణ్యమే
కంటికి కనపడని సూక్ష్మ
జీవులతో పోరాడుతావు
కరోనా కల్లోలాన్ని కబంధ
హస్తాల్లో బంధించావు
కుల,మత భేధాలు లేవు
అందం, అంతస్తులు చూడవు
మరణమనే రణరంగంలో
గెలిపించేవు మేలిమి
ఆభరణాలుగా మలిచేవు
అలుపెరుగని
మీ శక్తికే
అడుగడుగునా
అభివందనాలు



ఈసరి భాగ్యం

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-మర్పల్లి

సదాశివపేట్‌లోని 33 కేవీ సబ్ స్టేషన్‌లో మరమ్మత్తు పను లు జరుగుతున్నందున మర్పల్లి, మోమిన్ పేట్ మం డలాలకు సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యా హ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని మర్పల్లి ఏఈ శ్రీరామచంద్ర ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ సబ్‌స్టేష న్‌లో మరమ్మత్తు పనులు జరుగుతున్నందున రెండు మండలాల గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ అధికారులకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.









ప్రజాప్రతినిధుల ఇండ్లలో మున్సిపల్ కార్మికులతో ఊడిగం

నవతెలంగాణ-గండిపేట్

కాంగ్రెస్ హయాంల్లో మున్సిపల్ కార్మికులకు కొత్త రూల్స్ పెడుతున్నారు. నిత్యం మున్సిపలిటీలను అద్దంగా పరి శుభ్రత కార్యక్రమాలను వీధుల్లో చేస్తు న్న సమయంల్లో కొత్త మంది ప్రజా ప్రతినిధులు వారి ఇండ్లల్లో కార్మికులతో బండ చాకిరి చేయిస్తున్నారు. ప్రజాబి బృద్ధిలో బాగంగా బస్తీలు, వార్డులను శుభ్రం చేయించేందుకు మున్సిపల్ అధికారుల సమక్షంలో కార్మికులు వీధు లు నిర్వహి స్తున్నారు. కాని వార్డుల్లో చేయడంతో పాటు ప్రజా ప్రతినిధులా ఇండల్లో చాకిరి చేయించుకున్నట్లు గం డిపేట్ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఓ కౌన్సిలర్ ఇంటిల్లో ఎప్పుడు ఊడ్చేం దుకు పిలుస్తారని పేరు చేప్పని కార్మికులు ఆరోపిస్తున్నారు. రాకుంటే వారిని బెదిరింపులకు పాల్పడుతున్నట్లు కార్మికులే ఆరోపిస్తున్నారు. ఈ విషయం పట్ల నార్సింగి కమిషనర్ టి. ప్రవీణ్ కుమా ర్‌రెడ్డి, కొత్తగా వచ్చిన ఛైర్‌పర్సన్ చర్యలు తీసుకో వాలన్నారు. నార్సింగి మున్సిలిటీల్లో మహిళా కౌన్సిలర్లు వారి ఇండ్లల్లో బండ చాకిరి చేయిం చుకు టున్నట్లు మహిళా కార్మికులు ఆరోపిస్తు న్నారు. నార్సింగి, గండిపేట్, మంచిరేవుల గ్రామాల్లో ప్రజా ప్రతినిధుల ఇండ్ల ల్లో శుభ్రం చేయించుకుంటున్నట్లు కార్మికులు, గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈవిషయం పట్ల మున్సిపల్ శానిటే షన్ అధికారులు గుర్తించి చర్యలు తీసుకో వాలని ఆయా వార్డు ప్రజలు కోరారు.











ఆడవారిలో గుండె జబ్బులు

నవతెలంగాణ- రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

హార్ట్ అటాక్ ముప్పు ఎక్కువ మగవారికే ఉంటుందన్న మాట నిజమే కానీ ఈ ముప్పు మహిళలకు కూడా తక్కువేమీ లేదు. ఏటా ఎక్కువ శాతం మహిళలు గుండె జబ్బుల వల్లే అకస్మాత్తుగా చనిపోతున్నారు. బాల్యంలో పోషకాహారం తీసుకోకపోవటం, చిన్న వయస్సులోనే అనారోగ్యకరమైన అలవాట్లు, ఉంటే పెద్దయిన తరువాత గుండెకు ముప్పు తప్పదంటున్నారు. సెంటర్ ఫర్ డిసీస్ కంట్రోల్ అండ్ ప్రివెన్సన్ వైద్యులు.

65 ఏళ్ల కన్నా తక్కువ వయస్సు గల మహిళల్లో దాదాపు 30 శాతం కన్నా ఎక్కువ మంది గుండెజబ్బుల బారిన పడుతున్నారు. ఇది పట్టణ ప్రాంతాల్లోనూ, గ్రామీణ ప్రాంతాల్లోనూ కనిపిస్తుంది. పశ్చిమ దేశాల్లో కన్నా మనదేశంలోనే గుండె జబ్బులు 10 నుంచి 15 శాతం ఎక్కువ. ఇది ఆందోళన కలిగించే విషయమే. అంతేకాదు పునరుత్పత్తి వయస్సులోనున్న మహిళలకు గుండె జబ్బుల ముప్పు ఉంది. ఇవన్నీ ఇలావుండగా భవిష్యత్తు మరింత భయంకరంగా ఉండనుందని అంటున్నారు. విశ్లేషకులు 10 నుంచి 12 శాతం మంది పట్టణ ప్రజలు 4 శాతం మంది గ్రామీణ ప్రజలు గుండె జబ్బుకు గురి కానున్నారు. గండె జబ్బుల విషయంలో అమెరికా జాతీయ సగటు కన్నా మన సంఖ్య రెట్టింపు దీని ప్రకారం లెక్క చూస్తే గుండె జబ్బులు మహిళల పాలిట యమపాశాలవుతున్నాయి. క్యాన్సర్, ట్యూబర్ క్యూలోసిస్, ఎయిడ్స్, మలేరియా వల్ల చనిపోయే మహళలతో పోలిస్తే డయాబెటిస్ వున్న మహళలే ఎక్కువ గుండె జబ్బుల బారిన పడుతున్నారు. పొగతాగే వారికి, హెచ్ స్థాయిలో కోలెస్ట్రాల్ వున్న వారికి, పోషకాహారం తీసుకొ ని వారికి హెచ్ స్థాయిలో రక్తపోటు, స్థూలకాయం, డయాబెటిస్ వున్న వారికి ఎక్కువ శాతం గుండె జబ్బులు వచ్చే అవకాశాలు ఉన్నాయి.

158 సార్లు రక్తదానం

మానవత్వం చాటుకున్న శ్రీ బాలాజీ నర్సింగ్ హోమ్ ఆస్పత్రి అధినేత డాక్టర్ సంపత్‌కుమార్



నవతెలంగాణ-తాండూరు

ఒకటి కాదు.. రెండు కాదు ఏకంగా ఓ వ్యక్తి 158 సార్లు రక్తదానం చేశారు. ఎక్కడ రక్తం అవసరం ఉంటే అక్కడ రక్తం ఇచ్చి మానవత్వాన్ని చాటుకుంటున్నారు. ఎందరికో ఆదర్శంగా నిలిచి ఎంతో మంది ప్రాణాలను కాపాడుతున్నారు. అతనే శ్రీ బాలాజీ నర్సింగ్ హోమ్ ఆస్పత్రి అధినేత డాక్టర్ సంపత్‌కుమార్. ఇటీవల కూడా తాండూరు పట్టణ కేంద్రంలో ఉన్న మాతా శిశు సంక్షేమ హాస్పిటల్‌లో కొడంగల్ మండలం దౌల్తాబాద్ గ్రామం మద్దూర్ మహేష్ భార్య హర్షిత అనే అమ్మాయి డెలివరీ కోసం రక్తం అవసరం పడింది. ఈ విషయం సంపత్ కుమార్‌కు తెలియడంతో స్వయంగా ఆయనే తాండూరులోని జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చిన రక్తదానం చేశారు. ఇప్పటి వరకు 158వ సార్లు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా సంపత్‌కుమార్‌ను పలువురు అభినందించారు.

మహనీయులకు జ్ఞానమాల సమర్పణ

నవతెలంగాణ-కాప్రా

కాప్రా మండల పరిధిలోని జమ్మిగడ్డ ప్రాంతం బీజేఆర్ కాలనీలో జ్ఞానమాల టీం ఆధ్వర్యంలో చేపట్టిన జ్ఞానమాల కార్యక్రమంలో భాగంగా ఆది వారం మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు జ్ఞానమాల టీం సభ్యులు పూలమాల వేసి జ్ఞానమాల సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 109 వారాలుగా జ్ఞాన మాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఎస్.ఏ రహీం, డివిజన్ ప్రధాన కార్యదర్శి కుమార స్వామి, జ్ఞానమాల టీం ఆర్గనైజర్ తాడూరి గగన్ కుమార్, చారి, నరేందర్ రావు, రవి నాయక్, దయానంద్, మెకానిక్ కొండల్, నాగేష్, వెంకటయ్య, నరసింహ పాల్గొన్నారు.

మండల పార్టీ కార్యాలయంలో 'మన్ కీ బాత్'

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోగి రెడ్డి లచ్చి రెడ్డి

నవతెలంగాణ-మంచాల



మండల కేంద్రంలోనీ పార్టీ కార్యాలయంలో బీజేపీ మండలాధ్యక్షులు పాండాల జంగయ్యగౌడ్ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మన్ కీ బాత్ కార్యక్రమం ఆదివారం వీక్షించారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోగిరెడ్డి లచ్చిరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వింజమూరి రాంరెడ్డి, జిల్లా కిసాన్ మోర్చ నాయకులు నారెడ్డి నర్సింహ రెడ్డి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గడ్డం రాజేందర్ రెడ్డి, మండల కిసాన్ మోర్చ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, భూత్‌లా శక్తి కేంద్ర ఇన్‌చార్జి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

పచ్చదనం దిశగా అడుగులు వేయాలి

- మొక్కలతోనే సమృద్ధిగా వర్షాలు
- బండ్లగూడల్లో వన మహోత్సవం
- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్





నవతెలంగాణ-గండిపేట్

గత ప్రభుత్వం మాదిరిగా కాంగ్రెస్ ప్రభుత్వం పచ్చదనం దిశగా అడుగులు వేయాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్‌ను అన్నారు. అదివారం బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మద్దెల లతా ప్రేంగౌడ్, పాలక వర్గ సభ్యులు, కమిషనర్ శరత్‌చంద్ర సమక్షంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పచ్చదనం పెరిగితేనే వర్షాలు సమృద్ధిగా కురిస్తాయన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయంల్లో హరిత హారం పేరుతో నిర్వహించిన కార్యక్రమాలు మంచి సత్ఫలితాలు వచ్చాయన్నారు. మాజీ సీఎం కేసీఆర్ చొరవతో దేశానికే అదర్శంగా నిలిచిందన్నారు. మొక్కలు మానవాళికి మనుడగా నిలిస్తాయన్నారు. బావితరాలను భవిష్యత్‌నిస్తాయన్నారు. అహ్లాదకమైన బండ్లగూడ కార్పొరేషన్‌గా తయారు చేయాలన్నారు. వన మహోత్సవంలో బాగంగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలన్నారు. కార్యక్రమంల్లో మేయర్ లతా ప్రేంగౌడ్, డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి, కమిషనర్ శరత్‌చంద్ర, మాజీ మేయర్ మహేందర్ గౌడ్, కార్పొరేటర్లు చంద్రశేఖర్‌రెడ్డి, షాపూరం శ్రీనాథ్‌రెడ్డి, పద్మావతి పాప్యయాదవ్, సింగిల్ విండో చైర్మెన్ రాందాస్‌ముదిరాజు, మున్సిపల్ అధికారలు, కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల ఖర్చు వివరాలను తెలపాలి

- వ్యయ పరిశీలకులు సెంథిల్ కుమార్, రాజీవ్ చాబ్రా
- ఎన్నికల ఖర్చులకు సంబంధించిన వివరాలను సకాలంలో నిర్ణీత పద్ధతిలో సమర్పించని పక్షంలో అలాంటి వారికి నోటీసులు జారీ చేస్తామని హెచ్చరిక

నవతెలంగాణ- రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

పార్లమెంట్ ఎన్నికల్లో ఖర్చు చేసిన డబ్బుల వివరాలు నిర్ణిత సమయంలో తెలుపాలని చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం వ్యయ పరిశీలకులు సెంథిల్‌కుమార్, రాజీవ్ చాబ్రా ఎన్నిల్లో పోటీ చేసిన అభ్యర్థులకు సూచించారు. ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థులు చేసిన ఖర్చుల వివరాలను సరిపోల్చుకునేందుకు వీలుగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో ఆదివారం రికన్సిలేషన్ నిర్వహించారు. ఎన్నికల వ్యయ పరిశీలకులు సెంథిల్ కుమార్, రాజీవ్ చాబ్రా విచ్చేసి, అభ్యర్థుల ఎన్నికల ఖర్చుల వివరాలను వ్యత్యాసాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యయ పరిశీలకులు మాట్లాడుతూ ఎన్నికల్లో పోటీ చేసిన ప్రతి అభ్యర్థి ఎన్నికల ఖర్చుకు సంబంధించి రోజు వారీ ఖాతా రిజిస్టర్, నగదు లావాదేవీల రిజిస్టర్, బ్యాంక్ రిజిస్టర్, స్టేట్‌మెంట్ (పార్ట్-1 నుంచి IV వరకు), షెడ్యూల్ లో 1 నుంచి 11 వరకు గల ఎన్నికల ఖర్చుల వివరాలను చూపాలన్నారు. బిల్లులు, వోచర్లు, ఒరిజినల్ అఫిడవిట్, స్వీయ ధృవీకరణతో కూడిన బ్యాంకు స్టేట్‌మెంట్ తదితర వాటిని ఎన్నికల ఫలితాలు ప్రకటించబడిన రోజు నుంచి 30 రోజుల లోపు సమర్పించాల్సి ఉంటుందన్నారు. గడువు ముగియనున్న నేపథ్యంలో రికన్సిలేషన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బ్యానర్స్, పోస్టర్స్, దినపత్రికలు, టీవీ ఛానల్‌లో ఇచ్చిన యాడ్స్ వివరాలు, వాటికైనా ఖర్చుల వివరాలు కూడా తెలియజేయాలని సూచించారు. అభ్యర్థులు, వారి ఏజెంట్లకు సరైన రీతిలో ఖర్చుల వివరాలను సమర్పించేలా ఏఈఓలు మార్గ నిర్దేశం చేస్తున్నారన్నారు. ఎన్నికల ఖర్చులకు సంబంధించిన వివరాలను సకాలంలో, నిర్ణీత పద్ధతిలో సమర్పించని పక్షంలో అలాంటి వారికి నోటీసులు జారీ చేస్తామని తెలిపారు. నిర్ణీత కాల వ్యవధిలోపు స్పందించని వారిపై ప్రజా ప్రాతినిధ్య చట్టం, 1951 లోని సెక్షన్ 10ప్రకారం అనర్హత విధించాలని కోరుతూ, ఎలక్షన్ కమిషన్ కు లేఖ పంపడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈసీ ద్వారా అనర్హులుగా



ప్రకటించబడిన వారు మూడేళ్ల వరకు ఎన్నికల్లో పోటీ చేయడానికి అవకాశం కోల్పోతారని అన్నారు.

ఈ సమావేశంలో జిల్లా ఎన్నికల వ్యయ కమిటీ నోడల్ అధికారి సురేష్ మెహన్, చేవెళ్ళ నియోజక వర్గం నుంచి పోటీ చేసిన అభ్యర్థుల ఏజెంట్లు, ఏ.ఈ.ఓలు పాల్గొన్నారు.

బాత్రూములంత డబ్బాలతో బతుకు సాగేదేలా..?

- 10ఐ12 ఫీట్లయినా ఇవ్వండి
- ఆర్టీసీ అధికారులకు వేడుకోలు

నవతెలంగాణ-మర్పల్లి

మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో గత 30 సంవత్సరాలుగా డబ్బాలను ఏర్పాటు చేసుకొని జీవనం కొనసాగిస్తున్న చిరు వ్యాపారుల డబ్బాలను ఆర్టీసీ అధికారులు పూర్తిగా తొలగించడంతో మా కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నామని చిరు వ్యాపారులు ఆందోళనకు గురవుతున్నారు. ఆర్టీసీ అధికారులు బస్టాండ్ ఆవరణలో 8ఐ8 ఫీట్లలో డబ్బాలను ఏర్పాటు చేసుకోవాలని నిబంధనలు విధించడంతో వ్యాపారులు అయోమయానికి గురవుతున్నారు. ఇంత తక్కువ స్థలంలో ఒక పాన్ షాప్ తప్ప ఏ వ్యాపారము కొనసాగదని కనీసం టేబుల్ నలుగురు మనుషులు కూర్చోవడానికి వీలుగా ఉంటేనే చిన్న వ్యాపారాలు కొంత మేరకు నడుస్తాయని వారు అంటున్నారు. అంత చిన్న డబ్బాలో వ్యాపారానికి వాడుకునేందుకు అవసరమున్న సామాను ఎక్కడ పెట్టుకోవాలని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 10ఐ12 ఫిట్ లలో డబ్బాల ఏర్పాటుకు అనుమతులు ఇవ్వాలని వారు కోరుతున్నారు.



కొన్నేండ్లుగా పాన్ షాప్‌తో పాటు చిన్న పిల్లల సైకిల్‌లు అమ్ముకొని కుటుంబ పోషణ కొనసాగించే వాడిని. డబ్బాలు తొలగించడంతో నిలువ నీడ లేకుండా అయింది. కుటుంబ పోషణ కోసం తప్పని పరిస్థితుల్లో వెహికిల్‌లో పాన్ షాప్‌ను నడుపుకుంటున్నాను. అధికారులు వెంటనే చిరు వ్యాపారులను దృష్టిలో పెట్టుకొని డబ్బాల ఏర్పాటు పనులను పూర్తి చేయాలి.

-ముఫీద్



30 ఏండ్లుగా బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసుకున్న డబ్బాలో మటన్ షాప్ నడువుకుంటూ జీవనం కొనసాగిస్తుండే వాడని. డబ్బాలు తొలగించడంతో వ్యాపారం పూర్తిగా ఆగిపోయింది. చిన్న డబ్బాలో వ్యాపారం కొనసాగించడం ఇబ్బందికరంగా ఉంటుది. ఆర్టీసీ అధికారులు కనీసం10ఐ12 ఫీట్లలో డబ్బాల ఏర్పాటుకు అనుమతులు ఇవ్వాలి

-ఇక్బాల్



15 ఏండ్ల నుండి డబ్బా ఏర్పాటు చేసుకొని చికెన్ షాపు నడుపుకుంటున్నాను డబ్బా తొలగించడంతో చికెన్ షాప్ కారోబార్ నిలిచి పోయింది ఆర్టీసీ అధికారుల లెక్కల ప్రకారం ఏర్పాటు చేసుకునే డబ్బాలో దుకాణం కొనసాగడం కష్టం ఇంకా రెండు మూడు ఫీట్లు పెంచి డబ్బాల ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని ఆయన వేడుకుంటున్నారు

-ఫెరోజ్

రైతులకు మెరుగైన వసతులను కల్పించాలి

- హైదర్షాకోట్ సర్వసభ్య సమావేశం
- సింగిల్ విండో చైర్మెన్ రాందాస్‌ముదిరాజు



నవతెలంగాణ-గండిపేట్

కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మెరుగైన వసతులను కల్పించాలని హైదర్షాకోట్ సింగిల్ విండో చైర్మెన్ రాందాస్ ముదిరాజు అన్నారు. అదివారం గండిపేట్ మండలం బండ్లగూడ కార్పొరేషన్‌లోని హైదర్షాకోట్ సహాకారం సంఘ సర్వ సభ్య సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రైతులకు రైతు భరోసా అందరికి కాకుండ పది ఎకరాల వరకు ఇచ్చేందుకు చూడాలన్నారు. రైతులకు రుణామాఫీలను అందరికి చేయాలన్నారు. రైతులకు సబ్సిడీ రుణాలను అంధించేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం జిల్లా డీఎఓ గీతారెడ్డి మాట్లాడుతూ.. రైతు భరోసా పై ఎవరి అబిప్రాయాలను చేప్పాలని కోరారు. రైతు భరోసా, రుణాలను ఇవ్వాలని రైతులు వారి వారి అబిప్రయాలను చేప్పారు. రైతులను అందుకునేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. అదిక బడ్జెట్‌ను కేటాయించి రైతులు అప్పుల పాలు కాకుండ చూడాలన్నారు. ఈ కార్యక్రమంల్లో గండిపేట్ మండల ఎఇఓ శ్రీనివాస్ గౌడ్, సోసైటీ అడిటర్ లీనా, వైస్ చైర్మెన్ విఠల్‌రెడ్డి, డైరెక్టర్లు, రైతులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



బండ్లగూడలో..రచ్చకెక్కిన రాజకీయాలు

- మాజీ మేయర్ అనుచరుల దాడి
- ఎమ్మెల్యే, మేయర్‌తో భగ్గుమన్న విభేదాలు
- ఎమ్మెల్యే వర్గం కార్పొరేటర్లపై పిడిగుద్దులు
- రెచ్చిపోయిన మాజీ మేయర్ వర్గం



నవతెలంగాణ-గండిపేట్

బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్‌లోని నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమంల్లో మాజీ మేయర్ మహేందర్ గౌడ్ అనుచరులు రెచ్చిపోయాయి. అదివారం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్యులగా పాల్గొన్ని మొక్కలు నాటే కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంల్లో ఫోటోలు దిగే సమయంల్లో మాజీ మేయర్ మహేందర్ గౌడ్, మేయర్ మద్దెల లతా ప్రేంగౌడ్ వర్గాల మధ్యద విభేదాలు కన్పించాయి. ఇరువర్గాల నాయకులు తోపులాట చేసుకున్నారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చూస్తుండగానే మేయర్ మహేందర్ గౌడ్ అనుచరులు కార్పొరేటర్లపై దాడికి పాల్పడారు. బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్‌ల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల్లో రాజకీయాలు రచ్చకెక్కాయి. ఇరువర్గాల నాయకులు ఒక్కరిపై ఒక్కరు దాడులు చేసుకున్నారు. మేయర్ లతా ప్రేంగౌడ్ పై మాజీ మేయర్ అనుచరులు దురుసుగా ప్రవర్తించడంతో మేయర్ వర్గం అనుచరులు అడ్డుకున్నారు. దీంతో మాజీ మేయర్ మహేందర్ గౌడ్, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ వర్గ నాయకులు రెచ్చిపొయారు. అక్కడే ఒక్కరిపై ఒక్కరు దాడులు చేసుకున్నారు. దాడుల్లో ఐదవ వార్డు కార్పొరేటరు షాపూరం శ్రీనాథ్‌రెడ్డిపై దాడికి పాల్పడ్డారు. మొదటి వార్డు దళిత కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్ చొక్కా పట్టి చింపేశారు. మాజీ మేయర్ అనుచరులు హల్ చల్ చేశారు. మాజీ మేయర్‌ను కూర్చీ దించడంతో మేయర్ వర్గ కార్పొరేటర్లపై దాడికి పాల్పడినట్లు తెలిపారు. మేయర్ పట్ల దురుసుగా ప్రవర్తించడంతో పాటు కార్పొరేటర్లపై దాడి చేసిన మాజీ మేయర్, వారి అనుచరులపై రాజేంద్రనగర్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వారిపై తగిన చర్యలు తీసుకోవాలని మేయర్ వర్గం కార్పొరేటర్లు డిమాండ్ చేశారు. మొదటి వార్డు చంద్రశేఖర్ దళిత కార్పొరేటర్ అయినందుకు కులం పేరుతో తమపై దాడి చేయడం దారుణమన్నారు. దాడి చేసిన మాజీ మేయర్ అనుచరులపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కొత్తగా మేయర్‌గా కార్పొరేటర్ మద్దతు తెలుపడంతో మాజీ మేయర్ అనుచరులే దాడికి పాల్పడినట్లు తెలిపారు. బీఆర్ఎస్ మేయర్‌ను దించడంతోనే ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, మాజీ మేయర్ మహేందర్ గౌడ్ వర్గం కక్ష పూరిత చర్యలకు పాల్పడిందని కాంగ్రెస్ కార్పొరేటర్లు ఆరోపించారు. ప్రభుత్వ పరంగా నిర్వహించే కార్యక్రమానికి కమిషనర్ పిలుపు మేరక్ కార్యక్రమానికి వేళ్లామన్నారు. ఇరు వర్గాలు పిర్యాదు చేయడంతో పోలీసులు పూర్తి స్థాయిల్లో దర్యాప్తు చేస్తున్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

- మల్కాజిగిరి ప్రభుత్వాస్పత్రి మెడికల్
- సూపరింటెండెంట్ సునీత
- అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వస్తున్న రోగులు ప్రతీ రోజు 400 నుంచి 500 వరకు

నవతెలంగాణ-మల్కాజిగిరి



ప్రజలు సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని మేడ్చల్, మల్కాజిగిరి ప్రభుత్వాస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ సునీత అన్నారు. మల్కాజిగిరిలోని ప్రభుత్వాస్పత్రిలో సదుపాయాలు మెరుగ్గా ఉండడంతో వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న రోగులు ప్రతి రోజు 400 నుంచి 500 వరకు వస్తున్నారని పేర్కొన్నారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ.. నిష్ణాతులైన వైద్య బృందంతో చికిత్స అందిస్తున్నా మని చెప్పారు. వర్షాకాలం మొదలైనందున రోగాలు ధరిచేరకుండా ప్రజలు శుభ్రత పాటించాలని సూచించారు. దగ్గు, జలుబు సమస్యలతో బాధపడుతున్న వారు తక్షణమే దగ్గరలోని పీహెచ్ సెంటర్‌కు వెళ్లి డాక్టర్‌ను సంప్రదించాలన్నారు.

భూగర్భ డ్రయినేజీ నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన

నవతెలంగాణ-కాప్రా



నాచారం డివిజన్ పరిధిలోని ఇందిరానగర్ రోడ్డు నెంబర్-1, చర్చి గల్లి, మసీదు గల్లీలలో రూ.30లక్షల వ్యయంతో భూగర్భ డ్రయినేజీ నిర్మాణ పనులకు ఉప్పల్ శాసనస భ్యులు బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేట ర్ శాంతి సాయి జన్ శేఖర్‌తో కలిసి ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ.. మంచినీరు, డ్రయినేజీ సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జలమండలి మేనేజర్‌కు ఆదేశించినట్టు తెలిపారు. డ్రయినేజీ నిర్మాణాలతో ఇందిరానగర్‌లో డ్రయినేజీ సమస్యలకు పూర్తి పరిష్కారం లభించిందన్నారు. త్వరలోనే సీసీ రోడ్డు నిర్మాణం చేపడుతామని కార్పొరేటర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ఇందిరానగర్ కాలనీవాసులు, జలమండలి మేనేజర్ వేణుగోపాల్ తదితరులున్నారు.

రోడ్డుపై గుంతలు ఇబ్బందుల్లో ప్రజలు



నవతెలంగాణ-జవహర్‌నగర్

జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో చెన్నాపురం నుంచి వికలాంగుల కాలనీ కి వెళ్లే రోడ్డును గత నాలుగు నెలల క్రితం మిషన్ భగీరథ పైపులైన్ కోసం తవ్వి పూడ్చ కుండా వదిలేశారు. దీంతో చెన్నాపురం నుంచి వికలాంగుల కాలనీకి వెళ్లే వృద్ధులు, వికలాంగులు, పాదాచారులు, వాహనదారులు ఇబ్బంది లు ఎదుర్కొంటున్నారు. రోడ్డు గుంతలమయంగా ఉండడంతో వర్షం వస్తే అందులో నీరు చేరడంతో ఎక్కడ గుంతలు ఉన్నాయో తెలియక రోడ్డుపై కింద పడుతున్నారు. ఇదిలా ఉంటే రోడ్డుకు ఇరువైపులా చెట్లు ఉండడంతో వచ్చి పోయే వాహనాలు ఎదురుగా వస్తున్న వాహనాలు కన్పించకపోవడంతో యాక్సిడెంట్లు అవుతున్నాయని లక్ష్మీ నరసింహ స్వామీ కాలనీ వాసి రామకృష్ణ పేర్కొన్నారు. బీరప్పగడ్డ, శ్రీ లక్ష్మీనరసింహ కాలనీ , లెప్రసి కాలనీ , వికలాంగుల కాలనీల ప్రజలు ఇబ్బంది పడుతున్నా స్థానిక కార్పొరేటర్లు, పాలకవర్గం, మున్సిపల్ అధికారులు ఎవరూ పట్టించుకోవడంలేదని ఆయా కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

కాంగ్రెస్ పార్టీ హామీలను అమలు చేయాలి

నవతెలంగాణ-ఉప్పల్

ఎన్నికల ప్రచార సమయంలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య ఉప్పల్ సర్కిల్ కార్యదర్శి ముషం కిరణ్, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఉప్పల్ సర్కిల్ కార్యదర్శి జే.లలిత డిమాండ్ చేశారు. ఆదివారం ఉప్పల్ సీఐటీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. మహిళలకు రూ.2500 ఆర్థిక సహాయం, గ్యాస్ సబ్సిడీ, ఉచిత కరెంట్ ఇవ్వాలన్నారు. ఆర్టీసీ బస్సుల సంఖ్యను పెంచాలని పేర్కొన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇచ్చి వివిధ శాఖల్లో ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఉప్పల్ సర్కిల్‌లో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేయాలన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన వారికి అందజేయాలన్నారు.

రూపాదేవి దశదిన కర్మకు హాజరైన నాయకులు

నవతెలంగాణ-శామీర్‌పేట

ఇటీవల మృతి చెందిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సతీమణి రూపాదేవి దశదిన కర్మను ఆదివా రం తూంకుంట మున్సిపాలిటీ పరిధిలోని అంతాయి పల్లిలోని ఎస్ ఎన్ఆర్ పుష్ప కన్వెన్షన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రాజకీయ నాయకులు, వ్యాపా ర ప్రముఖులు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే సత్యం కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి నేరెళ్ల శారద, కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, శామీర్ పేట్ మండల అధ్యక్షులు యాష్కి శంకర్ గౌడ్, తూంకుంట మున్సిపల్ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు బాలరాజు పాల్గొన్నారు.

ఘనంగా 'గ్రీన్ డే సెలబ్రేషన్స్



నవతెలంగాణ-సిటీబ్యూరో

విద్యార్థుల్లో హరితహారంపై అవగాహన పెంచేందుకు వన మహోత్సవంను నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పద్మానగర్, ఫేజ్-2, శ్రీనిధి గ్లోబల్ స్కూల్‌లో మొక్కలు నాటడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తూ ర్యాలీ చేపట్టారు. సంస్థ మానవాళికి ప్రాణవాయువు అందించే మొక్కలను ఇంటింటా పెంచాలని నినాదాలు చేశారు. విద్యార్థులు ప్రతి ఒక్కరూ నాటిన మొక్కలను సంరక్షణ తీసుకోవాలని కోరారు. మొక్కలు నాటితేనే వర్షాలు వస్తాయనీ, వర్షాలు వస్తేనే పంటలు పండుతాయి అంటూ విద్యార్థులు నినాదాలు చేశాయి. అనంతరం స్కూల్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మెన్ నల్లపాటి వెంకటేశ్వరరావు, ప్రెసిడెంట్ నల్లపాటి రాజేశ్వరి, ప్రిన్సిపల్ కోమలాదేవి, స్కూల్ టీచర్స్, తదితరులు పాల్గొన్నారు.

చక్రవర్తి, సరళారెడ్డి దంపతులకు డీఈవో సన్మానం



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో సమగ్ర శిక్ష విభాగంలో సూపరిటెండెంట్‌గా చక్రవర్తి, అడిటర్‌గా సరళా రెడ్డి ఉద్యోగ విరమణ సందర్భంగా టీఎన్జీవోస్ యూనియన్ అసోసియేట్ ప్రెసిడెంట్, స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు కె.ఆర్. రాజ్‌కుమార్, కార్యదర్శి ఎం. భాస్కర్, అసోసియేట్ ప్రెసిడెంట్ వి.డేవిడ్, కోశాధికారి ఎస్‌డీ ప్రేమ్‌కుమార్, జాయింట్ సెక్రటరీ జయంతి రెడ్డి, ఈసీ ముజాహిద్ అలీ, వారి కార్యవర్గం ఆధ్వర్యంలో సూపరిటెండెంట్ చక్రవర్తి దంపతులు, సరళా రెడ్డి దంపతులను ముఖ్యఅతిథి డీఈవో ఆర్. రోహిణీ, ఏడీ బి.శ్రీనివాస్ రెడ్డి, పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ నర్సింగ్ రావు సమక్షంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చారి, రమేష్, సూర్య అరుణ జ్యోతి, లావణ్య, మీర్జా, కనీజ్ ఫాతిమా, రజిత, కె.పి.అనురాధ, జి. రాజ్‌కుమార్, ఫరూఖ్ అలీ, విజయలక్ష్మి, సి.రాజశేఖర్, ప్రవీన్, బాల్‌రాజు, శ్రీనివాస్, పవన్, బసీర్ అహ్మద్ ఒవైసీ, యుగేందర్, వెంకటేష్, అర్చన, మంజు, నర్సింహ, ఖాజా సోహైల్ అహ్మద్, ఫయాజ్ అలీ, అజ్మత్, రాజేందర్, రాణి, కౌసర్, హేమావతి, గిరిజ, రేణుక, జాకీర్, సాజిద్, సాయిలేఖ, శశిరత్న, ఏడీఎం శ్రీకాంత్, ప్రవీణ్, శ్రీదేవి, అజీజ్, పరమేష్, కుశాల్, దామోదర్, కులకర్ణి, పూర్ణిమ, జాన్సీ, శశికళ, రోషన్, లక్ష్మి, మారతమ్మ పాల్గొన్నారు.

గ్రామస్థాయి నుంచే సీపీఐ(ఎం) బలోపేతానికి కృషి చేయాలి





- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జాన్‌వెస్లీ
- వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎర్రజెండా సత్తా చాటాలి
- ఓటుకు నోటును చూపించి గద్దనెక్కిన బూర్జువా పార్టీలు
- సీపీఐ(ఎం) మండల స్థాయి రాజకీయ శిక్షణాతరగతులు

నవతెలంగాణ-యాచారం

గ్రామస్థాయి నుంచి సీపీఐ(ఎం) బలోపేతానికి కృషి చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జాన్‌వెస్లీ సూచించారు. ఆదివారం యాచారం మండల పరిధిలోని తమ్మలోనిగూడ గేట్ సత్యనారాయణ గార్డెన్‌లో సీపీఐ(ఎం) మండల స్థాయి రాజకీయ శిక్షణా తరగతులు జరిగాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు రాములు పాల్గొని ప్రస్తుత రాజకీయ పరిస్థితుల గురించి వివరించారు. ఈ సందర్భంగా జాన్‌వెస్లీ మాట్లాడుతూ..వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎర్రజెండా సత్తాచాటే విధంగా ఇప్పటినుంచి ప్రయత్నాలు చేయాలని కోరారు. దేశ, రాష్ట్ర రాజకీయాల్లో బూర్జువా ప్రభుత్వాలు ఏనాడో ప్రజల సంక్షేమాన్ని విస్మరించాయని అన్నారు. బూర్జువా పార్టీలు ఓటుకు నోటును చూపించి గద్దనెక్కాయని తెలిపారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం కావాలంటే ప్రజా పోరాటాలతోనే సాధ్యమవుతుందని వివరించారు. రాబోయే రోజుల్లో సీపీఐ(ఎం) ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు చేస్తుందని ఆయన అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో ఎర్రజెండా ఎగురవేసేందుకు ఇప్పటి నుంచి కృషి చేయాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్. పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బి మధుసూ దన్‌రెడ్డి, సీపీఐ(ఎం) మండల కార్యదర్శులు ఆలంపల్లి నరసింహ, సీహెచ్ జంగయ్య, జిల్లా కమి టీ సభ్యులు బి.సామెల్, పి.అంజయ్య, మండల కమిటీ సభ్యులు పి.బ్రహ్మయ్య, ఆలంపల్లి జంగయ్య, చందు నాయక్, అమీర్‌పేట మల్లేష్, ఎంజె.వినోద్‌కుమార్, తావు నాయక్, శ్రీమన్నారాయణ, ముడతల జంగయ్య, ముచ్చర్ల లాజర్, కావలి జగన్, పిరాటి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

'రైతు భరోసా' పూర్తిస్థాయిలో అమలు చేయాలి

- పీఏసీఎస్ చైర్మెన్ తోటి రెడ్డి రాజేందర్ రెడ్డి
- యాచారం రైతు వేదికలో రైతుల అభిప్రాయ సేకరణ
- రైతు భరోసా పై సూచనలు, సలహాలు చేసిన రైతులు
- రైతు బీమాను కూడా వర్తింపజేయాలి



నవతెలంగాణ-యాచారం

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని పీఏసీఎస్ చైర్మెన్ తోటిరెడ్డి రాజేందర్‌రెడ్డి కోరారు. ఆదివారం యాచారం రైతు వేదికలో సహకార సంఘం సర్వసభ్య సమావేశం చైర్మెన్ అధ్యక్షతన జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎంపీపీ కొప్పు సుకన్య భాష, జడ్పీటీసీ చిన్నోళ్ళ జంగమ్మ యాదయ్య, జిల్లా కోపరేటివ్ ఆడిట్ ఆఫీసర్ నాగలింగాచారి హాజరయ్యారు. అనంతరం రైతు భరోసా పథకంపై వారి సూచనలు, సలహాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం చైర్మెన్ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. అర్హులైనా రైతులందరికీ రైతు భరోసా అందేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా గత ప్రభుత్వం తీసుకొచ్చిన రైతు బీమా పథకాన్ని కూడా వర్తింపచేయాలని తెలిపారు. ఈ సమావేశం ద్వారా వివిధ రైతుల నుంచి వారి అభిప్రాయ సేకరించారని చెప్పారు. రైతులు వారి వారి సొంత అభిప్రాయాలను తెలియజేశారని ఆయన పేర్కొన్నారు. గ్రామాల్లో నిజమైన రైతులను గుర్తించి వారికి ఈ పథకం అందేలా ప్రభుత్వం కృషి చేయాలని ఆయన తెలియజేశారు. ఇప్పటికే యాచారం సహకార సంఘం ద్వారా రైతులందరికీ పంట రుణాలు, వివిధ రకాల రుణాలు అందించారని రాజేందర్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సందీప్, సహకార సంఘం బ్యాంకు సీఈవో నాగరాజ్, డైరెక్టర్లు మక్కపల్లి స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టులతోనే సమసమాజ స్థాపన



- పెట్టుబడిదారి వ్యవస్థకు మార్క్సిజమే ప్రత్యామ్నాయం
- సీపీఐ(ఎం) నాయకులు శోభన్ నాయక్

నవతెలంగాణ-ఉప్పల్

పెట్టుబడిదారి వ్యవస్థకు ప్రత్యామ్నాయం మార్క్సిజమని, సమసమాజ స్థాపన కమ్యూనిస్టులతోనే సాధ్యమని సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు మూడే శోభన్ నాయక్ అన్నారు. ఆదివారం సీపీఐ(ఎం) జోన్ కమిటీ ఆధ్వర్యంలో 'ప్రస్తుత రాజకీయ పరిస్థితులు' అనే అంశంపై నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. ప్రపంచంలో రష్యా విప్లవం తర్వాత సామాజిక, ఆర్థిక రంగాల్లో పెను మార్పులు వచ్చాయని, సామ్రాజ్యవాదుల దోపిడీకి సవాల్ విసిరారని తెలిపారు. పెట్టుబడిదారుల, సామ్రాజ్యవాద దేశాల దోపిడీ నుంచి మూడో ప్రపంచ దేశాల ప్రజలకు విముక్తి మార్గం దొరికిందన్నారు. ప్రపంచంలో రష్యా విప్లవం 1917లో జయప్రదం అయిన తర్వాత ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు సోషలిస్టు దేశాలుగా మారాయని, రెండో ప్రపంచ యుద్ధంలో హిట్లర్‌ను మట్టికరిపించి 15 దేశాల్లో సోషలిస్టు దేశాలుగా ప్రకటించుకున్నాయన్నారు. లెనినిజం మార్క్సిజంలో భాగమేనని, మార్క్స్ సిద్ధాంతాలను లెనిన్ మరింత పరిపుష్టం చేశారని, మార్క్సిజం, లెనినిజం రెండూ ఒకటేనన్నారు. భారతదేశంలో వర్గ పోరాటాలు ఉధృతంగా జరిగాయని, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమే దానికి నిదర్శనం అన్నారు. భారతదేశ పాలకులు మూఢత్వాన్ని, వెనుకబాటుతనాన్ని, ఆధిపత్య భావజాలాన్ని ప్రజలపై రుద్ది ప్రజలను సరైన పద్ధతిలో ఆలోచనలు చేయకుండా వారి బుర్రలను కలుషితం చేస్తున్నారని మండిపడ్డారు. కమ్యూనిస్టులు ప్రజలను చైతన్యం చేయాలని, వర్గ పోరాటాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. పాలకవర్గాల నినాదాలు, వారి వాగ్దానాలు ఎవరి ప్రయోజనాల కోసమో ప్రజలు అర్థం చేసుకోలేనంత వరకు ప్రజలు దోపిడీకి గురవుతూనే ఉంటారని ఆయన తెలిపారు. మార్క్స్, ఎంగెల్స్, లెనిన్ చెప్పిన మార్క్సిస్ట్ మూల సూత్రాలను సరైన పంథాలో సమాజానికి అన్వయించాలన్నారు. భారతదేశంలో నిర్దిష్ట పరిస్థితులను నిర్దిష్టంగా అధ్యయనం చేసి ప్రజలను చైతన్యవంతం చేయాలని సూచించారు. నినాదాలు ఇవ్వడం, తీర్మానాల్లో రాసుకోవడం వల్ల సమస్యలు పరిష్కారం కాబోవని, భారత రాజ్యాంగంలోనే సోషలిస్టు తరహా ప్రభుత్వమని ఉందని అయినా ప్రజలకు దోపిడీ నుండి విముక్తి సాధ్యం కాలేదన్నారు. సోషలిజం సాధించాలంటే వర్గ పోరాటమే ఏకైక మార్గమని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మేడ్చల్ మల్కాజిగిరి కార్యవర్గ సభ్యురాలు వినోద, జె.వెంకన్న, గౌస్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

100శాతం ఎస్‌జీటీ ఖాళీలన్నీ బదిలీలకు చూపించాలి

- అప్రకటిత రేషలైజేషన్ నిలిపి వేయాలి
- టీఎస్‌యూటీఎఫ్ డిమాండ్



నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

ఎస్‌జీటీ తత్సమాన కేటగిరీ ఉపాధ్యాయుల బదిలీలకు వేలాది పోస్టులను బ్లాక్ చేసి అప్రకటిత రేషనలైజేషన్ చేయడాన్ని టీఎస్‌యూటీఎఫ్ వికారాబాద్ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని వికారాబాద్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జిల్లా కార్యదర్శి సీహెచ్ వెంకటరత్నం, టి.పవన్ కుమార్ తెలిపారు. ప్రభుత్వం రేషనలైజేషన్‌పై విధానపరమైన నిర్ణయం తీసుకోకుండా విద్యార్థుల సంఖ్యననుసరించి అదనపు పోస్టులను బ్లాక్ చేసిన విద్యాశాఖ అవసరమైన పాఠశాలలకు అదనపు పోస్టులను మాత్రం కేటాయించటం లేదని బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్‌లో లేని హేతుబద్దీకరణను ఎస్‌జీటీ బదిలీల మధ్యలో జొప్పించి కేవలం ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో మాత్రమే అమలు చేయటం తగదని, కోర్టు కేసులను బూచిగా చూపి వేల సంఖ్యలో ఉండే ఎస్జీటీలకు ఆప్షన్ గడువును ఒక్క రోజే ఇచ్చి హడావుడిగా ముగించాలని చూడటం సమంజసం కాదనీ సీనియారిటీ జాబితాల్లో తప్పులు సవరించకుండా, ఖాళీలను పూర్తి స్థాయిలో చూపించకుండా జరిపే బదిలీలను నిలిపి వేయాలని విద్యాశాఖ అసమర్థత, అసమగ్ర విధానాలు బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ ఏడాదిన్నరగా సాగతీతకు కారణమైనాయని ఉపాధ్యాయుల్లో అశాంతికి, అనైక్యతకు దారితీసిందనీ గత పాలకుల అస్తవ్యస్త విధానాల కారణంగా రాష్టంలో దశాబ్దకాలంగా పాఠశాల విద్య పతనావస్థకు చేరుకుందని అదే విధానాలను ఇంకా కొనసాగిస్తే ప్రభుత్వ పాఠశాలలు పూర్తిగా కనుమరుగయ్యే పరిస్థితి దాపురితీస్తుందని తొమ్మిదేళ్ళుగా పదోన్నతులు, ఆరేళ్ళుగా బదిలీలు లేక విద్యారంగంలో సంక్షోభం నెలకొన్న నేపథ్యంలో పోరాడి సాధించుకున్న షెడ్యూలును విజయవంతంగా నిర్వహించేటందుకు సహకరించాలనే ఉద్దేశంతో చిన్నచిన్న పొరపాట్లు జరిగినా ఊరుకున్నమని కానీ సాఫ్ట్ వేర్ లోపాలు, సర్వర్ సమస్యలకు తోడు అప్రకటిత రేషనలైజేషన్ బదిలీల ప్రక్రియను విద్యాశాఖ అధికారులు అపహాస్యం చేస్తున్నారని. లక్షల మంది విద్యార్థులకు వందలాది కళాశాలలు, పదులసంఖ్యలో కోర్సులతో ఇంజనీరింగ్, మెడిసిన్ కౌన్సెలింగులు ఆన్‌లైన్‌లో సమర్థవంతంగా నిర్వహించగలుగుతున్నప్పుడు కేవలం కొన్ని వేలమంది ఉపాధ్యాయులకు వెబ్ కౌన్సెలింగ్ సక్రమంగా నిర్వహించలేకపోవటం ఏమిటని ప్ర శ్నించారు. అవసరమైతే ప్రక్రియను రెండురోజులు వాయిదావేసి సమస్యలన్నీ సానుకూలంగా పరిష్కరించి, పొరపాట్లను సవరించి పారదర్శకంగా వెబ్ కౌన్సెలింగ్ నిర్వహించాలని డిమాండ్ చేశారు వికారాబాద్, నవాబ్ పేట, దరూర్, మోమిన్‌పెట్, బాధ్యులు పాల్గొన్నారు

నేడు కల్యాణలక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ

● తాండూర్ తహసీల్దార్ తారాసింగ్



నవతెలంగాణ-తాండూర్ రూరల్

నేడు మధ్యాహ్నం 3 గంటలకు ప్రజా భవన్ క్యాంప్ కార్యాలయంలో తాండూరు మండలంతో పాటు తాండూర్ పట్టణానికి చెందిన 196 మంది లబ్దిదారులకు షాదీ ముబారక్, కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేయనున్నట్టు తహసీల్దార్ తారాసింగ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి చెక్కులు మంజూరైన లబ్దిదారులు, ప్రజాప్రతినిధులు సకాలంలో చేరుకుని విజయవంతం చేయాలని కోరారు.

పట్లూర్‌లో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన



నవతెలంగాణ-మర్పల్లి

మండల కేంద్రంలోని పట్లూర్‌లో డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు ఆదివారం అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు బంటు పృథ్వీ రాజ్, అంబేద్కర్ యూవజన సంఘం సభ్యులు, పీఏసీఎస్ చైర్మెన్ సనగారి ప్రవీణ్, వైస్ చైర్మెన్ ఫస్సియోద్దీన్, నందు, గ్రామ పెద్దలు మచ్చేందర్, నారాయణ, అశోక్, నర్సింగ్ రావు, సుకెందర్, రాజు, రాకేష్, నర్సిములు, అంజయ్య, రాములు, హరికిషన్ రాములు, సురేందర్, నర్సింలు, నిరంజన్, లాలు, దుర్గేష్, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.



ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-షాద్‌నగర్

ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని చిల్కమర్రి గ్రామానికి చెందిన కుమ్మరి శ్రీశైలం ఇంటి నిర్మాణం కోసం కాంగ్రెస్ మండల యువ నాయకులు రవీందర్ రెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రూ. 20 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న వారికి తనవంతు ఎంతో కొంత సహాయం చేస్తున్నానని తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం యువత పాటు పడాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రవీందర్ రెడ్డి ని అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు చెంది తిరుపతి రెడ్డి, అలీఖాన్ బాబర్, రాయికల్ శ్రీనివాస్, గురువేందర్ తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ యజమానిలేని లోటు తీర్చడం ఎవరికీ సాధ్యం కాదు

● కాంగ్రెస్ మండల యువ నాయకులు రవీందర్ రెడ్డి



నవతెలంగాణ-షాద్‌నగర్

కుటుంబంలో ఇంటి యజమాని లేని లోటు తీర్చడం ఎవరికీ సాధ్యం కాదని, ఆ ఇంటి యజమానికి కోల్పోవడం చాలా బాధాకరమైన విషయమని కాంగ్రెస్ ఫరూఖ్ నగర్ మండల యువ నాయకులు రవీందర్ రెడ్డి అన్నారు. ఆదివారం చిల్కమర్రి గ్రామంలో వివిధ కారణాలతో మృతి చెందిన వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు. చెనిగారి నర్సింగ్ రావు కుటుంబానికి రూ.5 వేలు, పెద్దసాయి రమేష్ కుటుంబానికి రూ.4 వేలు, కండ్లపల్లి శ్యామలమ్మ కుటుంబానికి రూ.4500 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ కుటుంబంలో ఒకరు మరణించడం తీరని లోటని, ఆ లోటును ఎవరూ తీర్చలేరన్నారు. క్షణిక ఆవేశాలకు వెళ్లి కుటుంబాలను చిన్నాభిన్నం చేసుకోవద్దని సూచించారు. వారి కుటుంబాలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ చెన్నకేశవులు, నర్సింహ రెడ్డి, అంతారం బాలయ్య, గోపాల్, కన్నా, యాదగిరి, వీరేశ్, బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన జడ్పీటీసీ



నవతెలంగాణ-కేశంపేట

మండల పరిధిలోని వేములనర్వ గ్రామానికి చెందిన చిర్ర చిన్నమ్మ కుమారుడు చిర్ర మహేష్ అనారోగ్యంతో మూడు రోజుల క్రితం బుగ్గారెడ్డి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న కేశంపేట జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్ కుమార్ రెడ్డి మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి, ఆ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్నికి ఉప్పల ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం




నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలోని మెదక్‌పల్లి గ్రామానికి చెందిన అల్వాల చెన్నమ్మ వృద్ధురాలు అనారోగ్యతో ఆదివారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న తలకొండపల్లి జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ.3 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ శానమోని నరేష్ రాజ్, దరువుల శంకర్, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు ఈశ్వర్‌గౌడ్, సత్యనారాయణగౌడ్, మల్లయ్య రాజు, పాండు, రమేష్, శీను శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

● ఎంపీడీవో విశ్వప్రసాద్



నవతెలంగాణ-తాండూరు రూరల్

నేడు తాండూర్ మండల పరిషత్ కార్యాలయాలలో ఎంపీపీ అనిత రవీందర్‌గౌడ్ ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్టు తాండూర్ మండల అభివృద్ధి అధికారి విశ్వప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ప్రజా ప్రతినిధులు మండల అధికారులు సకాలంలో హాజరై, విజయవంతం చేయాలని కోరారు.

ఉచిత వైద్య సేవలు, హెల్త్ కార్డుల జారీ అభినందనీయం

● ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

నవతెలంగాణ-షాద్ నగర్

ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయమని, షాద్‌నగర్‌లో ఎవ్వరు చేయని విధంగా హెల్త్ కార్డులు జారీ చేయడం మంచి ఆలోచన అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఆదివారం బుగ్గారెడ్డి హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడుతూ ప్రజలు ముందస్తు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ఎంతో ఉపయోగకరమని అన్నారు. ఉచితంగా నిర్వహించే వైద్య శిబిరాల్లో ముందస్తు ఆరోగ్య పరీక్షలు చేసుకోవడం వల్ల సకాలంలో వ్యాధి నిర్ధారణ చేసుకుని, తద్వారా చికిత్స పొందవచ్చని అన్నారు. కావున నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరూ ఉచిత వైద్య శిబిరాలు ఉపయోగించుకుని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. అనంతరం రిపోర్టర్లకు, ప్రజలకు ఉచిత హెల్త్ కార్డులను వైద్యులతో కలిసి ఎమ్మెల్యే పంపిణీ చేసినట్టు తెలిపారు. అనంతరం బుగ్గారెడ్డి హాస్పిటల్ డాక్టర్ అనురాగ్ రెడ్డి మాట్లాడుతూ మా హాస్పిటల్లో ఉచిత వైద్య శిబిరంలో బిపి, షుగర్, ఆస్తమా, దగ్గు, దమ్ము, మోకాలు, కీళ్లనొప్పులు, కిడ్నీ, ఊపిరితిత్తులు, చర్మం, గుండె సంబంధిత సమస్యలు ఉన్నవారికి ఉచితంగా పరీక్షలు చేస్తామని తెలిపారు. ఉచిత వైద్య శిబిరంలో రిజిస్టర్ చేసుకున్న వారికి వైద్య పరీక్షలపై



50శాతం తగ్గింపు, ఆపరేషన్లపై 25 శాతం తగ్గింపు, హెల్త్ క్యాంపులో ఉచితంగా మందుల పంపిణీ చేయనున్నట్టు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వెంకట్ రాంరెడ్డి, చెంది తిరుపతిరెడ్డి, అలీఖాన్ బాబర్, పురుషోత్తం రెడ్డి, రాయికల్ శ్రీనివాస్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల పింఛన్ రూ.6 వేలు అమలు చేయాలి

- పింఛన్లలో కేంద్ర ప్రభుత్వ వాటా రూ.300 నుంచి రూ.3 వేలకు పెంచాలి
- ప్రభుత్వ పథకాల్లో 5శాతం వికలాంగులకు కేటాయించాలి
- జులై 3న కలెక్టరెట్ల ఎదుట ధర్నాలు
- ఎన్‌పీఆర్‌డీ జిల్లా అధ్యక్షులు దశరథ్
- రెండో మహాసభల్లో ఎన్‌పీఆర్‌డీ డివిజన్ కమిటీ ఎన్నిక
- డివిజన్ అధ్యక్షులుగా అనిమేశ్

నవతెలంగాణ-కొడంగల్

నిత్యవసర ధరలు పెరిగిన వికలాంగుల పింఛన్ మాత్రం పెరగడం లేదనీ, వెంటనే రూ.6వేల వరకు అమలు చేయాలని ఎన్‌పీఆర్‌డీ జిల్లా అధ్యక్షులు జె. దశరథ్ డిమాండ్ చేశారు. ఆదివారం కొడంగల్‌లోని పశు వైద్యశాల కార్యాలయంలో సమావేశ మందిరంలో ఎన్‌పీఆర్‌డీ రెండోవ మహాసభలు సావిత్రమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జె.దశరథ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో ఆసరా పింఛన్ పెంచుతామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలన్నారు. పింఛన్లు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న రూ.300లను రూ.3 వేలకు పెంచాలని డిమాండ్ చేస్తూ జులై 3న కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నట్టు తెలిపారు.పింఛన్లకు కేంద్ర ప్రభుత్వం వాటా 2011 నుంచి కేవలం రూ.300లే ఇస్తుందనీ, ఈ డబ్బులతో బతికేది ఎట్లా అని ప్రశ్నించారు. నిత్యావసర సరకుల ధరలు గడిచిన 13 ఏండ్ల కాలంలో 300 రేట్లు పెరిగాయనీ, ధరల పెరుగుదల సూచికి అనుగుణంగా పింఛన్ ఎందుకు పెంచలేదన్నారు. సాత్ కా సాత్ కా వికాస్ అంటున్న కేంద్ర ప్రభుత్వం పింఛన్ ఎందుకు పెంచడం లేదని నిలదీశారు.న్నారు పింఛన్లలో కేంద్ర ప్రభుత్వం వాటా పెంచకుండా వికలాంగుల గురించి మాట్లాడే హక్కు కేంద్ర ప్రభుత్వానికి లేదన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా వికలాంగుల పింఛన్ రూ.6 వేలు, వృద్ధులకు, వితంతువులతో పాటు ఇతర పింఛన్లు పెంచుతామని హామీలిచ్చి, 7నెలలు గడుస్తున్నా పింఛన్ పెంపు పై పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రభుత్వం నిర్ణయం కోసం 44,49,767 మంది ఆసరా లబ్దిదారులు ఎదురుచూస్తున్నారన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే జనవరి నుంచే పెంచిన పింఛన్లు



అమలు చేస్తామని, హామీలిచ్చి, నేటికి పెంచకపోవడం లబ్దిదారులను మోసం చేయడమే అవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన వికలాంగులకు ఉచిత బస్ ప్రయాణం, బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ, 2016 ఆర్పీడబ్ల్యూడీ చట్టం అమలు వంటి వాటిని వెంటనే అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కాలపరిమితి ముగిసిన సదరం సర్టిఫికెట్స్ వెంటనే రెన్యూవల్ చేయాలన్నారు. వేలాది మంది సదరం సర్టిఫికెట్లపై డాక్టర్స్ సంతకాలు లేకపోవడం వలన ప్రభుత్వ పథకాలు అందడం లేదన్నారు. ప్రస్తుతం క్యాంపు నిర్వహిస్తున్న డాక్టర్స్ సంతకాలు పెట్టే విధంగా ఉత్తర్వులు ఇవ్వాలన్నారు. 2016 ఆర్‌పిడబ్ల్యుడి చట్టం కొత్తగా గుర్తించిన 14 రకాల వైకాల్యలకు సదరం సర్టిఫికెట్స్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. తలసేమియా, సికిల్ సెల్, హేమోఫీలియా, అంటీజం, కండరాల క్షీనత, న్యూరోలాజికల్ డిజర్డర్స్ వంటి వైఖల్యాలు కలిగిన వారికి నేటికీ కూడా ప్రత్యేకంగా సదరం సర్టిఫికెట్స్ ఇవ్వడం లేదన్నారు. ఆసరా పింఛన్‌ల్లో కేంద్ర ప్రభుత్వం వాటా పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలనీ కోరారు. ఈ మేరకు జులై 3న రాష్ట్ర వ్యాపితంగా నిర్వహించే ధర్నాలో వికలాంగులు, వృద్ధులు, వితంతువులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఎన్‌పీఆర్‌డీ కొడంగల్ డివిజన్ కమిటీ ఎన్నిక

ఎన్‌పీఆర్‌డీ కొడంగల్‌లో డివిజన్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీలో అధ్యక్షులుగా జి.అనిమేష్, కార్యదర్శిగా ఎన్. మారుతి. కోశాధికారిగా కె.సావిత్రమ్మ, ఉపాధ్యక్షులుగా ఈ.లక్ష్మీనారాయణ, శిరీష, దినేష్, సహాయ కార్యదర్శులుగా యశోద, కమిటీ సభ్యులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కమిటీ ఎన్నికల్లో కొడంగల్, దౌల్తాబాద్, దుద్యాల, బోంరాస్‌పేట్ మండలాల నుంచి వికలాంగులు పాల్గొన్నారు.

రైతు వేదికలో రైతులతో రైతు భరోసా





● వ్యవసాయ శాఖ జిల్లా అధికారి గోపాల్, సొసైటీ చైర్మెన్ సురేందర్ రెడ్డి

నవతెలంగాణ-యాలాల

యలాల మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతు సహకార సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రైతులతో రైతు భరోసా పై రైతుల అభిప్రాయ సేకరణ కార్యక్రమం ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా సొసైటీ చైర్మెన్ జి.సురేందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ హాజరై, మాట్లాడుతూ.. రైతులకు, రైతు కూలీలకు, పలు సలాహాలు సూచనలు చేశారు. అదేవిధంగా మండల వ్యవసాయ అధికారి, యాదగిరి, యాలాల, బషీరాబాద్, తాండూర్, పెద్దెముల్ , సభ రైతు భరోసా పై అభిప్రాయ సేకరణ చేసినట్టు అధికారులు తెలిపారు. పంటసాగులపై రైతుల సలహాలు, సూచనలు, స్వీకరించి తక్కువ దిగుబడితో, అధిక లాభాలు పొందాలన్నారు. వివిధ గ్రామాల రైతులు, సంఘ సిబ్బంది, సంఘం డైరెక్టర్లు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. ఈ సమావేశంలో రైతుల వారిగా సేకరించిన రైతు భరోసాపైన అభిప్రాయాలను ప్రభుత్వానికి అందించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ కస్టర్ల సొసైటీ డైరెక్టర్లు, గ్రామాల రైతులు, తదితరులు అధికారులు పాల్గొన్నారు.



2020 ఫైనల్ మ్యాచ్‌లో ఇండియా విజయంపై శంకర్‌పల్లిలో సంబురాలు

నవతెలంగాణ-శంకర్‌పల్లి

2020 ప్రపంచ కప్ ఫైనల్ మ్యాచ్‌లో శనివారం రాత్రి ఓరాఓరిగా జరిగిన మ్యాచ్‌లో సౌత్ ఆఫ్రికాపై ఇండియా అద్భుతమైన విజయం సాధించడంతో శంకర్‌పల్లి మండలంలో క్రికెట్ క్రీడాభిమానులు బాణాసంచా కాల్చి సంబురాలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఒకపక్క ఇండియా ఓడిపోతుందేమోనన్న అనుకున్న సమయంలో బుమ్రా బౌలింగ్ అసదీప్ అసదీప్ సింగ్ కట్టుదిట్టం చేయడంతో అందులో సూర్యకుమార్ అద్భుతమైన క్యాచ్ పట్టడంతో సౌత్ ఆఫ్రికా చేతిలో నుంచి మ్యాచ్ ఇండియా చేతిలోకి వచ్చేసింది. అప్పటి నుంచి యువతరం సంబురాలు జరుపుకుంటున్నారు. ప్రస్తుతం ఇండియా క్రికెట్ అభిమానులు ఊపిరి బేగా పట్టుకొని ఉండిపోయారు. మ్యాచ్‌లో ఎప్పుడు ఏమి జరుగుతుందోనని పలువురులో ఆందోళన మొదలైంది. ఎట్టకేలకు ఇండియా బౌలింగ్ అద్భుతంగా చేయడంతో అద్భుతమైన క్యాచ్ పట్టడంతో ఇండియా-2024 ప్రపంచ కప్ కెప్టెన్ రోహిత్ శర్మ ఆధ్వర్యంలో గెలుచుకోవడం మన భారతదేశానికే గర్వకారణమని పలువురు తెలుపుకున్నారు. ప్రపంచ కప్ వన్డే ఫార్మాట్‌లో 1983లో కపిల్ దేవ్ సారథ్యంలో ప్రపంచ కప్ గెలుచుకోగా, 2007, 2011లో ధోని సారథంలో కప్పు గెలుచుకోగా, 17ఏండ్ల తర్వాత 2024లో రోహిత్ శర్మ సారథ్యంలో ఇండియా కప్పు గెలుచుకుంది. శంకర్‌పల్లి మండలంతో పాటు ప్రపంచం గర్వపడే విధంగా ఇండియా కప్పు గెలుచుకోవడంతో మండలంలోని యువకులు బాణా చంచాలు కల్చి, ఘనంగా సంబురాలు జరుపుకున్నారు.

మాజీ మంత్రి హరీశ్‌రావును కలిసిన ఉప్పల వెంకటేష్

నవతెలంగాణ-తలకొండపల్లి

హైదరాబాద్‌లోని బీఆర్ఎస్ మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీశ్‌రావు నివాసంలోని ఆయనను ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మెన్ ఉప్పల వెంకటేష్, కల్వకుర్తి నియోజకవర్గం నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కల్వకుర్తి నియోజకవర్గానికి సంబంధించిన పలు తాజా రాజకీయ అంశాలను గురించి వెంకటేష్ హరీశ్‌రావుతో చర్చించడం జరిగింది. అనంతరం అచ్చంపేట మాజీ శాసనసభ్యులు గువ్వల బాలరాజ్ పుట్టినరోజు సందర్భంగా హైదరాబాద్‌లోని పెద్దమ్మ గుడిలో మర్యాదపూర్వకంగా కలుసుకుని జన్మదిన శు



భాకాంక్షలు తెలిపిన తలకొండపల్లి జడ్పీటీసీ తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మెన్ ఉప్పల వెంకటేష్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నిర్మల శ్రీశైలంగౌడ్, బీఆర్ఎస్ నాయకులు కొమ్ము శ్రీనివాస్ యాదవ్, నరేష్‌గౌడ్, ప్రశాంత్, కోటేష్, బుచ్చిబాబు పాల్గొన్నారు.



'ఎంఎల్ఆర్ఐటీ'కి అవార్డుల పంట

నవతెలంగాణ-సిటీబ్యూరో

దుండిగల్‌లోని మర్రి లక్ష్మణ్ రెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలకు 4 అవార్డులు లభించాయి. హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు విశ్వ విద్యాలయం వేదికగా కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో అన్యువల్ ఎక్సలెన్స్ అవార్డ్సను వివిధ విభాగాల్లో అందించారు. కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాసరావుకి బెస్ట్ ప్రిన్సిపాల్ అవార్డు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు విద్యకు బెస్ట్ సపోర్టింగ్ స్టూడెంట్ బ్రాంచ్ కౌన్సిలర్ అవార్డు, అజ్మీర కిరణ్‌కు బెస్ట్ యంగ్ రీసెర్చర్ అవార్డులు లభించాయి. చిన్న స్వామికి బెస్ట్ ఇన్నోవేషన్ రీసెర్చర్ అవార్డు, కాలేజీ విద్యార్థిని దివ్యశ్రీకి సొసైటీ అవుట్ రీచ్ అవార్డులు లభించాయి. ఈ అవార్డులను పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్‌లర్, ఎండో న్మెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ, హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్‌టైల్స్ అండ్ హ్యాండ్ క్రాఫ్ట్స్ శైలజా రామయ్యర్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా కాలేజీ చైర్మెన్ మర్రి లక్ష్మణ్‌రెడ్డి, ఫౌండర్ సెక్రెటరీ, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

కాలనీల్లో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

- మున్సిపల్ చైర్మెన్ బోయపల్లి కొండల్ రెడ్డి

నవతెలంగాణ-ఘట్కేసర్

పోచారం మున్సిపల్‌లోని పలు కాలనీల్లోని సమస్యలను పరిష్కరిం చేందుకు కృషి చేస్తానని పోచారం మున్సిపల్ చైర్మెన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. ఆదివారం పోచారం మున్సిపల్ పరిధిలోని ఇస్మాయిల్ ఖాన్ గూడ లోని సమస్యలను కాలనీవాసులను అడిగి తెలుసుకున్నారు. నవదుర్గ కాలనీ ఫేజ్-1లోని పార్కులో ఆట వస్తువులు, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు, మొక్కలను నాటడం 15 రోజుల్లో పూర్తి చేస్తామని కౌన్సిలర్ గొంగల్లా మహేష్ తెలిపారు. తడి పొడి చెత్త వేరు చేసి మున్సిపల్ వాహనానికి అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు శ్రీకాంత్, గంగాధర్, భాస్కర్, రఘుపతి, ఉమామహేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- డాక్టర్ వర్కాల శేఖర్ (సాయి వెంకటేశ్వర హాస్పిటల్)
- 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటాం

నవతెలంగాణ-ఆమనగల్



ప్రస్తుతం వర్షాకాలంలో వ్యాపించే సీజనల్ వ్యాధులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ వర్కాల శేఖర్ అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా ఆయన నవతెలంగాణతో మాట్లాడారు. నేటి ఆధునిక ప్రపంచంలో ప్రజలు ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవడం లేదని అన్నారు. దీంతో ప్రతి ఒక్కరూ ఏదో ఒక వ్యాధి బారిన పడుతున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వహించడంతో ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రస్తుత వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి విష జ్వరాలు ఎక్కువగా ప్రబలే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. కావున ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. వర్షాకాలంలో వేడి నీరు తీసుకోవాలని, పౌష్టిక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలని సూచించారు. తమ ఆస్పత్రిలో హాస్పిటల్ లో అన్ని రకాల అందిస్తున్నామని 24 గంటలు అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని ఆయన చెప్పుకొచ్చారు. అన్ని రకాల వ్యాధులకు వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. అదేవిధంగా డాక్టర్ నందన (గైనకాలజిస్ట్) ద్వారా మహిళలకు ప్రత్యేక వైద్య సేవలు అందిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు.

పెండింగ్ బిల్లులు ఇప్పించాలని గవర్నర్‌కు వినతి

- సర్పంచ్‌ల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు గూడూరు లక్ష్మీ నరసింహ రెడ్డి

నవతెలంగాణ-ఆమనగల్

రాష్ట్ర వ్యాప్తంగా మాజీ సర్పంచ్‌లకు రావాల్సిన పెండింగ్ బిల్లులు ఇప్పించాలని కోరుతూ ఆదివారం రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షులు గూడూరు లక్ష్మీ నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం సర్పంచ్‌ల సంఘం సభ్యులు రాష్ట్ర గౌవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 2019-24 కాల వ్యవధిలో సర్పంచ్‌లుగా కొనసాగి గ్రామాల అభివృద్దే లక్ష్యంగా గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన తమకు ప్రభుత్వం నుంచి రావాల్సిన పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించేలా చూడాలని వారు చెప్పుకొచ్చారు. అప్పటి ప్రభుత్వ సూచనలు, ఆదేశాల మేరకు గ్రామంలో వీధిలైట్లు, అంతర్గత మురుగు కాలువల ఏర్పాటు, పల్లె ప్రకృతి వనాలు, రైతు వేదికలు, శ్మశాన వాటికలు, మన బడి, పల్లె ప్రగతి, మిషన్ భగీరథ లాంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్టు వారు గుర్తుచేశారు. పెండింగ్ బిల్లుల విషయమై రాష్ట్ర ప్రభుత్వానికి అనేకసార్లు విన్నవించినా ఫలితం లేదని వారు గవర్నర్ ముందు



ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ బిల్లుల విషయమై గవర్నర్ సానుకూలంగా స్పందించినట్టు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ అధ్యక్షులు సుర్వి యాదయ్యగౌడ్, ఉపాధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, సుభాష్, ఆరుట్ల లక్ష్మీ ప్రసన్న రెడ్డి, గణేష్, రాజేందర్, సముద్రాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

తలకొండపల్లిలో విద్యాలయాలు లేక నష్టపోతున్న విద్యార్థులు

- బీజేవైఎం కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్ పద్మ అనిల్

నవతెలంగాణ-తలకొండపల్లి



తలకొండపల్లిలో విద్యాలయాలు లేక విద్యార్థులు నష్టపోతున్నారని బీజేవైఎం కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్ పద్మ అనిల్ అన్నారు. ఆదివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేండ్లుగా తెలంగాణ రాష్ట్రంలో అధికారములో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం తలకొండపల్లి మండల కేంద్రంలో కనీసం జూనియర్ కళాశాల భవనం నిర్మించక పోవడంతో విద్యార్థులు నష్టపోతున్నారని తెలిపారు. మహాత్మా జ్యోతిరావు పూలే విద్యాలయం, ఎంజేపీ బీసీ వెల్ఫర్ తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన నాలుగో తరగతి నుంచి ఇంటర్ వరకూ రెసిడెన్సీ విద్యాలయం ఉందనీ, కానీ కొందరి పాలకుల వల్లన పాఠశాల, కళాశాలల భవనాలు లేకపోవడంతో మహేశ్వరంలో విద్యాలయాలు నిర్మిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా బాలుర పాఠశాల, కళాశాల భవనం లేక దాదాపుగా 600 మంది విద్యార్థులు, వారి కుటుంబాలకు తీరని నష్టం జరుగుతుందన్నారు. ఎంజేపీ బీసీ వెల్ఫెర్‌లో అడ్మిషన్ తీసుకుంటే 4వ తరగతి నుంచి ఇంటర్ వరకు ఎలాటి ఖర్చులు లేకుండా ఉచిత భోజనం, ఉచిత పుస్తకాలు, అనుభవం ఉన్న ప్రభుత్వ ఉపాధ్యాయులతో విద్యార్థులకు విద్యా బోధన అందిస్తున్నారని తెలిపారు. ఈ ఎంజేపీ బీసీ వెల్ఫెర్ విద్యాలయం నిరుపేదల కుటుంబాలకు వరం లాంటిదన్నారు. తలకొండపల్లి మండల కేంద్రంలో లక్ష్మి నరసింహ స్వామి అలయ సమీపంలో 225 సర్వే నెంబర్‌లో వంద ఎకురాలకు పైగా ప్రభుత్వ భూమి ఉందనీ, ప్రస్తుతం 7 నెలలుగా అధికారంలోఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి మండల కేంద్రంలో జ్యోతిరావు పూలె విద్యాలయం, జూనియర్ కళాశాలకు భవనం నిర్మించాలని ఆయన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

'రైతు భరోసా'పై రైతు అభిప్రాయ సేకరణా కార్యక్రమం

నవతెలంగాణ-బషీరాబాద్

ప్రభుత్వ ఆదేశానుసారం రైతు భరోసా పథకంపై రైతు అభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం బషీరాబాద్ రైతు వేదికలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మెన్ వెంకట్‌రాం రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వికారాబాద్ జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ హజరయ్యారు. రైతు భరోసా ఎలా అందించాలో సమావేశానికి వచ్చిన ప్రతి రైతూను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మెజారిటీ రైతులు సాగు చేసే భూములకే రైతు భరోసా కల్పించాలని సూచించారు. అదేవిధంగా రైతు భరోసా అనేది కేవలం పది ఎకరాల వరకే అందించాలని రైతులు తెలిపారు. గత ప్రభుత్వం మాదిరిగానే ప్రతీ రైతుకు ఎన్ని ఎకరాల భూమి ఉన్నప్పటికీ రైతు భరోసా కల్పించాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. అదేవిధంగా బీడు భూములకు, రైతు భరోసా కల్పించవద్దని రైతులు వెల్లడించారు. ప్రతి రైతూ నుంచి రైతు భరోసాపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. అనంతరం జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ మాట్లాడుతూ మెజారిటీ రైతులు సాగుభూమికి రైతు భరోసా కల్పించాలని అభిప్రాయం వ్యక్తం చేసినట్టు చెప్పారు. అదేవిధంగా పదెకరాల ఉన్న వారికే రైతు భరోసా ఇవ్వాలనీ, కొందరు అభిప్రాయం తెలిపారన్నారు. రైతు భరోసాపై తెలిపిన ప్రతీ రైతు అభిప్రాయాన్ని నివేదిక రూపంలో ప్రభుత్వానికి అందజేస్తామని తెలిపారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి పీఏసీఎస్ చైర్మెన్ వెంకట్‌రామ్ రెడ్డి మాట్లాడుతూ



బషీరాబాద్ మండల వ్యాప్తంగా 896 రైతులకు దాదాపుగా 6 కోట్ల రూపాయలతో ఆగస్టు 15 తేదీన రెండు లక్షల రుణమాఫీ జరుగుతుందన్నారు. ఈ విషయంపై ప్రభుత్వానికి నివేదిక అందించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మెన్ అజయ్ ప్రసాద్, మండల జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్లు అశోక్ గౌతం, రంగారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గోపాల్, నవీన్, వివిధ గ్రామాల నుంచి రైతులు పాల్గొన్నారు.

పాత ఆస్పత్రి భవనణ నిర్మాణ పనులు ప్రారంభం





నవతెలంగాణ-ఆమనగల్

ఆమనగల్ పట్టణంలో ఉన్న ప్రభుత్వ ఆస్పత్రి పాత భవనం తొలగింపు పనులు వారం రోజులుగా చురుకుగా కొనసాగుతున్నాయి. పట్టణానికి 50 పడకల ఆస్పత్రి మంజూరయ్యింది. అధునాతన భవన నిర్మాణానికి ప్రభుత్వం వైద్య విధాన పరిషత్ ద్వారా రూ.17.5 కోట్లు మంజూరు చేసింది. ప్రస్తుతం ఉన్న పాత ఆస్పపత్రి భవన స్థలంలోనే నూతన భవనం నిర్మిస్తున్నారు. గతంలో పాత భవనంలో కొనసాగుతున్న వైద్య సేవలను తాత్కాలికంగా హెూమియోపతి ఆస్పత్రిలో అందించేందుకు వైద్యులు తగిన ఏర్పాట్లు చేశారు. మరో రెండు మూడు రోజుల్లో పాత భవనం తొలగింపు పనులు పూర్తిచేసి నూతన భవన నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టేందుకు అధికారులు అన్ని చర్యలు తీసుకుంటున్నారు. భవన నిర్మాణానికి కావలసిన మెటీరియల్‌ను డంప్ చేసినట్టు సంబంధిత కాంట్రాక్టర్ వివరించారు.

సాధారణత కోసం ఎప్పుడూ రాజీపడకండి

నవతెలంగాణ-సిటీబ్యూరో

మేరు ఇంటర్నేషనల్ స్కూల్ ప్రతిష్టాత్మకమైన మోడల్ యునైటెడ్ నేషన్స్ 'ఎంఐఎస్ఎంయూఎస్-24' జూన్ 28వ తేదీన ప్రారంభమైంది. మూడు రోజుల పాటు జరిగిన ఈ చర్చా కార్యక్రమంలో ఐక్యరాజ్యసమితి సమావేశాన్ని అనుకరిస్తూ 40కి పైగా పాఠశాలల నుంచి 300 మంది విద్యార్థులు విభిన్న దేశాలకు ప్రాతినిధ్యం వహిస్తూ పలు అంశాలు చర్చించారు. ఈ ప్రారంభ వేడుక ప్రిన్సిపాల్ స్ఫూర్తిదాయకమైన పిలుపుతో ప్రారంభమైంది. ఈ సందర్భంగా బ్రిటీష్ డిప్యూటీ హైకమిషనర్ గారెత్ విన్ ఓవెన్ మాట్లాడుతూ 'సాధారణత కోసం ఎప్పుడూ రాజీపడకండి' అన్నారు.

సంక్షేమ సంఘాలకు క్రీడా సామాగ్రి పంపిణీ

నవతెలంగాణ-మల్కాజిగిరి

మల్కాజిగిరి పరిధిలోని గౌతమ్ నగర్ కాలనీ సంక్షేమ సంఘానికి, యువతకు ఎమ్మెల్యే మర్రి రాజ శేఖర్‌రెడ్డి గౌతమ్ డివిజన్ కార్యాలయంలో పలు రకాల క్రీడా సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో కార్పొరేటర్ మేకల సునీత రామ్ యాదవ్, శ్రీలీల, తదితరులున్నారు.

నేడు ఉప్పల ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డికి ఆత్మీయ సన్మానం

నవతెలంగాణ-ఆమనగల్



నేడు ఆమనగల్ పట్టణంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డికి ఆత్మీయ సన్మానం కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ట్రస్ట్ చైర్మెన్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మెన్, తలకొండపల్లి జడ్పీటీసీ సభ్యులు ఉప్పల వెంకటేష్ ఆదివారం ఒక ప్రక టనలో తెలిపారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్య ర్థిగా పోటీచేసి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎమ్మెల్సీగా విజయం సాధించిన నవీన్ కుమార్ రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతూ, ట్రస్ట్ ద్వారా ఆత్మీయ సన్మానం చేపడుతున్నట్టు ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా కల్వకుర్తి నియోజకవర్గంలో ఉన్న జడ్పీటీసీ, ఎంపీపీలతో పాటు ఎంపీటీసీ సభ్యులకు సన్మాన కార్యక్రమం నిర్వ హిస్తున్నట్టు ఆయన తెలిపారు. పట్టణంలోని శ్రీలక్ష్మీ గార్డెన్‌లో మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమయ్యే ఈ ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, అభి మానులు పెద్దసంఖ్యలో పాల్గొని, ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

కుర్మిద్ధలో మదర్ డెయిరీ పాల ఉత్పత్తిదారుల సొసైటీ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-యాచారం

యాచారం మండల పరిధిలోని కుర్మిద్ధలో పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం పాలకవర్గ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి మదర్ డెయిరీ మేనేజర్ కరుణాకర్‌రెడ్డి, సూపర్‌వైజర్ జంగయ్యలు హాజర య్యారు. అనంతరం నూతన పాలకవర్గ కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా బందే మహేందర్ రెడ్డి ఎన్నికయ్యారు. పాలకవర్గ సభ్యులుగా బైకనీ శ్రీనివాస్ యాదవ్, దండే భాగ్యమ్మ ఆలూరి మంగమ్మ, గొట్టే అంజయ్య, సంజీవ, నరసింహారెడ్డి, జగన్, పలమోని నరసింహ, జంగయ్యను



ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ సోమవారం ప్రజావాణి కార్యక్రమం

- ఆర్డీవో శ్రీనివాసరావు



నవతెలంగాణ-తాండూరు

ఆర్డీవో కార్యాలయంలో ప్రతీ సోమ వారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహి స్తున్నట్టు తాండూర్ ఆర్డీవో శ్రీనివాసరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తాండూర్‌లో డివిజన్ స్థాయి, ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. తాండూరు డివిజన్‌లోని అన్ని మండలాల పరిధిలో ప్రజావాణిలో సమస్యలపై దర ఖాస్తు చేసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తాండూర్ ఆర్డీవో కార్యాలయంలో డివిజన్ సాయి ప్రజావాణి కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. అన్ని మండలాల ఎంపీ డీవో కార్యాలయంలో మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమం నిర్వహిం చాలని తెలిపారు. ప్రతీ సోమవారం ప్రజావాణి కార్యక్రమాలు ఇక నుంచి యధావిధిగా కొనసాగుతుందని తెలిపారు. తాండూరు డివిజన్‌లోని ప్రజలు ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసు కోవాలని కోరారు. డివిజన్ స్థాయి అధికారులు ఆర్డీవో కార్యాలయంలో తప్పనిసరిగా పాల్గొన్నాలని పేర్కొన్నారు. మండల స్థాయి అన్ని శాఖల అది కారులు మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొనాలని పేర్కొ న్నారు. గైర్హాజరైన అధి కారులపై తగు చర్యలు తీసుకోనున్నట్టు తెలి పారు. ప్రజా వాణి సమయం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యా హ్నం 1:00 వరకు ఉంటుందనీ, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకో వాలని కోరారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-ఘట్కేసర్

ఘట్కేసర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1986-87 సంవత్సరంలో 10వతరగతి చదివిన 108 మంది పూర్వ విద్యార్థులు పోచారం మున్సిపల్ అన్నోజిగూడ తులిప్స్ హెూటల్లో ఆదివారం కలిసి అలనాటి మధుర జ్ఞాప కాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. వేదికపైకి అప్పటి గురు వులను ఆహ్వానించి సరస్వతీదేవి చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వల న చేశారు. గురువులకు జ్ఞాపికలను అందజేసి శాలువా, పూలమాలలతో సన్మానించి పాదాభివందనం చేశారు. ఈ సందర్భంగా పలువురు గురువులు మాట్లాడుతూ పూర్వ విద్యార్థులతో కలిసి ఉన్న తమ జ్ఞాపకాలను గుర్తు చేశారు. 37 ఏండ్ల తరు వాత ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం అభినందనీ యమ న్నారు. పలువురు విద్యార్థులు మాట్లాడుతూ అప్పటి గురువులు తమ ఉన్నతికి చేపట్టిన కఠిన నిర్ణయాలే తమను ఈ స్థాయికి తీసుకు వచ్చాయని గుర్తు చేసుకున్నారు. ఈ కార్య క్రమంలో యాంకర్‌గా టీ.మురళీకృష్ణ వ్యవహరించగా పూర్వ ప్రధానో పాధ్యాయులు సుదర్శన్, పూర్వ ఉపాధ్యాయు లు సింగలాచారి, కృష్ణమూర్తి, బచ్చు మారయ్య గుప్తా, చింతపండు సంజీవ య్య, లక్ష్మీ నరసమ్మ, సుశీల, వెంకట్రాంరెడ్డి, రమేష్, పోచిరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు ఎల్లయ్య, కార్యక్రమ కార్యనిర్వాహకులు సత్యనారాయణ, నర్సింహారెడ్డి, జంగయ్య యాదవ్, వేణుగోపాల్, మేకల పద్మారావు, బచ్చు ప్రమోద్ గుప్తా, పాల్గొన్నారు.

ఆర్టీసీ కాలనీ రహదారి పనులను పునరుద్ధరించాలని మైనంపల్లికి వినతి

నవతెలంగాణ-మల్కాజిగిరి

మౌలాలి డివిజన్ పరిధిలోని ఆర్టీసీ కాలనీ ప్రధాన రహదారి తవ్వి వదిలేయడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, రహదారి పనులను పునరు ద్ధరించాలని కాలనీ అసోసియేషన్ సభ్యులు మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుకు వినతి పత్రం అందజేశారు. వెంటనే స్పందించి న మైనంపల్లి తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు పనులు ప్రారంభించామని, వివిధ కారణాలతో నిలిచిపోయిన పనులను వెంటనే పునరుద్ధరించాలని అధికారుల ను ఫోన్‌లో ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జీఎస్వీ సతీష్ కుమార్, డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్, ఆర్టీసీ కాలనీ ప్రెసిడెంట్ సాయి సుధాకర్, వినయ్ గౌడ్, యాదగిరి, నర్సింగరావు, రిజ్వాన్, షౌకత్, బిలాల్ బాయ్, నిజాముద్దీన్, (హనుమనగర్ మెంబర్స్), నారాయణ, వెంకటేశ్వర్లు, బపోశెట్టి రాజేష్, వెంకటేశ్వరరావు, రాజు, జగదీశ్వర్, నరసింహ, బాలమణి, హరీష్ కృష్ణ, సోమయ్య, చంద్రయ్య, నర్సింగ్, చంద్రశేఖర్, అలీ భాయ్, సలీం, ఫైసల్, ఆరీఫ్, అజీమ్, అజయ్, అరుణ్,సంతోష్ రాందాస్, చుంకు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE R.R.DISTRICT AT: MAHESHWARAM O.S.NO.144 OF 2023

Between:
Smt.KANDIKANTI AMRUTHA,
...PLAINTIFF
AND
GADAMIDI SWAROOPA and others
...DEFENDANTS

To,
8.SMT.SANGEETHA D/o.Late GDAMIDI Narsimha, Aged about 33yrs, Occ: House Wife,
14.SRI GADDAMIDI DANAJAYA, S/o.Late Gaddamidi Parijatham, Aged about 55yrs, Occ: Business, Boath are R/o. Katikaplly Village, Kandukur Mandal, R.R.District.

Please take notice that the Plaintiff filed the above suit for Partition and separate possession. you are the Defendant No.8 and 14 in the above suit herzin The above case is posted to 15-07-2024 for your appearance,

Therefore your hereby informed to appear before the Hon'ble Junior Civil Judge, R.R. District, At. Maheshwaram **on 15-07-2024 at 10.30 A.M,** either in person or through an Advocate, otherwise, the matter will be decided in your absence as exparte.

(BY ORDER OF THE COURT)
G.SUDHKAR REDDY,
Advocates,
Plot No. 131, Sai Ram Nagar Colony, Champapet, Hyderbad.Cell No. 9848470673

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT AT: MAHESHWARAM O.S.NO.120 of 2024

Between:
SMT UPPALAPATI MAHA LAKSHMI DEVI and others
...PLAINTIFFS
AND
1.he Tahsildar Kandukur Mandal Ranga Reddy District
2.All Concerned
...DEFENDANTS

To
All Concerned

That the general public are hereby informed that the plaintiffs herein filed the above suit for declaration to declare the plaintiffs are the legal heirs of deceased Sri UPPALAPATI VENKATA KRISHNA KISHORE KUMAR, died on 19-12-2012, in respect of the suit schedule Property herein which is clearly shown hereunder.

SUIT SCHEDULE PROPERTY

All that the Open Plot No.2, Phase I, admeasuring 267, Sq. Yards, in Survey No.289. Forming part of the Technical Layout Vide L.P.No. 128/06/HRO/H2, Situated at Kandukur Revenue Village and Grampan chayat, Kandukur Mandal, Ranga Reddy District, bounded by:

NORTH: Plot No.3-Phase -I..
SOUTH: Plot No.1-Phase-I.
EAST: Plot No.13-Phase-I.
WEST:33-0" Wide Road.

That the above suit posted **on 15-07-2024** for appearance. Hence, in this regard if any person or persons having interest or objection whatsoever, then they may appear before the said Court **at 10: 30 AM** either personally or through an Advocate and submit their claims, otherwise, the matter will be decided exparte.

//By Order of the Court//
M/S.MURALI GOUD
ADVOCATE.
H.NO.6-54, Kandukur X Road Village, Kandukur Mandal, R.R.District.9948872977.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
రంగారెడ్డి
సోమవారం | జూలై 01, 2024 | www.navatelangana.com

కూకట్‌పల్లి సీఐగా కొత్తపల్లి ముత్తు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా కొత్తపల్లి ముత్తు ఆదివారం రోజున బాధ్యతలు తీసుకున్నారు. కాగా కూకట్‌పల్లిలో సీఐగా విధులు నిర్వర్తించిన కృష్ణ మోహన్ మాదాపూర్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయ్యారు. సీఐగా సైబరాబాద్‌లో కొత్తపల్లి ముత్తు విధులు నిర్వర్తించారు. ఇప్పుడు కూకట్‌పల్లి సీఐగా బాధ్యతలు తీసుకున్నారు.

అభివృద్ధి పనులు పరిశీలించిన కార్పొరేటర్



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఆల్విన్ కాలని డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండలో గల ముస్లిం స్మశానవాటికను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పర్యటించి, అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ముస్లిం స్మశానవాటికలో ప్రస్తుతం ముఖద్వారం ఆర్చ్, ప్రార్థన హాల్ నిర్మాణం పూర్తయ్యాయని అన్నారు. స్మశాన వాటిక చుట్టూ నిర్మిస్తున్న రిటర్నింగ్ వాల్ నిర్మాణం కొంతమేర పెండింగ్ ఉందని, దానిని కూడా త్వరలో పూర్తిచేస్తామని అన్నారు. స్మశాన వాటికలో చెట్లు నాటి రోడ్లు వేసి, సుందరికరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, షౌకత్ అలీ మున్నా, ఫారూఖ్, ఖాజా, ఖాజా మియా, సమ్మద్, వాసుదేవరావు పాల్గొన్నారు.

'స్థానికం' ఇప్పట్లో లేనట్టే..!



- బీసీ కులగణన తర్వాతే రిజర్వేషన్ల ఖరారు
- అక్టోబర్ లేదా జనవరిలో ఎన్నికలకు ఛాన్స్..!
- ఈ నెల మొదటి వారంలో ముగియనున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీల పదవీ కాలం
- ఇప్పటికే పంచాయతీల్లో ప్రత్యేకాధికారుల పాలన

నవతెలంగాణ-సిటీబ్యూరో

లోక్‌సభ హడావుడి ముగిసింది. ఆ తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలంటూ ప్రభుత్వం నుంచి వచ్చిన ప్రకటన పల్లె పోరులో పోటీ చేయాలనుకునే వారిలో ఆశలు రేకెత్తించింది. దీంతో సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాల్లో పోటీ చేయాలనుకునే ఆశావహులు అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో రెట్టింపు ఉత్సాహంతో పని చేసి, నేతల మన్ననలు పొందారు. ఫిబ్రవరి 1వ తేదీకి సర్పంచుల పదవీకాలం ముగియడంతో.. అంతకుముందే నూతన ప్రభుత్వం ఎన్నికలు నిర్వహిస్తుందని అందరూ భావించారు. కానీ, ఫిబ్రవరి 2వ తేదీ నుంచి ప్రత్యేకాధికారులను నియమించి పాలన కొనసాగిస్తుండటంతో ఎన్నికల నిర్వహణకు మరికొంత సమయం పట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి.

ముగియనున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీల పదవీకాలం

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో 5 మండలాలు, 61 గ్రామ పంచాయతీలు, ఒక జిల్లా పరిషత్ ఉన్నాయి. ఇప్పటికే అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతోంది. కాగా ఈ నెల మొదటి వారంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీల సభ్యుల పదవీ కాలం సైతం ముగియనుంది. దీంతో అటు గ్రామ పంచాయతీలు, ఇటు మండలాల్లోనూ ప్రత్యేకాధికారుల పాలన కొనసాగనుంది. గతంలో సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ సభ్యుల ఎన్నికలను మూడు దశల్లో నిర్వహించారు. మొదట సర్పంచ్, ఆ తర్వాత ఎంపీటీసీ, జెడ్పీటీసీ సభ్యులకు ఎన్నికలు జరిపారు. ఎంపీటీసీ సభ్యుల పదవీకాలం ఈ నెల 3వ తేదీ, జెడ్పీటీసీ సభ్యుల పదవీకాలం ఈ నెల 5వ తేదీ వరకు మాత్రమే ఉంది. ఈ నేపథ్యంలో సర్కార్ ప్రత్యేకాధికారుల పాలన వైపే మొగ్గు చూపుతుండటంతో, ఈసారి మూడు ఎన్నికలనూ ఒకేసారి నిర్వహించే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్టు సమాచారం.

బీసీ కులగణనే అడ్డంకి..

స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందుపరిచిన బీసీ కుల గణన అంశం ప్రధాన అడ్డంకిగా మారింది. ఎన్నికలకు ముందే రాష్ట్ర వ్యాప్తంగా బీసీ కులాల లెక్కలు తేల్చాలని, సమగ్ర కుటుంబ సర్వే తరహాలో యుద్ధప్రాతిపదికన ఇంటింటా సర్వే చేపట్టాలన్న డిమాండ్లు బీసీ సంఘాల నుంచి వస్తున్నాయి. వీటికి సర్కారు తలొగ్గితే బీసీ కులగణన చేపట్టాలని బీసీ కమిషనన్‌కు ఆదేశాలు జారీ చేస్తుంది. సమగ్ర కుటుంబ సర్వే తరహాలో ఇంటింటి సర్వే చేస్తారా..? లేక జిల్లాల వారీగా తేలుస్తారా..? అన్న అంశంపై స్పష్టత రావాల్సి ఉంది. ఆరు నెలల కాలంలోనే వరుస ఎన్నికలతో అధికారులు బిజీబిజీగా ఉండటంతో పాలనా వ్యవస్థ కుంటుపడిందన్న విమర్శలున్నాయి. ఇలాంటి తరుణంలో పంచాయతీ సమరానికి ప్రభుత్వం పచ్చజెండా ఊపితే మూడు దఫాలుగా గ్రామపం చాయతీ ఎన్నికలు, మరో రెండు దఫాలుగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ చేయాల్సి ఉంటుంది. దీనివల్ల పరిపాలన గాడి తప్పుతుందని సర్కారు భావిస్తే, ఎన్నికలను వాయిదా వేసి మండలాలు, జిల్లాలోనూ ప్రత్యేకాధికారుల పాలన కొనసాగించనున్నారు. ఇదే జరిగితే ఈ ఏడాది అక్టోబర్ తర్వాతే లేదా వచ్చే ఏడాది జనవరిలో 'స్థానిక సంస్థల' ఎన్నికలు ఉండే అవకాశం ఉంది.

కులగణనతో మరింత ఆలస్యం..

ప్రభుత్వం కులగణన ప్రారంభిస్తే పూర్తవడానికి సుమారు రెండు నెలల సమయం పడుతుంది. ఆ తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలన్న ఆలోచన చేస్తే ఎలక్షన్లు మరింత అలస్యమయ్యే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో రానున్న స్థానిక సమరంలో రిజర్వేషన్ల ప్రక్రియ ఎలా ఉంటుందనే విషయమై నాయకులు ఇప్పటి నుంచే లెక్కలేసుకోవడం మొదలు పెట్టారు.

నేతలకు తలనొప్పి..

వరుస ఎన్నికలు రాజకీయ పార్టీల నేతలకు తల నొప్పిగా మారనున్నాయి. శాసనసభ, పార్లమెంట్ ఎలక్షన్లు మొదలు సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల వరకు కార్యకర్తలను, ద్వితీయ శ్రేణి నాయకులను పార్టీ మారకుండా చూసుకోవడం, వారిని వెంట తిప్పుకోవడం ఖర్చుతో కూడుకున్న వ్యవహారం. దీంతో ఇప్పుడే మళ్లీ ఎన్నికలంటే రాజకీయంగాను కాస్త ఇబ్బందిగానే ఉంటుంది. ఈ నేపథ్యంలో సర్కార్ నిర్ణయంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

ఇండ్లు లేని వారికి భూములు పంచాలి



- సీపీఐ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

ఖమ్మంలో జరుగుతున్న సీపీఐ తెలంగాణ రాష్ట్ర సమితి సమావేశంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ పాల్గొని ఇండ్లు లేని వారికి భూములు పంచాలని మాట్లాడారు. ఈ సమావేశాలకు జాతీయ కార్యదర్శి కే.నారాయణ, రాష్ట్ర కార్యదర్శి శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ముఖ్యాతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి వారి సమస్యలను పరిష్కారం కోసం పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సీపీఐ 100 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉత్సవాలను నిర్వహించాలని, పార్టీని బలోపేతం చెయ్యాలని,ఆర్టీసీని బలోపేతం చెయ్యాలని తెలిపారు. రైతు భరోసాను వెంటనే అమలు చెయ్యాలని రాష్ట్ర సమితి సమావేశాలో డిమాండ్ చేశారు.

కంటోన్మెంట్ ప్రాంతాన్ని జీహెచ్ఎంసీలో విలీనం చేయడం హర్షనీయం

- కాంగ్రెస్ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కంటోన్మెంట్ ప్రాంతాన్ని జీహెచ్ఎంసీలో విలీనం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపడం హర్షనీయమని కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని సివిలియన్ ప్రాంతాలను జీహెచ్ఎంసీలో విలీనం చేసయడం ఆ ప్రాంత ప్రజల చిర కాల వాంఛ అన్నారు. ఈ సమస్యపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలుమార్లు అటు కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌కి ఇటు ప్రధాన మంత్రి మోడీ దృష్టికి తీసుకెళ్లారన్నారు. స్వయంగా తనే ప్రధానమంత్రిని ప్రత్యక్షంగా కలిసి సమస్యను ఆయనకు విన్నవించారన్నారు. రక్షణ శాఖ ప్రధానమంత్రి సానుకూలంగా స్పందించి, కంటోన్మెంట్ బోర్డులని రద్దుచేసి స్థానిక పురపాలక సంఘాల్లో విలీనం చేయాలని శనివారం నిర్ణయించారన్నారు. బ్రిటిష్ కాలం నాటి చట్టాలను ఇప్పటికైనా తొలగించి, కంటోన్మెంట్ బోర్డును రద్దుచేసి పురపాలక సంఘాల్లో కలపటం హర్షణీయమన్నారు. దీనికి విశేషంగా కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తలుచుకుంటే సాధించలేనిది ఏది లేదని నిరూపించారన్నారు.

సమస్యలు పరిష్కరించాలని కోలన్‌ను కలిసిన కాలనీ వాసులు



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 12 డివిజన్ బాలాజీ హిల్స్‌కు చెందిన కాలనీవాసులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డిని కలిసి తమ కాలనీలో ఉన్న సమస్యల గురించి వివరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి స్పందిస్తూ బాలాజీ హిల్స్ కాలనీలో ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. అధికారులతో మాట్లాడి ఎటువంటి సమస్యనైనా తక్షణమే పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఆయనను శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాలనీలోని పెద్దలు కార్యకర్తలు పాల్గొన్నారు.

కోలన్ శ్రీనివాస్ రెడ్డిని కలిసిన దేవాలయాల కమిటీ సభ్యులు...

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ రాజీవ్ గృహకల్పలోని నల్ల పోచమ్మ, శివాలయం కమిటీ మెంబర్స్ ఆలయ ధర్మకర్త, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డిని ఆదివారం కలిశారు. ప్రతి సంవత్సరంలాగ బోనాల పండుగ మహెూత్సవం నిర్వహించడం పై మాట్లాడారు. ఈ సందర్భంగా కొలన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అమ్మవారి దయతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని అమ్మవారి దయ ఉంటే బాధలన్నీ తొలగి అన్ని సమకూరుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రెసిడెంట్ -పితాని శ్రీనివాసరావు, వైస్-ప్రెసిడెంట్ లక్ష్మణ్, జనరల్ సెక్రెటరీ - కుమార్ రెడ్డి జాయింట్ సెక్రెటరీ -వరికుప్పల దశరథ్, ట్రెజరర్- వెంకటేశ్వరరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ- వివి రమణ, కమిటీ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం



- ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా... ప్రజా సేవలో ఉంటూ.. ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్నామని కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు ఎమ్మెల్యేని కలిసి పలు వినతులు, ఆహ్వానాలు అందజేశారు. సమస్యలపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యలను త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే పెండింగ్ పనులను పూర్తి చేసుకోవడంతో పాటు నూతన పనులకు శంకుస్థాపన చేశానని తెలిపారు.

'వి అస్థెటిక్స్ క్లినిక్స్' ను ప్రారంభించిన ఎమ్మెల్యే..

జీడిమెట్ల132 డివిజన్ పేట్ బషీరాబాద్‌లో నూతనంగా ఏర్పాటుచేసిన 'వి అస్థిటిక్స్ క్లినిక్' ను ఆదివారం ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్, డాక్టర్ రామస్వామితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేదలకు నాణ్యమైన వైద్య సేవలను అందిస్తూ ఈ హాస్పిటల్ దినదినాభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కిషన్ రావు, బీఆర్ఎస్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యువత అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, రుద్ర అశోక్, పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు అనిల్, పెద్ది మల్లేశం, కుంట సిద్ధిరాములు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులను చేపట్టాలని కోరుతూ ఎమ్మెల్యేకు వినతి పత్రం..

దుండిగల్ :సీసీరోడ్డు పనులు చేపట్టాలని రాజీవ్ గాంధీ నగర్ కాలనీవాసులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. కుత్బుల్లాపూర్ కొంపల్లిలోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 15వ డివిజన్ కార్పొరేటర్ పెద్దిరెడ్డి సుజాత ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ నగర్ కాలనీవాసులు ఆదివారం ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్‌ని కలిసి మోడ్రన్ టాయిలెట్‌ల నుంచి సాయిబాబా దేవాలయం వరకు సీసీ రోడ్డు, అంగన్వాడి సెంటర్ నందు అదనపు తరగతి గది, క్రీడా ప్రాంగణం ఏర్పాటుకై స్థలాన్ని కేటాయించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు.

దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కేపీ. వివేకానంద సీసీ రోడ్డుతో పాటు అంగన్వాడి సెంటర్లో అదనపు గది, క్రీడా ప్రాంగణం ఏర్పాటు పనులను అతి త్వరలోనే చేపడుతానని తెలియజేశారు.



సింధూ రావ్ బొటిక్" ను ప్రారంభించిన ఎమ్మెల్యే..

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ పరిధి జయభేరి పార్క్ అయాతి కాలేజ్ సమీపంలో సింధు ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన "సింధూర మ్యాచింగ్ సెంటర్ బొటిక్"ను ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ కుత్బుల్లాపూర్ మండల మాజీ ఎంపీపీ సన్న కవితా శ్రీశైలం యాదవ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్ యాదవ్, జీహెచ్ఎంసీ డివిజన్ల అధ్యక్షులు రుద్రా అశోక్, పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.





సమస్యలు పరిష్కరించాలని మేయర్‌కు వినతి



నవతెలంగాణ-దుండిగల్

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డిని, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డిని ప్రగతి నగర్ 4వ డివిజన్ నాయకులు, ఆయా కాలనీ వాసులు కలిశారు. ఈ సందర్భంగా వారి డివిజన్ పరిధిలో పెండింగ్ పనులు పలు సమస్యల పరిష్కారానికి కృషి చేయగలరని ప్రజాస్వామ్య వాదుల ఐక్య వేదిక సభ్యులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ సానుకూలంగా స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి ఎల్లపుడూ కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ నాయకులు సురేంద్ర కుమార్ యాదవ్, ఓంకార్, చంద్ర మోహన్ రెడ్డి, శ్రీనివాస్, నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ద్విచక్ర వాహనాన్ని కారు ఢీ కొట్టిన ఘటనలో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. కూకట్‌పల్లి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కూకట్‌పల్లికి చెందిన నాగప్ప (70) తమ ఇంటి పక్కన నివాసం ఉండే మహిళ లక్ష్మిలు కలిసి ఐడిఎల్ చెరువు సమీపంలోని రంగనాధ స్వామి ఆలయానికి వెళ్తుండగా, కూకట్ పల్లిలోని మిలటరీ రాజన్న హెూటల్ వద్ద క్రేట కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో, నాగప్ప, లక్ష్మీలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే సమీపంలోని ఆమోర్ ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రి వైద్యులు పరిశీలించగా నాగప్ప మృతి చెందినట్లుగా వైద్యులు ధ్రువీకరించారు. ఆస్పత్రిలో లక్ష్మి చికిత్స పొందుతున్నదని పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే



నవతెలంగాణ-కూకట్‌పల్లి

మూసాపేట్ డివిజన్ అవంతి నగర్ తోటలోని షిర్డీ సాయిబాబా దేవాలయంలో 7వ వార్షికోత్సవం సందర్భంగా కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్, కూకట్‌పల్లి కార్పోరేటర్ జూపల్లి సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్ సి.హెచ్ సత్యనారాయణ సాయినాథుని దర్శించుకున్నారు. కాలనీ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, ఉదయ్, ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తా : కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

నవతెలంగాణ-అంబర్‌పేట

సికింద్రాబాద్ నియోజకవర్గంలో బీజేపీ గెలవడంలో అంబర్‌పేట నియోజకవర్గం కీలక పాత్రను పోషించిందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి పేర్కోన్నారు. అనంతరం బీజేపీ నగర కార్యాలయంలో జరిగిన అంబర్‌పేట అసెంబ్లీ నియోజకవర్గ సమావేశానికి కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ అంబర్‌పేట అసెంబ్లీ మరింత అభివృద్ధి చెందేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అదేవిధంగా హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డా. ఎన్. గౌతమ్ రావు మాట్లాడుతూ బీజేపీని మరింత పటిష్టం చెయ్యాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సి కృష్ణ యాదవ్, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గంధమాల ఆనంద్ గౌడ్, వీరెల్లి చంద్రశేఖర్, అజయ్ కుమార్, శ్యామ్ రాజ్, రమేష్ యాదవ్, నంద కిషోర్, కార్పోరేటర్లు అమృత, ఉమా రమేష్ యాదవ్ తదితరులు పాల్గోన్నారు.

మగ్దుమ్ నగర్‌లో సూచిక బోర్డు ఏర్పాటు



- ప్రారంభించిన యూత్ నాయకులు కొలుకుల జైహింద్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని మగ్దుంనగర్‌లో ఏర్పాటు చేసిన రోడ్డు సూచిక బోర్డులను ఆదివారం డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ ఆదేశాల మేరకు బి.ఆర్.ఎస్ యువజన నాయకులు కొలుకుల జైహింద్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూచిక బోర్డుల ను ఏర్పాటు చేయడం వలన ప్రతి ఒక్కరికి అడ్రస్ తెలుసుకోవడం సులభతరం అవుతుందన్నారు. ముఖ్యంగా అంబులెన్స్ లాంటి ఎమర్జెన్సీ సర్వీసులకే కాకుండా పోస్టల్ డిపార్ట్మెంట్ తదితర సర్వీసులకు సైతం చిరునామా వెతకడం చాలా సులభంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మగ్దుంనగర్ కమిటీ అధ్యక్షులు నిడిగొండ లక్ష్మణ్, మాజీ వార్డ్ మెంబర్.మహమూద్, స్థానిక నాయకులు మాదాసు శంకర్, రాయి రాజేష్, వినోద్ కుమార్, సత్య రాజు, సత్తిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.